# శిష్టకరణ చరిత్ర



సేకరణ : డబీరు. నాగభూషణరావు పట్నాయిక్

# ఉపసంహారము

[illegible] శిష్టులన్నా ఒకటే. శిష్టకరణాలలో చదువురాని స్త్రీ పురుషులేని కుటుంబము [illegible] లేదు. దేవనాగరి భాష, ఒరియా మొదలగు భాషలను [illegible]. తెలుగు భాషావలంబన చేసి తెలుగు గ్రంథములు వ్రాయునప్పుడు తెలుగు వర్ణమాల [illegible] గల [illegible] వర్తులాకారాము (గుండు [illegible]) [illegible] శిష్టకరణములు తెచ్చిరి. తెలుగు దేశమంతటా ఆ లిపియే యిప్పటికిని నిలిచియున్నది.

ఉత్కళ దేశము నుండి వచ్చిన శిష్టకరణాలు ఈ ప్రాంతమందలి రాజులవద్ద మంత్రులుగాను, [illegible]లుగాను, సైన్యాధిపతులుగాను, ఆస్థాన పండితులుగాను పనిచేయుచు రాజమన్ననలందుచు లక్ష్మీ సరస్వతులతో తులతూగేవారు. శిష్టకరణ కవులు పండితులు ఆంధ్ర వాఙ్మయమునకు చేసిన సేవ వర్ణనాతీతము. వీరి తెలుగు భాష సేవయే వీరి తెలుగు తనమంకురించుకున్నట్లు చేసినది. [illegible] ఒరియా భాష విస్మరించిరి.

రాజులు, రాజ్యాలు పోయినవి. సామంతులు సన్నగిల్లిరి. [illegible]దారులు మాయమైరి. మహమ్మదీయుల పాలన వచ్చి శిష్టకరణాలను మిరాసీదారులుగా నుండి గ్రామాదులను పాలిస్తుండేవారు. [illegible]కులుగా నుండి గౌరవ ప్రదముగా రాజకీయములను నడుపుతూ యుండెడివారు.

మహమ్మదీయుల పాలన పోయి ఆంగ్లేయుల పాలనలో మిరాసీదారుల ప్రాముఖ్యత పోయి [illegible] (గ్రామ కరణాలు) కరణీకపనులు చేయుచూ నామకాగా గౌరవప్రతిని [illegible]. గ్రామాధికారులకు వారసత్వపు హక్కుండెడిది.

ఈ కరణీకములు ఉపాధ్యాయ పదవులు చాలునని సంతృప్తి చెంది, ఆంగ్ల భాష భారతీయులపై [illegible]గా రుద్దుతున్నారని, ఇంగ్లీషు పాశ్చాత్యుల విద్య - హీనమైన విద్య మనకెందుకని ఇంగ్లీషు [illegible] చదివించలేదు. కరణీక పనులకు ఉపాధ్యాయ వృత్తికి 8వ తరగతి చదివిన సరిపోయెడిది. [illegible] శిష్టకరణాలు ఉన్నత విద్యనభ్యసించలేదు. పూర్వము 8వ తరగతికి కరణాల బి.ఎ. అని [illegible]నేవారు. ఉన్నత విద్య నేర్వని కారణముచే ఉన్నతోద్యోగములకనర్హులైరి.

పూర్వము శిష్టకరణాలు "సాత్ మంగళ్" అని [illegible] రోజులు ( 7 రోజులు) వివాహ కార్యములు చేసేవారు. వివాహ దినమునకు ముందు వారం పదిరోజుల నుండి బంధువులు వచ్చి [illegible] వారం పది దినముల వరకు బంధుగులుండెడివారు. వారి నాదరించి తగు [illegible] ఇచ్చెడివారు. [illegible] ఆడంబరములకు స్త్రీల ఘోషాకై వాడెడి పరదాలకు ఉన్న [illegible] లేక [illegible]. ఆంగ్లేయుల ధర్మమున శిష్టకరణములకు వెనుకబడిన [illegible] చదువుకొనుటకు ఉద్యోగములకు అవకాశమేర్పడినది. అందుచే ఉన్నత విద్యల [illegible] ఉద్యోగములలో ప్రవేశించి అన్ని రంగములలో ముందంజ వేయుచున్న శిష్టకరణములను [illegible] జాతుల వారు [illegible] ఈర్ష్య చెందుచుండెడివారు.

ఆంగ్లేయుల పాలన పోయి మన భారతీయ పాలన వచ్చి, శిష్టకరణాలను వెనుకబడిన [illegible] తొలగించి గ్రామాధికారుల వారసత్వపు హక్కును తీసివేసిరి. అందుచే ముందంజ [illegible] శిష్టకరణాలు వెనుకంజ వేయవలసి వచ్చినది. ఆర్థిక స్తోమత చాలక విద్యాభ్యాసము

...లో తమ బిడ్డలను చదివించలేకపోతూ యున్నారు. ఆస్తులనమ్మి ఎంత చదువు చదివినా ...ాలు దొరకక యిబ్బందుల పాలగుచున్నారు. దురదృష్టవంతులైన కరణాలు దేశభక్తికి ...సేవలకు చేసిన కృషికి గుర్తింపు లభించలేదు. జాతి చరిత్ర కలిగి సాంస్కృతిక సేవ చేసిన ...మును పొందని అభాగ్యులు శిష్టకరణాలు.

సూటికి తొంబది కుటుంబములకు పైగా శిష్టకరణములు గ్రామోద్యోగులుగా పనిచేయుచున్నారు. ...గు దేశం ప్రభుత్వమొచ్చి గ్రామాధికారుల వ్యవస్థనే తొలగించినది. దీనితో అనేక మంది శిష్టకరణాలు ...ిడికి లేక యిబ్బందులపాలై వెనుకబడిన తరగతుల కన్నా వెనుకబడియున్నారనుట అతిశయోక్తి కాదు. ...నుకబడిన జాతులలో చేర్పించుటకు కులాభిమానాలు నిరంతర కృషి చేయుచునే యున్నారు. గాని ...ష్టకరణాలలో ఎం.పి.లుగాని, ఎం.ఎల్.ఎలు గాని లేని కారణముచే సఫలీకృతము కాలేకపోయితిమి. ...ని ఇపుడు దైవానుగ్రహము మన నాయకుల కృషి ఫలితముగా గౌరవనీయులు మన రాష్ట్ర ముఖ్యమం... శ్రీ యన్. జనార్ధనరెడ్డి గారు శిష్టకరణాలను వెనుకబడిన జాతులలో చేర్చినట్లు ప్రకటించుటయే ...క అర్హతగల గ్రామోద్యోగులను తిరిగి గ్రామ పాలనాధికారులుగా చేర్చుకొని అనేక మందికి ఆధారము ...లిగించిరి. వారికి మనమెంతయో ఋణపడియున్నాము. వారికి మన ధన్యవాదములు.

నాడు లక్ష్మీసరస్వతులతో తులతూగిన శిష్టకరణ జాతి నేడీ స్థితికిదిగజారినది. ఉద్యోగముల ...రకు విద్య నభ్యసించుటకన్న వృత్తి విద్య నభ్యసించి జీవనమునకై ఏదో వృత్తిని చేపట్టి కులాభిమానులై ...ేషమ్ము విడనాడి ఒకరినొకరు సహకరించుకొని స్వశక్తిపై మన పూర్వ ఔన్నత్యమును పొంద ...లసియున్నది.

పూర్వము ఏడు దినములు వివాహము జరిగించి, సారె చీరలు ఆడంబరముకైన ఖర్చులు కన్న ...టి వరకట్నములు భరించుట చాలా కష్టమైయున్నది. ఔత్తరీయులగు శిష్టకరణముల జాతిలో కన్యా ...క్రయము గాని వరవిక్రయముగాని లేదు. నేటి యువకులు వరకట్నముల పేరుతో అమ్ముడు పోక ...ి గౌరవమును కాపాడవలసియున్నది. అల్లుడు దశమ గ్రహము కారాదు. యువకులు వరకట్న ...షేధమును ప్రోత్సహించి ఆదర్శప్రాయులై ముందుకు రావాలి స్త్రీ విద్యకు ప్రాముఖ్యత నీయాలి.

ఈ రోజులలో సంఘబలము లేనిదే ఏ కార్యము చేయలేము. "కలౌ సంఘే బలమ్" అన్నారు ...ద్దలు. 'సంఘ బలమే సాధన బలము' గాన ఈర్ష్యా ద్వేషములు విడిచి సంఘాభివృద్ధికి ఎల్లరు కృషి ...యాలి. సంఘ పదవులకు ప్రాకులాడకుండా నిస్వార్థముగా సేవజేయువారిని ఎన్నుకొని సంఘాన్ని ...టిష్టము చేయుట అందరి కర్తవ్యము. పరస్పర సహకారమున తప్ప యింకొక విధముగా జాతి ...భివృద్ధి చెందదు. 'బంధుసేవయే భగవంతుని సేవ' అని భావించి అందరమూ ఏకము కావాలి. ఈ ...ంథమునకు బంధు ఆదరణ లభించుటే నా కృషికి ఫలితము.

"లోకాసమస్తా సుఖినోభవంతు"

ఇట్లు
సేకరణ కర్త :
**డబీరు నాగభూషణరావు**
నరసన్నపేట

అక్టోబరు '98

ప్రతులు : 500

ముద్రణ :

శ్రీ శ్రీనివాసా ప్రింటర్స్, ఆటో జిరాక్సు
మెయిన్‌రోడ్, నరసన్నపేట

ముద్రాపకులు :

నరసన్నపేట పట్టణ మరియు
తాలూకా శిష్టకరణ సంఘం.

ప్రతులు లభించు స్థలము :

డి. జె. దాసుబాబు
ఇందిరానగర్, నరసన్నపేట-532 421
శ్రీకాకుళం జిల్లా.

# మా మనవి

కీ॥శే॥ దవీరు నాగభూషణరావు ( భూషణం మాష్టరు ) గారు రాష్ట్రమంతట పర్యటించి విషయ సేకరణ చేసి యిచ్చిన సంకలనము "శిష్టకరణముల చరిత్ర" ఈనాటికి ముద్రణ చేయించి మీ ముందు ఉంచగలిగిన భాగ్యము కలిగినందున మేమానందించు చున్నాము.

శ్రీ భూషణం మాస్టారు నరసన్నపేట తాలూకా శిష్టకరణ సమాజమునకు ఎనలేని సేవ చేసారని చెప్పటం సూర్యుణ్ణి దీపంతో చూపడానికి ప్రయత్నించినట్టే యుంటుందని బంధు సోదరులకు తెలిసిన విషయమే. వారు కోరింది తడవుగా వారు వ్రాసిన పుస్తకమును ముద్రింపచేయుటకు నరసన్నపేట తాలూకా, పట్టణ శిష్టకరణ సంఘములు మాటయిచ్చి వెంటనే పూనుకున్ననూ కొన్ని అనివార్య కారణములవలన ముద్రణ ఆలస్యమైనందులకు మిక్కిలి చింతిస్తూయున్నాము.

ఈ పుస్తకము ముద్రణ చేయుటకు హితోధికముగా ఆర్థిక మరియు నైతిక సహకారములందించిన బంధుసోదరులందరుకూ మా కృతజ్ఞతాభివందనములు.

కోరినదే తడవుగా తమ అమూల్య కాలమును వెచ్చించి అభిప్రాయములు సుహృదయముతో అందించ పెద్దలందరకూ మా నమస్సుమాంజలులు.

ఈ పుస్తకాన్ని ముద్రించినటువంటి నరసన్నపేట, శ్రీ శ్రీనివాసా పవర్ ప్రింటర్స్ వారికి. కవరు పేజి మరియు ఫోటోలు ముద్రించిన ........................ వారికి మా అభినందనలు.

నరసన్నపేట
జూలై 98

ఇట్లు
నరసన్నపేట తాలూకా మరియు
పట్టణ శిష్టకరణ సంఘం

# సంకలనకర్త పరిచయము

కీ॥శే॥ డబీరు నాగభూషణరావు గారు ( భూషణం మాష్టారు ) 1919 అక్టోబరు 30వ తేదీన శ్రీకాకుళం జిల్లాలోని పూర్వపు నరసన్నపేట తాలూకా ఉర్లాం ఫిర్కాలోని బాలసీమ గ్రామంలో రామకృష్ణమ్మ పట్నాయక్ - సువర్ణమ్మల తృతీయ పుత్రునిగా జననమొందారు. వీరి తాతగారైన గోపాలదాసు పట్నాయక్ 1919లో జలుమూరు నుండి బాలసీమకు వచ్చి కరణీక వృత్తిలో స్థిరపడ్డారు. వీరు చిన్నతనములోనే ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించారు. 1948లో నరసన్నపేటలో తన యాజమాన్యంలో ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలను స్థాపించి 1959లో ప్రభుత్వపరం గావించారు. ఉపాధ్యాయ యూనియన్‌కు కార్యదర్శి పదవిని చేపట్టి ఉపాధ్యాయ లోకానికి ఎనలేని సేవలందించారు తాను స్థాపించిన పాఠశాల ఈనాడు అప్పర్ ప్రైమరీ పాఠశాల (న్యూ)గా మారినప్ప ఇప్పటికి " భూషణం మాష్టారు స్కూల్ " అని చెప్పబడుతుంది. 1964లో భార్యా వియోగము కలిగినను తను పునర్వివాహము గావించుకొనక సంఘసేవకు అంకితమయ్యారు దివ్యజ్ఞాన సమాజము (థియోసాఫికల్ సొసైటీ) నరసన్నపేటలో స్థాపించి ఆంధ్ర ఉత్కళ జోనుకు కార్యదర్శిగా చాలాకాలము పని చేసి జోనులో అనేక సమాజాలను స్థాపించి పునరుద్ధరించి సేవలనందించారు. హోమియో వైద్యాన్ని అభ్యసించి నరసన్నపేటలో కీ॥శే॥ ఉణ్ణ సాంబమూర్తి గారి ప్రోత్సాహంతో ఉచిత హోమియో వైద్యము చేసి అన్ని వర్గాల ప్రజలకు ఉత్తమ సేవలు అందించారు. మొదటి నుండి శిష్టకరణ కులస్థులపై ఎనలేని అభిమానం కలిగి తాత - తండ్రుల మార్గాన్ని అవలంబించారు. బీదవారైన కులస్థులను చేరదీసి వారికి విద్య-భోజన-వసతి వసతి సదుపాయములతోపాటు ఉద్యోగస్థులగను తన స్వంత ఖర్చులతో చేసి వదాన్యులుగా వినుతికెక్కారు. ఎన్నో ఉపనయనాలను వివాహాలను తన ఇంటనే జరిపించి కులస్థులకు అండగా నిలబడ్డారు. 1925లో ఆలిండియా శిష్టకరణ సభలు జలుమూరులో చేయించిన తన చిన్నాన్న గారైన కీ॥శే॥ డబీరు అనంత జగన్నాథరావు గారి ప్రోత్సాహంతో శిష్టకరణ సంఘాన్ని నరసన్నపేటలో స్థాపించి తన తాలూకాలోను ఇతర ప్రాంతాలలోను పర్యటించి సంఘములు స్థాపింప జేసి, పటిష్టతకు కృషి చేసారు. మరియు డబీరు స్వయంభేశ్వరరావు జలుమూరు వారి ప్రోత్సాహంతో " బంధుసేవ " శిష్టకరణ బ్రాహ్మణ చరిత్ర ఉత్కళ విప్రవంశ ప్రదీపిక మొదలగు పుస్తకములను సేకరించి రాష్ట్రములోను ఇతర రాష్ట్రములలోను అనేక ప్రాంతాలు పర్యటించి చరిత్రను సేకరించి పుస్తక రచన చేసారు.

1971లో ఆలిండియా శిష్టకరణ సభలను జరిపించి 1980 నుండి ఎల్.ఐ.సి. బ్రాంచి మేనేజరు శ్రీ ఆర్. కుమారస్వామి అండదండలతో నరసన్నపేట తాలూకా

శిష్టకరణ సంఘాన్ని పటిష్టపరిచారు. 1981 సెప్టెంబరు 2వ తేదీన శిష్టకరణ సమ్మేళనము నరసన్నపేటలో జరిపించి అప్పటి రాష్ట్ర అధ్యక్షులకు సన్మానం చేసి – జలుమూరు సారవకోట, నరసన్నపేట, పోలాకి, అంపలాం యూనిట్లను ఒకే గొడుగు క్రిందకు తెచ్చి నాయకత్వం వహించారు. న ర స న్న పే ట లో వనభోజనోత్సవాలను ప్రథమంగా ప్రారంభించి జాతి సమైక్యతను సాధించిన ఘనత వీరికి దక్కింది. కొర్లాం చిన సత్య నారాయణగారి అండదండలు దండిగా పొంది శిష్టకరణ సేవలను ద్విగుణీకృతము చేసి చక్కని సేవాతత్పరునిగా పేరు గడించారు.

వారి స్వస్థలమైన బాలసీమకు చేరువలోనున్న కుద్దాం గ్రామములోనున్న సోమేశ్వరాలయం వీరి తాతగారి పూజార్థమై పునరుద్ధరింపబడగా వీరు 88లో ధ్వజస్తంభ ప్రతిష్ఠను చేయించి 82లో నవగ్రహాలయ నిర్మాణము దత్తాత్రేయ వృక్షస్థాపనము తన కుమారులు-అల్లుళ్ళ సహకారముతో గా విం చి అచటి ప్రజలలో అపూర్వ దైవభక్తి ప్రపత్తులను రగిలింపజేసినారు.

ఇట్టి మహోన్నత వ్యక్తి 1982 ఆగష్టు 2వ తేదీన పరమపదించినారు. వీరు వ్రాసిన "శిష్టకరణ చరిత్ర" ముద్రణ గావించుటకు ఈ నాటికి మాకు అవకాశము కలుగుట మా అదృష్టముగా భావించుచున్నాము.

ఇట్లు
తమ విశ్వాసపాత్రులు
నరసన్నపేట తాలూకా పట్టణ శిష్టకరణ సంఘం

# పరిచయము

ఈ గ్రంధ సేకరణకు నా బాల్యము నుండి మా తండ్రి కీ॥శే॥ డబీరు రామకృష్ణమ్మ పట్నాయ్కు (బాలశీమ) గారు జాతి వారి పట్ల చూపిన బంధు ఆదరణ సేవలు, చట్టుపట్ల గ్రామాలలో శిష్టకరణముల సమావేశములు మా యింట జరిగించుచుండుట అందు బరంపురం వాస్తవ్యులు కీ॥శే॥ బిషగ్ వైద్యరత్న బెహరా శ్యామసుందరరావు గారు బంధు సేవ పత్రికా సంపాదకులు కీ॥శే॥ డబీరు నారాయణదాసు శర్మ మా చినతాతగారు తరచు సభలలో పాల్గొని మన జాతి గూర్చి కవులు గ్రంధముల గూర్చి ఉపన్యసించుచుండగ మరువరానిపై యున్నది. కీ॥శే॥ డబీరు అనంత జగన్నాధరావుగారు ( మా చిన్నాన్న) ప్రధమ ఆలిండియా శిష్టకరణ సమావేశమును జలుమూరులో జరిగించి కార్యదర్శిగా చాలా కాలము పనిచేసిరి. వారు బంధువుల సేవలు, ఉద్యోగములు బంధువులకు సహకరించినా వారి విషయమ్ములు వివరముగ ఎప్పటికప్పడూ చెప్పుతూ శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్యులచే **"సూరి"** అను బిరుదము నందుకున్న కీ॥శే॥ కృష్ణసూరి గారి పుత్రులు కీ॥శే॥ సగర కోటేశ్వరరావుగారు వ్రాసిన **"శిష్టకరణ బ్రాహ్మణ చరిత్ర"** అను వ్రాత ప్రతిని నాకిచ్చి శిష్టకరణముల చరిత్ర అచ్చువేయించిన బాగుండునని నన్ను ప్రోత్సహించినారు. ఈ గ్రంధమందు శిష్టకరణముల ఏ ఏ గ్రంధములలో ఏ పేజీలలో నున్నదీ వ్రాయబడి యున్నది. కీ॥శే॥ కుప్పిలి కృష్ణమూర్తిగారు వ్రాసిన **"ఉత్కళ విప్రవంశ ప్రదీపిక"** అను గ్రందమును జోడించి ముఖ్య విషయములు వ్రాస్తూయుండగా నా కృషి ఫలితముగా బంధు సేవ రజతోత్సవ పత్రిక లభించినది. అందనేక విషయములు లభించినవి. ఇతర జాతి కవులు పండితులు ఈ జాతి గూర్చి వ్రాసిన విషయములు కీ॥శే॥ శ్రీమాన్ దుర్గ మహంతి సీతారామ శర్మ కవి మహోనీయులు వ్రాసినర **"శిష్టకరణకు లేతిహాస సంగ్రహము"** ను ఉన్నదున్నట్లు ఇందు పొందుపరిచితిని. వివిధ గ్రంధముల నుండి సేకరణయగుటచే కొన్ని విషయములు వ్రాసినదే వ్రాయడమైనది. నాటి కవులు వారు ప్రచురించిన గ్రంధములు కీ॥శే॥ డబీరు నారాయణమూర్తి శర్మగారు వ్రాసినవి గేయాలిందున్నవి. పత్రములు ఇంటి పేర్లు గూర్చి బందుగులనేకమంది వలన తెల్సుకొని చేర్చితిని. స్కాంధపురాణమునందలి గోత్రములు ఇందు చేర్చడమైనది. ఈ గ్రంధమును అమూలాగ్రము చదివి నన్ను ధన్యుని జేయు గోరుచున్నాను. ఈ గ్రంధమును అచ్చు వేయుటకు సహకరించిన మహానుభావులకు ఈ గ్రంధమును క్రమసద్ధతిని ఏర్చిన బ్రమ్హశ్రీ బంకుపల్లె లక్ష్మణశాస్త్రి గారికి నా వందనములు.

ఇట్లు
సేకరణ కర్త :
**డబీరు నాగభూషణరావు**
నరసన్నపేట

# భూషణంగారికి భూరి గౌరవం

సువిశాల ప్రజారణ్యంలో బడుగు బాటసారిగా బ్రతుకుబాటలో చిరుద్యోగిగా సరసన్న పేటలో నేనడుగులువేసే కాలములో కొండంత ఆసరా కల్పించిన కల్పతరువుగా భావింపబడే స్వర్గీయ భూషణంగారిని స్మరిస్తూ సందేశం పంపగలిగే నా అదృష్టాన్ని అభివందించుకొంటున్నాను.

పాఠశాలల పరీక్షాధికారి కార్యాలయంలో అక్టోబరు 1948లో ఆదర్శ అధ్యాపకునిగా అత్యుత్తమ విద్యాశాఖాధికారిగా అజాతశత్రునిగా గణుతికెక్కిన స్వర్గీయ తోసంగి నరసింహమూర్తిగారి అధీనములో అల్పానుభవ సహాయకునిగా (L. D. Clerk) పనిచేసిన ఫలితంగా నాటి నేను, నేటి నరునిగా రూపొందేను అంటే స్వర్గీయ భూషణంగారి ఆశీస్సుల ఫలితమే.

భూషణంగారు బహుముఖ ప్రజ్ఞాశాలి అని జిల్లా ప్రజానీకానికి జాతిజనాభా అందరికీ ఎరుక. ఉపాధ్యాయ సంక్షేమానికి, విద్యాభివృద్ధికి, బంధుజన సౌభాగ్యానికి వైద్యసేవావ్యాప్తికి వీరి సేవలు చిరస్మణీయము, వీరు బెత్తంతో బడిపంతులు, కులంలో కలికితురాయి, మిత్రులపాలిట మేల్‌బంతీ, దీనజనుల దయామయి సమ్మిశ్రమం మాటలలోని సౌమ్యతా, స్నేహసౌశీల్యతా, బాధితులయెడ బహు ఆదరణా వీరి అరుదైన ఆభరణాలు. నిరాడంబరంగా నడుస్తూ అరమరికలులేని జీవనరాగంలో ఒక అగాధం అర్ధాంగి అస్తమయం 1964లో సాధుపుంగవునిగా, సర్వసంగ పరిత్యాగిగా శేషజీవితం గడుపుతూ చేసిన విలువైన వ్యాసంగమే ఈ " శిష్టకరణ చరిత్ర " అని నా భావం

అమూల్యమగు ఈ ముద్రిత గ్రంథాన్ని ప్రచురణకు సిద్ధము చేసిన పలు పెద్దలకు కృతజ్ఞతలు. జాతికి వరప్రసాదమనబడు యీ పొత్తము మొత్తము పఠించి ప్రభావితులయి, ప్రసన్నులయి, పురోభివృద్ధిగాంచుట బంధుజనుల భాధ్యత.

జంటశ్రేష్టులుగా వెలుగొందు సుపుత్రులు ( దాసుబాబు ) ద్వయాన్ని వినీలాకాసం నుండి వీక్షించుచున్న స్వర్గీయ భూషణంగారికి భూరిగౌరవంతోనా శతకోటి జోహార్లు.

బి. కృష్ణమూర్తి
Rtd. I.R.S. (Incometax)
12-14-11, L.B.S. కోలనీ, శ్రీకాకుళం-532 001

# హర్షాశంసనము

సీ॥ శ్రీకరం బగుచు వై శిష్ట్యమొప్పు
శిష్టకరణ వంశ శిష్టవిధులు
వంశ ప్రాదుర్భావ వాస్తవాంశంబులు
సంప్రదాయాచార సాధనములు
జాతిరత్నముల ప్రఖ్యాతి జీవనములు
విఖ్యాత సత్కవి వివరణములు
పలు విశేషంబులు బహు పరిశ్రమ జేసి
చారిత్రకాంశంబులు సేకరించి

తే॥ శిష్టకరణాలు పేరి విశిష్టమైన
పుస్తకము నిచ్చితివి నాగభూషణాఖ్య!
నీ మహోదార సేవకు నీదు ఋణముఁ
దీర్చలేమయ్య, కొనుము మా యర్పనములు

(పద్యరచన: రఘుపాత్రుని
రామారావు పట్నాయక్)

ఇట్లు
అనంతపట్నాయకుని వెంకటరావు
అధ్యక్షులు
పట్టణ శిష్టకరణ అసోషియేన్, కోటబొమ్మాళి

A ముద్రితములు

1. శ్రీ గోవిందవందనమాల
2. ధ్యానమాల
3. శ్రీరామ స్తోత్రమాల
4. ధ్యానమాల-2
5. శ్రీ మన్మానసరామగీతా రసామృతము
6. శ్రీకృష్ణగీతా రసామృతము
7. శ్రీ త్రివాథగీతా
8. శ్రీకొత్తమ్మ పూజా విధానము

B అముద్రితములు

1. శ్రీనివాస విలాసము
2. శివరాత్రి మహాత్మ్యము
(హరిహర లీలలు)
3. శ్రీరామ నామ మహిమ
4. జ్ఞానదీపిక [ఖండకావ్యము]

గమనిక : ఈ హర్షాశంసనము కోటబొమ్మాళి తాలూకా మరియు పట్టణ శిష్టకరణ సంఘ సభ్యుల సౌజన్యముతో సమర్పింపబడినది.

**A.V. Jagannadharao Patnaik,**

GENERAL SECRETARY
All India Sistakaram Association
CHAIRMAN
B.C. Central Action Committee
విశాఖరత్న - కళామిత్ర - సాంకేతిక విద్యాప్రదాత

© 546493
595209

D.No. 47-7-19, 4th Lane,
Dwarakanagar,
**VISAKHAPATNAM - 16.**


Date : 16-10-98

సహృదయులు, సంఘసేవా పరాయణులు, కీర్తిశేషులు **డబీరు నాగభూషణరావు** గారు సేకరించి వ్రాసిన శిష్టకరణాల చరిత్ర, వెలుగులోకి తీసుకురావాలనే సదుద్దేశ్యంతో పుస్తకరూపేణా ముద్రించి, జాతికి అంకితము చేయు సందర్భంగా నరసన్నపేట శిష్టకరణ సంఘము వారికి నా కృతజ్ఞతాభివందనములు.

A.v. jagannadha...

( A.V. జగన్నాథరావు పట్నాయిక్)

# అక్షరసందేశం

తమ ప్రతిభా విశేషాలతో కులానికి ప్రతిష్ఠ తెచ్చినవారు కొందరైతే తన కులం వారి అభివృద్ధికి చేయగలిగినంతగా సేవలందిస్తూ కులస్థుల తలలో నాలుకగా ముద్ర వేసుకునేవారు కొందరు. మొదటి తరహాకు చెందిన వారిలో స్వార్థ ప్రయోజనం ప్రధానమైతే, రెండవ తరహాకు చెందిన వారిలో పరార్థ ప్రయోజనం ప్రధానముగా కనిపిస్తుంది.

ఉన్నత స్థితిలోనున్న తన వారికి చూసి, గర్వపడేవారి ఆనందం చందమామను చూసి పిసిపిల్లలు తృప్తితో వేసేగుటక (చందమామ ఘుటిక – శ్రీనాధుడు) గానే మిగిలి పోతుంది. ఇది మొదటి తరహావారి విషయానికి వర్తిస్తుంది. తన సేవలతో తనవారు బాగుపడితే, చూసిపొందే ఆనందం తనబిడ్డలు తృప్తిగా తిని సంతోషిస్తే, తాను తినక పోయినా తిన్నంతగా కన్నతల్లి పొందే ఆనందం వంటిది. ఇది రెండవ తరహావారిలో కనిపిస్తుంది. దీనిని వ్యక్తి సేవా దృక్పథంలో మాత్రమే పొందగలుగుతాడు.

ఈ రెండవ తరహాకు చెందిన వ్యక్తిగా కీ॥శే॥ డబీరు నాగభూషణరావు గారిని మనం గుర్తించి, గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనావుంది. వారితో నాకు ఒక దశాబ్దం పరిచయం వుంది. ఆయన ఏ సంస్థలో లేదా ఏ సమాజంలో పనిచేసినా, నిరంతరం సేవ చేయాలనే తపన కొట్టొచ్చినట్టు కనిపించేది. అస్వస్థతగావున్నా, తాము చేసే సేవలో ఆనందం పొందగలిగే మహద్భాగ్యం భగవంతుడు వారికి ప్రసాదించాడేమో! నేను వారితో ఒకటి రెండుసార్లు కలిసినప్పుడు "శిష్టకరణ చరిత్ర" వ్రాస్తున్నట్లు ప్రస్తావించారు. అంతే ఆ తర్వాత దానిని గూర్చి మాటాడే అవకాశం లేకుండాపోయింది.

ఇప్పుడు వారు వ్రాసిన "శిష్టకరణ చరిత్ర" ముద్రణ భాగ్యానికి నోచుకోవడం దానికి మన అఖిలభారత శిష్టకరణ సంఘ ప్రధాన కార్యదర్శి. శ్రీ ఎ. వి. జగన్నాధరావు పట్నాయిక్ మరియు జిల్లా శిష్టకరణ సంఘాధ్యక్షులు శ్రీ నౌపడ గోపాలకృష్ణారావులు సహృదయతతో సహకారం అందించడానికి ముందుకు రావడం జాతిపట్ల వారికున్న ఆత్మీయతా అభిమానాలు ద్యోతకమవుతున్నాయి.

ఈ " శిష్టకరణ చరిత్ర " ప్రచురితమైన, మన బంధులోకాన్ని ప్రభావితం చేయగలదని ప్రగాఢంగా ఆకాంక్షిస్తూ...........


Bhavashri

M. Rama Rao, B.A.,

'KALABANDHU' Journalist

State Award Recipient, Poet, Orator & Critic

Cine Writer, A.I.R. Talker

[SANTHAVURITY Vill]

కీ॥శే॥ **డబీరు నాగభూషణరావుగారు** ( భూషణం మాస్టారు) 1919 అక్టోబరు 30వ తేదీన శ్రీకాకుళం జిల్లాలోని పూర్వపు నరసన్నపేట తాలూకా ఉర్లాం ఫిర్కాలోని బాలసీమ గ్రామంలో **రామకృష్ణమ్మ పట్నాయ్కు - సువర్ణమ్మల** తృతీయ పుత్రునిగా జననమొందారు. వీరి తాతగారైన గోపాలదాసు పట్నాయ్కు 1919లో జలుమూరు నుండి బాలసీమకు వచ్చి కరిణీకవృత్తిలో స్థిరపడ్డారు. వీరు చిన్నతనంలోనే ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించారు. 1948లో నరసన్నపేటలో తన యాజమాన్యంలో ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలను స్థాపించి 1959లో ప్రభుత్వ పరం గావించారు. ఉపాధ్యాయ యూనియన్‌కు కార్యదర్శి పదవిని చేపట్టి ఉపాధ్యాయ లోకానికి ఎనలేని సేవలందించారు. తాను స్థాపించిన పాఠశాల ఈనాడు అప్పర్ ప్రైమరీ పాఠశాల (న్యూ) గా మారినను ఇప్పటికిని **"భూషణం మాస్టారు స్కూలు"** అని చెప్పబడుతుంది. 1964లో భార్యా వియోగం కలిగినను తను పునర్వివాహము గావించుకొనక సంఘసేవకు అంకితమయ్యారు. దివ్యజ్ఞాన సమాజం (థియోసాఫికల్ సొసైటి) నరసన్నపేటలో స్థాపించి ఆంధ్ర ఉత్కళ జోనుకు కార్యదర్శిగా చాలాకాలము పనిచేసి జోనులో అనేక సమాజాలను స్థాపించి పునరుద్ధరించి సేవలనందించారు. హోమియో వైద్యాన్ని అభ్యసించి నరసన్నపేటలో కీ॥శే॥ ఊణ్ణ సాంబమూర్తి గారి ప్రోత్సాహంతో ఉచిత హోమియో వైద్యము చేసి అన్ని వర్గాల ప్రజ ుకుఉత్తమ సేవలు అందించారు. మొదటినుండి శిష్టకరణ కులస్థులపై ఎనలేని అభిమానం కలిగి తాత - తండ్రుల మార్గాన్ని అవలంబించారు. బీదవారైన కులస్థులను చేరదీసి వారికి విద్య - భోజన - వసతి సదుపాయములు తోపాటు ఉద్యోగస్థులగాను తన స్వంత ఖర్చులతో చేసి వదాన్యులుగా వినుతికెక్కారు. ఎన్నో ఉపనయనాలు - వివాహాలను తన ఇంటనే జరిపించి కులస్థులకు అండగా నిలబడ్డారు. 1925లో ఆలిండియా శిష్టకరణ సభలు జలుమూరులో చేయించిన తన చిన్నాన్న గారైన కీ॥శే॥ డబీరు జగన్నాధరావు గారి ప్రోత్సాహంతో శిష్టకరణ సంఘాన్ని నరసన్నపేటలో స్థాపించి తన తాలూకాల్లోను ఇతర ప్రాంతాలలోను పర్యటించి సంఘములు స్థాపింపచేసి, పటిష్టతకు కృషి చేసారు. మరియు డబీరు స్వయంభేశ్వరరావు ( నాగు మాష్టారు) జలుమూరు వారి ప్రోత్సాహంతో **"బంధు సేవ, శిష్టకరణ చరిత్ర, ఉత్కళ విప్రవంశ ప్రదీపిక "** మొదలగు పుస్తకములును సేకరించి - రాష్ట్రములోను ఇతర రాష్ట్రములలోను అనేక ప్రాంతాలు పర్యటించి - చరిత్రను సేకరించి పుస్తకరచన చేసారు.

1971లో ఆలిండియా శిష్టకరణ సభలను జరిపించి - 1980 నుండి ఎల్.ఐ.సి. బ్రాంచి మేనేజరు శ్రీ ఆర్.కుమారస్వామి, అండదండలతో నరసన్నపేట తాలూకా శిష్టకరణ సంఘాన్ని పటిష్టపరిచారు. .1991 సెప్టెంబరు 2వ తేదీన శిష్టకరణ సమ్మేళనం నరసన్నపేటలో జరిపించి అప్పటి రాష్ట్ర అధ్యక్షులకు సన్మానం చేసి - జలుమూరు, సారవకోట, నరసన్నపేట, పోలాకి, అంపలాం యూనిట్లను ఒకే గొడుగు క్రిందకు తెచ్చి నాయకత్వం వహించారు. నరసన్నపేటలో వన భోజనోత్సవాలను ప్రధమంగా ప్రారంభించి - జాతి సమైక్యతను సాధించిన ఘనత వీరికి దక్కింది.

కొర్లాం చిన సత్యనారాయణగారి అండదండలు దండిగా పొంది శిష్టకరణ సేవలను ద్విగుణీకృతం చేసి చక్కని సేవా తత్పరునిగా పేరు గడించి 1992 ఆగస్టు 2వ తేదీన పరమపదించారు. వీరు వ్రాసిన **"శిష్టకరణ చరిత్ర"** ముద్రణ గావించి తే 30–10–98 దీన అతని జన్మదినమున ఆవిష్కరించుట శుభపరిణామం.

ఇట్లు

**పోలుమహంతి ఉమామహేశ్వరరావు**

అధ్యక్షులు : **శ్రీకాకుళం జూనియర్ ఛాంబర్**

సంయుక్త కార్యదర్శి : **అఖిల భారత శిష్టకరణ సంఘం**

ఫోన్ : 23309 (కార్యాలయం)
25160 (గృహము)

పి. నారాయణమూర్తి
శిష్టకరణ సంఘాధ్యక్షుడు
మాడుగుల

# అభినందన

మాడుగుల
16-2-98

ఆత్మీయ సోదరులు, అఖండయశోధనులు. ఆశ్రితజనపోషకులు అగు కీ॥శే॥ డబీరు నాగభూషణరావుగారు, సుమారు 6 సంవత్సరాల క్రిందట, తమ ఆత్మీయ బంధు వర్గముతో, మా కనిష్ట పుత్రిక వివాహ ప్రసంగ సందర్భమున, మాడుగుల గ్రామంలోగల మా నివాస గృహమునకు విచ్చేసి, మా గృహపావనము గావించిరి. అదియే శ్రీమాన్ భూషణం అన్నగారితో నాకు గలిగిన ప్రథమ దర్శన-పరిచయ భాగ్యము

అటు పిమ్మట 1992 ఫిబ్రవరి నెలలో, నరసన్నపేట వారి స్వగృహమునందును 1992 మార్చి నెల 8వ తేదీని, శ్రీ కా కు ళ ం లో చి॥ ఉమామహేశ్వరరావు, తన వివాహ సందర్భమున యేర్పాటుగావించిన, విందు, దినమునను, వారిని సందర్శించి, కొంతవరకు వారితో సంభాషించుటకు అవకాశము గలిగెను. నూతన సంబంధీకుడవగుటచే వీరిని గూర్చి నాకు అంతగా తెలియదు. ఈ మహనీయుని, జీవిత విశేషములు, నరసన్నపేట శిష్టకరణ సంఘమువారు ప్రకటింపగా చదివి వీరి యొక్క ఘనతను గ్రహింపగలిగితిని.

“ మానవ సేవయే - మాధవ సేవ ” అను ఆర్యోక్తిని సార్థకము గావించిన ధన్యజీవి (స్మృతజీవి) శ్రీమాన్ భూషణం అన్నగారు. ఈ దీనజన-సంఘ-సేవా తపస్వి కొన్ని గ్రంథములను సేకరించి, వ్రాసిన “ శిష్టకరణ చరిత్ర ”ను శిష్టకరణ కార్యకర్తలు శ్రేయోభిలాషులు, పూనుకొని, ముద్రింపబూనుట ముదావహము. ఈ కార్యక్రమమున పాలుపంచుకున్న వారందరికి మా సంఘసభ్యుల తరుపున నా ధన్యవాదములు.

గీతమాలిక :-

శిష్టకరణాన్వయాంబుధి – శీతకరుడు
ప్రాథమిక విద్యగరపిన – ప్రథమగురుడు
బీద-సాదల బ్రోచిన – ప్రేమమయుడు
దివ్య, జ్ఞానసమాజ, యు – ద్దీపకుండు
శిష్టకరణ సంఘాలకు – శ్రీయజుండు
సంఘ సేవలు, సేయ, ప్రో – త్సాహకుండు
మంచివార్జించి, తనువు చా – లించె, నాగ
భూషణాఖ్యుండు, జాతికే – భూషణమ్ము

# శ్రీకాకుళం జిల్లా శిష్టకరణ సంఘం

**శ్రీకాకుళం - 532 001 : : రిజిష్టరు నెం. 20/72**

**శ్రీ నౌపడ గోపాలకృష్ణారావు**
అధ్యక్షులు

Date : 16-10-98

కీ॥శే॥ డబీరు నాగభూషణరావు ( భూషణం మాష్టారు) మరణానంతరము ఇదివరలో అతను వ్రాసిన శిష్టకరణ సంఘ చరిత్ర పుస్తకము ముద్రించి తే 23-10-98 దిన నరసన్నపేట శిష్టకరణ సంఘం ఆవిష్కరణ కార్యక్రమము చేపట్టుట ఎంతో సంతోషదాయకము.

ఈ పుస్తకము మన జాతి అభివృద్ధికి మరింత దోహదపడగలదని ఆశిస్తున్నాను.

N. Gopalakrishnarao

(ఎన్. గోపాలకృష్ణారావు)
అధ్యక్షులు
జిల్లా శిష్టకరణ సంఘం

అయ్యా !

తమరు పంపిన పైనుదహరించిన ఆహ్వానపత్రిక చేరినది. కీ॥శే॥ డబీరు నాగభూషణరావు గారు నాకు చిరపరిచితులే. వారి వదాన్యత, సేవాతత్పరత బుధుజను లెల్లరు యెరంగిన విషయమే. వారిచే రచింపబడిన "శిష్టకరణ చరిత్ర" అను గ్రంధమును ముద్రింపదలంచుట ముదావహమే.

ఇట్లు
తమ విశ్వాసపాత్రుడు
సి. ఆర్. ఎం. పట్నాయిక్, B.E.F.I.E.,
సూపరింటెండింగ్ ఇంజనీరు (రిటైర్డు)
న్యూ కోలనీ. శ్రీకాకుళం

# అభినందనలు

కీ॥శే॥ డబీరు నాగభూషణంపట్నాయక్కుగారిచే రచింపబడిన "శిష్టకరణ చరిత్ర" అను గ్రంథమును ముద్రణ గావింప దలచివందుకు నా హృదయ పూర్వక అభినందనలు. బాలసీమ గ్రామ వాస్తవ్యులు కీ॥ శే॥ డబీరు రామకృష్ణమ్మ పట్నాయక్కుగారి కీర్తి తెలియని వ్యక్తి ఆరోజుల్లో లేడంటే అతిశయోక్తి కాదని ధైర్యముగా చెప్పగలను వారి సుపుత్రుడు కీ॥శే॥ భూషణం మాష్టారు అను ముద్దుగా, గౌరవంగా పిలవబడు నాగభూషణం మాష్టరుగారి సేవలు నరసన్నపేట తాలూకా (ప్రస్తుతం నరసన్నపేట, పోలాకి, బొమ్మాళి, జలుమూరు మండలాలు) శిష్టకరణజాతి మరువలేనవని చెప్పుట అతిశయోక్తి కాదు. వారు జీవించియున్నప్పుడు నాతో చాలాసార్లు యీ పుస్తకం గురించి చెప్పియుంటిరి. యీ గ్రందము మనకు ముందు, ముందు చాల వుపయోగించ గలదని ఆశిస్తున్నాం. ఈ బృహత్కార్యమునకు సహకరించిన నరసన్నపేట తాలూకా శిష్టకరణ సంఘ కార్యవర్గ సభ్యులకు నా నమస్సుమాంజలులతో

మీ శ్రేయోభిలాషి

సుందరగాడి శ్రీరామమూర్తి (ట్రస్టీ)

శ్రీకాకుళం జిల్లా శిష్టకరణ సంక్షేమ ట్రస్టు

మరియు

అఖిల భారత శిష్టకరణ సంఘ ఉపాధ్యక్షులు

శ్రీకాకుళం.

8-3-98

*Sri D. Tulasi Das*, B.A.,
**Deputy Collector [Rtd.]**
**Ex. Judicial Honorary Megistrate**
**SRIKAKULAM.**

Iam extreemly happy to seize the occasion to express a few words about late Sri D. Nagabhusana Rao of Narasannapeta. He hails from a respectable, royal and loyal familly of Sistakaranam Community of Balaseema Urlam R.S. area. I remember woll, they are Three Brothers the eldest being village Karanam, Second one being Teacher & a good Ayurvedic Doctor. and Nagabhushana Rao being the youngest belong to Teaching Profession. This gentleman, though short in stature in tall in his intellctet. He was considered to be an ideal teacher maintaining strict decipline in his school. My second boy who is now the Dy. Executive Engineer R & B was his student. He inagurated the Ele. Edn. of my son in those days. We found the neat art & ability in him for teaching young students. He had a particular devotion to duty and sincerety to his profe-ssion. We all know that the village teacher is the parent, God & teacher for his tutees. so, this particular gentleman was an embodyment of all those virtues. He has name & fame that he is the ideal teahcher of his worthy father in that area.

on the whole Sri late Nagebhuhsana Rao is considered to be a Flower of his DABBIRU Family. He has name and fame and his familys members one trying to hight light it. I therefore desire that the Alimghty shower his blessings over the members of his family, for life, upliftment in life, Prosperity. These are also my elderly blessings.



రోటరీ క్లబ్ వారిచే సన్మానం



అక్షర గురువుగా భూషణం మాష్టారు



దివ్యజ్ఞాన సమాస సేవలో జెన్నీ డ్యూయిస్ తో

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | శిష్టకరణములు—పౌరాణిక చరిత్ర | 1 |
| 2. | గౌడబ్రాహ్మణులలో శిష్టకరణములు | 5 |
| 3. | డబీరు పదవివరణ | 8 |
| 4. | కరణీకవృత్తి | 10 |
| 5. | గౌడదేశమునుండి రాక | 12 |
| 6. | సాంప్రదాయములందు శిష్టకరణాలు | 14 |
| 7. | గృహనామములు—బిరుదములు | 15 |
| 8. | కళింగదేశము—ఆంధ్రబ్రాహ్మణ | 20 |
| 9. | మాతృభాష | 23 |
| 10. | ఆంధ్రుల చరిత్రలో శిష్టకరణములు | 24 |
| 11. | మతములు—ప్రధానవృత్తి | 25 |
| 12. | ఘోషాపద్ధతి | 26 |
| 13. | వైవాహిక పరిషత్తు | 27 |
| 14. | వివిధ గ్రామనివాసములు—హోదాలు | 29 |
| 15. | శిష్టకరణ కులకవులు | 34 |
| 16. | శిష్టకరణ బ్రాహ్మణ చరిత్ర | 45 |
| 17. | విప్రవంశం | 47 |
| 18. | కులతత్వము | 61 |
| 19. | హిమ క్షత్రియము | 62 |
| 20. | వర్ణపరివర్తనము | 65 |
| 21. | బ్రాహ్మణశాఖలు | 66 |
| 22. | గోత్రములు | 67 |
| 23. | కోమటుల గోత్రములు | 68 |
| 24. | మాంసభక్షణము | 69 |
| 25. | కొన్ని ఆచారములు | 69 |
| 26. | బ్రాహ్మణుడు | 70 |
| 27. | చిత్రగుప్త వంశము | 71 |
| 28. | శిష్టకరణ గోత్రప్రవరలు | 72 |
| 29. | రచయిత స్వాభిప్రాయము | 77 |

1

# శిష్ట కరణముల చరిత్ర

## ప్రార్థన

( విప్రవంశ గ్రంథములోనిది )

ఉ॥ శ్రీయుత లోక్యవర్తనులు శిష్ట గుణుల్ క్రతు సద్గృహాధి పా
పేయ ఘనాపరాభిషుల మిత్ర నిషూదన నాభియుక్త భూ
నాయక మాన్య శిష్టకరణాఖ్యులు వీరల జాత పద్మప
త్రాయత నేత్రజన్యులగు తత్కరణాఖ్యను దాల్తురెంతయున్.

తాత్పర్యం : శ్రేయస్సునకు సంబంధించిన వేరు వేరు కర్మలతోగూడిన వ్యవహారములు కలవారును, ఆత్మ గుణములు కలవారును బ్రాహ్మణులు చేయు ఉమ్మడియజ్ఞములలో సహకారులుగా నుండువారును, మంచి గృహస్థాశ్రమ సాంప్రదాయములను నిర్వహించువారును, శత్రువులను నాశనము చేయగలవారును, ముఖ్యమైన రాజులచే గౌరవింపబడుట వలన "శిష్ట"లను బిరుదుగలవారును, పద్మనాభుడైన నారాయణమూర్తి యొక్క నేత్రముల యందు బుట్టినవారును (కరణ - ముఖ్యమయిన ఇంద్రియము) శిష్టకరణములైరి.

గీ॥ గౌడ విప్రులగుచు మసరాజకార్యని
ర్వాహకత్వ నిపుణ వైభవమున
శిష్టులై చరింప శిష్టకరణములని
వాడు చుందు రఖిల వసుధ జనులు

తాత్పర్యం : గౌడ దేశమునుండి వచ్చి రాజకీయ వ్యవహారములను నేర్పుగా నిర్వహించుచు శిష్టులు వ్యవహారములలో ముఖ్యులు (కరణ) అని ప్రజలలో పొగడబడుచున్నవారే శిష్టకరణములు.

వీరు నీతి శాస్త్రమును అర్థము చేసికొని ప్రజలకు బోధించుచుండెడివారు. ఉద్యోగ నిర్వహణములలో సమర్థులైనవారు.

శిష్టకరణములు - పౌరాణిక చరిత్ర: యిది పద్మపురాణంలో కొంత, భవిష్య పురాణము నందు కొంత యునున్నది.

శిష్టకరణాఖ్యాం .... .... ....

.... .... .... సపరిమాణేన రథతే

తాత్పర్యం: శూద్ర స్త్రీకి వైశ్యుని వలన పుట్టినవారు "వణిక్కరణము" అనియు, వీరు వ్యాపార వృత్తిచే వైశ్య కరణములనబడిరి. ఈ శాఖవారు వారు నివశించు దేశముల ననుసరించి దబ్బాయి కరణములు, కనక పిల్లలు, మాగద కరణములు, శ్రీనివాస కరణములు, విదేహ కరణములను పేర్లతో వ్యవహరింతురు.

బ్రహ్మాండ పురాణములోని శిష్టకరణములు :

సీ। దుర్వారమైనట్టి దుర్వాసుశాపంబు
 జెందిన యీ మధు సుందముఖుల
కద్వర శ్రుతి పఠనాధి కారంబులు
 గలుగును విప్రసంఘటిత నిగమ
సూక్తుల చెన్నగు చుండుపనయన
 వివాహాది కర్మములవ్రాసి మీర
వేదముస్ విప్రార్చనాది సత్క్రియ వేద
 పఠనఫల ప్రాప్తి పరగుచుండు
ధరశిఖా బ్రహ్మ సూత్రముల్ దాల్చివీరు
 చిత్రగుప్తుని సుతులౌట జెలగుచు గణ
నాఖ్య శాస్త్ర ప్రవీణులై యవని పతుల
 సన్నిధానంబునందు ప్రసన్న బుద్ధి

గీ। శిష్టకరణాభిదానులై హృష్టులగుచు
నిలచి నృపతుల దయచేత నివ్వటిల్లి
నీతిశాస్త్ర ప్రవీణులై నియమ మెసగ
ధన్యులై యుందురుద్యోగ పటిమ గలిగి

సీ। అతి మాత్ర నిర్మలంబైన యాచారంబు
లందు విప్రోత్తములట్లు వెలసి
ధీరతా వీరతా శూరతా ప్రాభవముల
యందు రాజులట్లరగాంచి
విజ్ఞాన చాతుర్య విభవాది గుణముల
యందు కిరాటుల చందమంది
వినయ కృషి వ్యాప్తి ఘనకార్య నిపుణత
లందు నాలవ జాతి యట్ల దనరి
గణిత లేఖన విద్యలగరము ప్రబలి
వేద కర్మ క్రియామాన విధుల బొదలి
పార్థివాశ్రమములగాంచు బౌరుషంబు
శిష్టకరణ కులంబు విశిష్ట గరిమ.

గీ। కర్మ సంగతియెత శర్మ వర్మ గుప్త
దాస సంజ్ఞలు విప్రభూభవ వణిక్చ
రణజులకు చెల్లు వీరు బ్రాహ్మణులై గాన
శాపగతిబోయి ఘన శర్మ, సంజ్ఞమగును.

సుమతి కుమారులగు మధుసుందపుండరీకాక్షులు దుర్వాసునకు అర్ఘ్యపాద్యాది పూజలు నొన రింపలేదు. అందులకై దుర్వాసుడు వీరికి క్రతువు లొనర్చుట, వేదములు చదువుట మొదలయిన బ్రాహ్మణ కర్మలు లేకుండ శూద్రప్రాయులై యుండుదని శపించెను. అంతట వీరు వేద నారాయణునిలో మనవి చేసుకొనిరి. వేద నారాయణుడు విష్ణుమూర్తిని ప్రార్థించెను. విష్ణువు తన చక్రమును దుర్వాసునిపైకి పంపెను. ఆ చక్రము దుర్వాసుని వెంటాడెను. అప్పుడతను విష్ణుమూర్తిని ప్రార్థించగా క్షమించి, మధుసందపుండరీకాక్షులకు ఎప్పటిలాగే క్రతువులొనర్చుట, వేదములు చదువుట, ఉపనయన వివాహాది కర్మలు చేయించుకొనుట కలుగునని యానతిచ్చెను. ఆది మొదలు వీరటులే చేయుచు "శిష్టకరణములు" లని పిలువబడుచు లోకమంతట వ్యాప్తి చెందిరని

" పద్మపురాణ సృష్టిఖండమునందిట్లు వ్రాయబడెను "

ప్రాణుల మంచి కార్యములు, చెడుపనులు జ్ఞాపకము చేయుటకై యొకనినిగోరుచు బ్రహ్మదేవుడు ధ్యానించెను. అట్లు ధ్యానించగా తన శరీరమునుండి దివ్యరూపుడగు చిత్రగుప్తుడు (హస్తమున పిరాబుడ్డీ, కలముకలిగి) ఉద్భవించి యమధర్మరాజునొద్దకు వెళ్ళెను. అతడు ప్రాణుల పాపపుణ్యములను వ్రాయుటకుగాను చిత్రగుప్తుని నియమించెను. చిత్రగుప్తుడు బ్రాహ్మణుడు, ఇంద్రియవశీకరుడు, జ్ఞాని, దేవతలకు ముందు యజ్ఞహవిస్సును భుజించువాడు. భోజనంనందు ముందుగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులచేత ఆహుతి నీయబడువాడు [ఇవ్వబడిన ఆహుతులను కొనువాడు] బ్రహ్మ శరీరం నుండి పుట్టినవాడునైయుండెను. అందుచే అతడు కాయస్థుడని వ్యవహరింపబడెను. వీని నుండి అనేక గోత్రస్థులు గలవారుద్భవించి " కాయస్థులు " (శిష్టకరణములు) గా దేశమునందు వ్యాపించియున్నారు.

కాయస్థ నిర్వచనము :- చిత్రగుప్తుడు, బ్రహ్మకాయమునుండి జనించిన కాయస్థుడుగనుకనే ఆవంశమునందు జన్మించిన వారెల్లరు కాయస్థులని మరియొక దేశమునందు ప్రసిద్ధి.

స్కాంద పురాణమందలి " రేణుకా మహాత్మ్యము " లో ఇట్లు చెప్పబడెను. అందలి వృత్తాంతము సంగ్రహముగ ఇచ్చట వ్రాస్తున్నాను.

పరశురాముడు కార్తవీర్యుని జంపి తదితర క్షత్రియులను జంపెను. చంద్రసేనుని భార్య [నిండు గర్భిణియైయున్న సమయమందు] దాల్భ్యాశ్రమమునందు దాగినది. పరశురాముడు దాల్భ్యాశ్రమమునకు వచ్చి దాల్భ్యునిచే పూజింపబడెను. భోజనానంతరము ప్రసంగవశమున దాల్భ్యుడు " గర్భిణిని తనకిమ్మని కోరెను " కాయస్థమైన యీ ఉత్తమ గర్భము నీచే ప్రార్థింపబడినందున గర్భస్థ శిశువునకు " కాయస్థుడు " అని పేరుగలదని పరశురాముడు చెప్పెను. అటుమీదట క్షత్రియునకు క్షత్రియ స్త్రీయందు బుట్టినవాడు కాయస్థుడని పిలువబడుచున్నాడు.

వైదేహునకు మాహిష్య స్త్రీయందు బుట్టినవాడు కాయస్థుడను " సంకరుడు " అని ఒక దేశమునందు ప్రసిద్ధిగలదు. ఈ విధముగా కాయస్థులు ఒక్కొక్క దేశమునందు ఒక్కొక్క విధముగా పిలువబడుచున్నారు.

గమనిక :- కాయస్థులు గూర్చి యింతవరకు శ్రీయుత శిష్టకరణ చరిత్రకు ఎటువంటి ప్రసక్తి లేక పోయినను చిత్రగుప్తుని వంశస్థులని చెప్పుకొనుచుండెడి తెగ లెన్నికలవో మనము తెలుసుకొన వీలు కలిగినది. చిత్రగుప్తుడు లేఖరి గనుక యే జాతివారైనను సరియే లేఖనవృత్తిని కలిగియున్నంత మాత్రమున చిత్రగుప్తుని వంశస్థులమని నిస్సందేహముగా చెప్పుకొను చుందురు.

## గౌడ బ్రాహ్మణులలో శిష్టకరణములు ;-

గౌడ ద్విజులు 5 శాఖలుగా విభజింపబడిరి.

1) సారస్వతులు
2) కాన్యకుబ్జులు
3) గౌడులు
4) ఉత్కళులు
5) మైధిలులు

వీరౌత్తరీయులు వీరి మాతృభాష సంస్కృతంవివిధ దేశనివాసములం బట్టి వీరి మాతృభాష యగు సంస్కృతవాణి నేడించుక వికృతినొంది అనేక భాషలుగమారినను అవన్నియు సంస్కృతమునకు మిక్కిలి చేరువగనేయున్నవి. వైదిక మతమునకు మూలస్థానము అగుటచేత ఉత్తర హిందూస్థానము నందు బౌద్ధమతము విశేషముగ ప్రచారమునకు రానందున ఆర్యావర్తమందలి యెల్ల జాతులయందును మత్స్యమాంస భుక్తి నిషేధింపబడలేదు. అందువలన " గౌడ ద్విజులు " గూడ నేటికిని మత్స్య మాంసములను భుజింపుచున్నారు.

ఈ గౌడ బ్రాహ్మణ సంఘమునకు మత్స్యమాంస భోజనం పూర్వాచార సాంప్రదాయమున శాస్త్రసమ్మతమైయున్నది. అహింసా సిద్ధాంతమును బట్టిచూచినను అయ్యది హింసా రూపకమై దోషముగా గోచరించవచ్చు గాని శాస్త్రాధారమును బట్టి గమనించినచోనయ్యది బ్రాహ్మణులకను సరణి యాచారమై యున్నది.

(గౌర) గౌడ బ్రాహ్మణశాఖ :- పంచగౌడులలో " గౌడ " శాఖకు చెందినవారే శిష్టకరణములై యున్నారు. ప్రస్తుతం ఉత్తర హిందూ స్థానమున సారస్వత కాన్యకుబ్జమైదిలి శాఖీయ బ్రాహ్మణులును

తదుపశాఖీయులను కలరుకానీ గౌడోత్కళశాఖలకు చెందినవారు ఇంచుమించుగ ఎల్లరును వింధ్యకు దక్షిణభాగముననే నివశించుచున్నారు. ఉత్కళ గౌడదేశములు యిరుగు పొరుగు రాజ్యములు. రెండు దేశములకును మాతృవాణి ఉత్కళమే అయున్నది. (వంగ భాష ఇటీవలి భాష అనియు అది ఉత్కళ భాషనుండియే జనించినదనియు చెప్పుదురు. వంగోత్కళ భాషలు రెండును యీషణ్మాత్రి భేదముతో నున్నది) గౌడ బ్రాహ్మణులగు శిష్టకరణములు క్రమక్రముగా దక్షిణ దేశములకును వలస పోవుటచేత యీ రెండు శాఖలును ప్రస్తుతము చాలా ఎడమై యున్నది. గౌడ బ్రాహ్మణులగు శిష్టకరణములేయే కారణములవలన (1) గౌడ (2) శిష్టకరణములను నామములచే బిలువబడుచున్నారో యించుక సూచించెదజాలును. వివిధదేశ నివాసులగుట బట్టి బ్రాహ్మణులు ఒకరినొకరు తెలిసికొనుటకై ఏదైనా ఒక గురుతు నేర్పరచుకొనవలసి యుండుటచేత ఆయాదేశీయులు తమదేశ నామములనే చిహ్నముగా నిడికొని ఆయా శాఖలువారని పిలువబడసాగిరి. మహారాష్ట్ర దేశనివాసులగు ద్విజులు మహారాష్ట్ర బ్రాహ్మణులనియు, మిథిలాదేశీయులు మైథిలీలనియు గౌడదేశీయులు గౌడ బ్రాహ్మణులనియు పిలువబడుచున్నారు.

ప్రస్తుతము శిష్టకరణము లని పిలుబడుచున్న వీరు మున్ను [గౌర]గౌడ దేశనివాసులగుట బట్టి గౌడ బ్రాహ్మణులని చెప్పబడిరి. గాని వీరు క్రమక్రమముగా అందరు కరణీక వృత్తియే అవలంభించి యుండుటచేత గౌడ బ్రాహ్మణులని పిలువబడుదానికంటె "శిష్టకరణము" అని పిలువబడుటయే సార్థకమై నేటికినీ అటులనే పిలువబడుచున్నారు. శిష్టకరణములు గౌడదేశ నివాసులగుట చేత వీరిని గౌడ బ్రాహ్మణులని చెప్పితిమి.

గమనిక : శిష్టకరణములు గౌడదేశ నివాసులగుటచేత గౌడ బ్రాహ్మణులని చెప్పితిమి. అయినచో యీ గౌడదేశము ఎచ్చటగలదో యిందు దిగువ వ్రాయబడిన ప్రమాణములు ద్వారా తెలుసుకొని గమనింప ప్రార్థన. యింతకు పూర్వము వ్రాయబడిన శిష్టకరణ చరిత్రమునందు "గౌడపురము వంగవిహార దేశములకు ముఖ్య రాజధాని" అని వ్రాయబడెను. ఉత్కళవంగ దేశములకు మధ్యస్థముగ ఉత్కళ దేశమునకంటియే గౌడదేశముగలదని యీ క్రింద వ్రాయబడిన ప్రమాణమువలన స్పష్టమగుచున్నది.

[ఎ] గౌడదేశ పుండ్రదేశములోని ఒక భాగమును వంగదేశమునందలి ఒక జిల్లాయునై యున్నది.

[బి] వంగదేశమందలి ఒక భాగము గౌర [దేశము] యని చెప్పబడుచున్నది. గౌరదేశనివాసులగు

బ్రాహ్మణులే గౌర బ్రాహ్మణులను పేరున తెలియబడుచున్నారు. ప్రస్తుతము వీరు దేశమంతయు వ్యాపించియున్నారు. వంగరాజ్య పతనానంతరం వీరు చెదిరిపోయిరి.

పైన ఉదహరింపబడిన రెండు చారిత్రిక ప్రమాణములయందునొక దానిలో గౌఢయనియు మరియొక దానిలో గౌర యనియు చెప్పబడియున్నది. గాని రెండును వంగదేశమునందలి పేరని చెప్ప బడుటవలన గౌఢ, గౌర యను రెండుపదములు నొక్క ప్రదేశము యొక్క నామములేయనుట నిశ్చయము.

వంగరాజ్య పతనానంతరం యీ గౌర బ్రాహ్మణులు వివిధ దేశములకు చెదరిపోయిరని చెప్పబడెను. ఒక్క రాజ్యము పతనముతోడనే యిన్నివేల కుటుంబములు వివిధ దేశముల పాలగుట యాశ్చర్యముగ గన్పింపవచ్చును. గానీ యీ గౌర బ్రాహ్మణులెల్లరును కవలము వైదిక వృత్తినను సరించుచూ వచ్చిన ఛాందసులుకారు. అట్లయినచో ఏ పల్లెయందునో, యే అరణ్యమునందునో చేరి నిత్య నైమిత్తిక కృత్యములను మాత్రమునెఅపుకొనుచు, లభించిన దానితోడనే తృప్తిపొంది గౌరదేశ మునందు పడియుండవలసినవారే గాని వీరెల్లరును రాజకీయోద్యోగములను మరిగిన లౌకిక విద్యా ప్రవీణులగుటచే, వంగరాజ్య పతనానంతరం తత్క్షణమే యితర పొరుగు సంస్థానములందు చేరుకొని ఉన్నత రాజకీయ పదవులనొందియుండిరి. వంగరాజ్య పతనానంతరం పెక్కు గౌర బ్రాహ్మణ కుటుం బములు ఉత్కళ స్థానములందు ప్రవేశించినవి. " ఈ విషయమును గూర్చి పిమ్మట వ్రాయబడెను "

ఎపిగ్రాఫికా ఇండికా సంపుటము 1 :- లోని విషయము.

సంస్కృతభాషా విశారదుడును జయగుణుని కుమారుడును, రాజకీయలేఖరియగు 'జడహ' యను గౌడుని గూర్చియిది వ్రాయబడెను. ఈ ప్రమాణములన్నిటిబట్టి తేలిన ముఖ్యవిషయము ఏమనగా గౌడ బ్రాహ్మణులు గౌడ దేశనివాసులగుటచే వారిని గౌడ బ్రాహ్మణులనియు, వీరు రాజకీయ లేఖరు లయ్యును. రాజకీయోద్యోగములందు నుండిరనియు, వంగరాజ సంస్థానము పోయినందున వీరు యితర సంస్థానముల ప్రాపుజేరిరనియు తెలియుచున్నది. వంగరాజ పతనానంతరం యీ గౌరదేశము ఉత్కళ నృపులచే జిక్కినట్లు ప్రమాణములు గాన వచ్చుచున్నవి.

ఉత్కళ నృపులు విజృంభించి దక్షిణ దేశమందలి ఆంధ్ర కర్ణాటక రాష్ట్రములు తమచే జిక్కించుకొని నటులను, తమ రాజ్యమునకు ఉత్తరపు పొలిమేరనున్న గౌడదేశమును గూడ స్వాధీన

పరచుకొని పరిపాలించునటుల వ్రాయబడిన "రాజబిరుదావళు" ల యందు కానవగును ఉత్కళ దేశమునందలి జ్యోతిశ్శాస్త్రజ్ఞులు తాము వ్రాయు జాపకములందీ శకమును [శాలివాహనశకముతో పాటుగ] వ్రాయుచుందురు.

"వీరశ్రీ గజపతి గౌడేశ్వర నవకోటి కర్ణాటోత్కళ వరేశ్వర వీరాధివీర వర ప్రతాప్ శ్రీశ్రీశ్రీ ముకుందదేవ మహరాజు గౌడదేశీయులు"

ఉత్తరదేశ నివాసులైన స్వాధ్యాయనిరతులగు పంచగౌడులలోని శిష్టకరణములే తొలిదొల్త రాజకీయోద్యోగములందు ప్రవేశించినట్లు గానవగును. పూర్వము నుండియు బ్రాహ్మణుడే పరిపాలనా భారమంతయు వహించి రాజ్యాంగమును నెఱపుచుండెను. అట్టి వంశపరంపరాగతమగు సాంప్రదాయమువలన గౌర బ్రాహ్మణులగు "శిష్టకరణములు" నాటికినీ, నేటికినీ విద్యావైభవమునను, ప్రభువిశ్వాసమునందును, ఉద్యోగచాతుర్యము నందును చెక్కుచెదరక తేజరిల్లుచున్నారు. గాని తొంటిధైశ్వర్యముంబాసి పేదరికమున మునిగియుండుటచే నివురుగప్పిన నిప్పుల మాడ్కి ననగద్రొక్కబడుచున్నారు.

శిష్టకరణములు :— ఇక శిష్టకరణముల గూర్చి చర్చించెదము. శిష్టకరణ సంఘమందు గల కృతికర్తలును, కృతిభర్తలును తమ తమ గ్రంథములయందు "గౌడ బ్రాహ్మణు లలో శిష్టకరణములమని" చెప్పియున్నారు. ఇందలి కారణము యిటీవల కొందరి పరి శోధనవలన తెలియవచ్చుచున్నది. ఇది యదార్థవృత్తాంతమే అని తెలియుచున్నది.

శ్రీ కమలాకర భట్ట ప్రణీత భాష్యసహితమగు "చరణవ్యూహము" నందు యిట్లు వ్రాయబడెను.

చరణవ్యూహము :— కౌదు మాది శాఖలకు చెప్పబడిన అధ్యయనము గాక శేషించిన సామవేదాధ్యయనమునుచేసి శిష్టులు 20 విధములగుచున్నారు. మరియు మంత్రమును కర్మయందు వినియోగించువారును. కాత్యాయనీ సూత్రవినియోగమును పఠించువారును [అనుసరించువారును] 1. ప్రస్తావ, 2. ఉద్గీథ3. ప్రతీహార 4. ఉపద్రవ 5. నిధనయను పంచభక్తులయందు చెప్పబడిన కర్మలనాచరించువారు గనుకనే శిష్టకరణములు, మరియు యజ్ఞకార్యములను కనబరచునట్టి స్థానములందున్నవారును ఋత్విక్కులతో సమానమయిన ధర్మముగలవారును సామమంత్ర ప్రయోగముననుసరించువారు నగుదురు కావుననేవీరలు

"శిష్టకృతయనిగాని, శిష్టకరణయని" గానీ చెప్పబడుదురు. సామవేదశాఖయగు రాణాయనియశాఖ మహారాష్ట్రదేశ ద్విజశాఖయని చరణవ్యూహము ప్రాకృఖ్యచున్నది. రాణాయనియశాఖయందు జనించిన సప్తోపశాఖల యందు ఒకానొక శాఖయే శిష్టకరణశాఖయైయున్నది. అందువలన మహారాష్ట్రదేశ నివాసులగు శిష్టకరణముల యొక్క సమ్మేళనమే వర్తమానమందలి యీ శిష్టకరణ కుటుంబములు రాజసంస్థానములయందు అమాత్యపదవులనుబొంది యుద్యోగ గౌరవమును బడసిరి.

డబీరు పదవిరమణ : అమాత్య పదవిని నిర్వహించువారికి డబీరు "లేక" దబీరు అని మహారాష్ట్ర భాషలోనందురు. అంతియగాక డబీరు అనగా "కోశాధ్యక్షుడు" లేక "ఖజానాధికారి" యని కొందరు అర్థము చెప్పుదురు. నేడు కూడ మహారాష్ట్రదేశమందు పెక్కుడబీరు కుటుంబాలు కలవు. వారు శిష్టకరణములు కాకపోయినను, కాకపోయి ఉండవచ్చును. గాని మంత్రిపదవులను వహించినవారి సంతతులై యున్నారు. శిష్టకరణములగు డబీరులు గోలుకొండ నవాబులయొద్ద అమాత్యపదవుల యందుండిరి. ఆసమయమున శ్రీకాకుళమును గోలుకొండనవాబు ప్రతినిధియగు "షేరుమహ్మద్‌ఖాన్" పరిపాలించుచుండ "నారాయణడబీరు" అనునాతడు సైన్యాధిపతిగా నియమింపబడి గోలుకొండ నుండి శ్రీకాకుళంనకు పంపబడెను. ఆ "నారాయణడబీరు" సంతతిలోనివారే అనాటి జలుమూరు నృపులయొద్ద గూడ పాత్రింగమును నెఱపి జలుమూరుయందే స్థిరనివాసులైరి. అప్పటికీ కళింగదేశమందు గౌర బ్రాహ్మణులు తప్ప మరియే యితర శాఖ బ్రాహ్మణులు స్థిరనివాలై లేక పోవుటచేత యీ రెండు ద్విజశాఖలు నైక్యమై వర్తమానమందలి శిష్టకరణశాఖగా మారినది. ఇప్పుడు కూడా నీ డబీరులు గోలుకొండ సీమయందలి "దిమెలలోను" శ్రీకాకుళం సీమయందలి "జలుమూరు" లోను మాత్రమే కలరు. మరియు యీ డబీరులు అద్వైతమతావలంబులై యుండుటకు గూడ కారణము వీరు దాక్షిణాత్యులగుటయే. ఔత్తరీయులగు గౌర బ్రాహ్మణుల యొక్కయు, దాక్షిణాత్యులగు శిష్టకరణముల యొక్క సమ్మేళనము వర్తమాన "శిష్టకరణ సంఘం" అగుటచే శిష్టకరణములు తమ తమ గ్రంథములలో కొందరు "గౌడబ్రాహ్మణ శిష్టకరణములమను నైక్యపదమును" వ్రాసియుండుట తటస్థించెను. వీరు తమ తమ గ్రంథముల యందిటుల వ్రాసికొనినను ప్రజలచేమాత్రము శిష్టకరణములనియే పిలువబడుచుండుటకు కారణము యీ గౌడ,డబీరు కులస్తులే యించుమించుగ గ్రామ కరణీక వృత్తినవలంభించుటవలన నైయున్నది.

కరణీకవృత్తి : అతి విశాల వ్యాప్తమగు మన భారతరాజ్య పరిపాలనము... పాలనయే పునాదియైయున్నది. అట్టి గ్రామ పరిపాలనమునకు కరణము, నా... ఇరువురు ఉద్యోగులే ప్రధానులు. అందు కరణము లేఖరియై యుండుటయేగాక ... జనీతి విశారదుడై యుండిననేగాని అనేక కష్టము లొదవును. ఇట్టి పరిపాలనా చాతుర్యము గలవాడే కరణమై యుండవలసి యున్నందున సాధారణముగా యీ ఉద్యోగమునకు బ్రాహ్మణుడే నియోజింప బడుచుండెను. " The Karanam is usually a B... min " " కరణము సాధారణముగ బ్రాహ్మణుడు " అని 'థర్ప్టన్ యొక్కకాస్టు' అను గ్రంథమున వ్రాయుబడెను. అయితే మన భారతదేశమునందు నేడు పెక్కు కరణముల జాతులు కాన్పించుచున్నవి. కరణీకవృత్తి నవలంభించుటచేత కరణములనియు పిలుపబడు తెగలు కొన్నియును, అమరకారుడు నిర్వచించిన " అంబష్ఠాదికరణ జాతులు " పెక్కులు కలవు. మాకు తెలిసినంతవరకు అంధ్రోత్కళ దేశములందు ప్రస్తుతము ఎన్ని కరణ సంఘములు కాన్పించుచున్నవో క్రింద లిఖించితిమి.

అవి :—

1. శిష్టకరణములు
2. కరణకమ్మలు
3. చిట్టికరణములు
4. అంబష్ట కరణాలు
5. డుబ్బాయి కరణాలు
6. మాగధ కరణాలు
7. శ్రీనివాస కరణాలు
8. సూతకాయస్థులు
9. కాయస్థ కరణాలు
10. వైశ్యకాయస్థులు
11. మతిహంస కరణాలు
12. పండిత కరణాలు
13. క్షత్రియ కరణములు

మొదలగు లెక్కలేనన్ని కరణజాతులు కానవచ్చుచున్నవి. ఇందు శిష్టకరణములు గౌడద్విజ శాఖకు, కరణకమ్మలు ద్రావిడద్విజశాఖకు చెందినవారు.

కాయస్థుకరణములు ఒక ప్రదేశమున క్షత్రియులుగను, మరొక ప్రదేశమున శూద్రులుగను పరిగణింప బడుచున్నారు. వంగ దేశమునందలి కాయస్థులు, "చిత్రగుప్తుని వంశస్థుల మనియు, క్షత్రియులమనియు తెలుపుకొనుచుందురు. వీరు లేఖకజీవనులు ఒకప్పుడు "శ్రీ వివేకానందస్వామిని" (యీతను కాయస్థుడు) శూద్రుడనియు సన్యాసాధికారములేదనియు ఎవ్వరో పత్రికయందు వ్రాయగ శ్రీ స్వామివారు చెప్పినది ఏమనగా ఒక్కొక్క బ్రాహ్మణుడును "యమాయ ధర్మరాజాయ చిత్రగుప్తాయవై నమః యను మంత్రమును జెప్పి యెవ్వని పాదారవిందములకు నమస్కరించుచున్నారో ఆ చిత్రగుప్తుడే మా క్షత్రియవంశమునకు మూలపురుషుడని చెప్పియుండ కొన్ని కరణ జాతులు తమకురాజులు గౌరవార్థముగా నిచ్చిన యజ్ఞోపవీతములను ధరించుకొని యున్నారు. శిష్టకరణ కరణకమ్మ జాతులయందు తప్ప తక్కిన కరణ జాతులయందు రజస్వలానంతరం, స్త్రీ వివాహము, పునర్వివాహములు గలవు. దాని కరణ జాతులని చెప్పబడు యీ సంఘములన్నియు లేఖక వృత్తియే నవలంబించియున్న కతమున నేజాతివాడైనను సరియేగణక వృత్తి నవలంభించుటవలనే కరణమని పిలువబడుచున్నాడని తెలియుచున్నది. వారు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులలో నేజాతివారో? ఏ జాతికి చెందినవారో వారి ఆచార సాంప్రధాయముల వలననే తెలియనగునుగాని వృత్తిని బట్టి తెలుసుకొనుట దుర్ఘటము. ఒక్క ఉత్కళ దేశమునందే యెన్నియో కరణ జాతులున్నవి. 10 ఇండ్లుకొక కరణజాతిగను, 20 ఇండ్లు ఒక కరణజాతిగను, యీ రీతిగ 100 ఇండ్లకు మించిన కరణజాతి యొకటైనను లేక యింటికొక కరణజాతి ఏర్పడినది. వీరిలో పరస్పర భోజన ప్రతిభోజనములులేవు. మరియు వివిధ దేశములందుగల యీ కరణజాతులు గూర్చి ఒక్కొక్క దేశములో ఒక్కొక్క విధముగ జెప్పబడుచున్నది. రాజరాజనరేంద్ర పట్టాభిషేకమందు యిటీవల శ్రీ చిలకలూరి వీరభద్రరావు పంతులుగారు ఇట్లు ప్రచురించిరి.

"దక్షిణా పథమునందు కరణజాతియను నొకజాతి కలదు. ఇయ్యదియాంధ్ర జాతి గణములోనిది. యీ "కరణజాతి చరిత్ర" తెలిసికొనినగాని "సల్కిజాతి" చరిత్రము మనకు బోధపడదు. దక్షిణా పథమునందే యీ జాతికిని యుత్తరదేశమునుండి వచ్చిన ఆర్యులకును సమ్మేళనము సంభవించెను. యీ సమ్మేళనమువలన యీ జాతి నాగరికతగాంచి వాణిజ్యమును, లేఖనత్వమును వృత్తులుగా జేసుకొనిరి. వాణిజ్యము చేయువారు "వణిక్కులు" గను, లేఖన వృత్తులుగలవారు మంత్రులుగా నుండవారుగను

రాయస్థులుగను వ్యవహరింపబడుట సుప్రసిద్ధము.

దక్షిణ దేశమునకు ఉద్యోగరీత్యా నేతెంచిన తర్వాత గౌడ ద్విజులగు శిష్టకరణములకు స్థానికులగుచున్న శ్రీకిని, ద్రావిడశాఖలకును కలిగిన సమ్మేళనము వలన జనించిన కరణ శాఖయే శాతవాహన వంశమైయున్నది. ద్విజశాఖయగు యీ శిష్టకరణముల సమ్మేళనమువలన ద్రవిడ దేశమునందలి కొన్ని కరణశాఖలు (జాతులు) ఉత్పన్నమైనవి. ఆ శాఖలు కూడ శిష్టకరణములవలెనే బ్రాహ్మణశాఖలనియే చెప్పుకొనుచున్నవి. మరియు దక్షిణదేశమందు యీ కరణ శబ్దము అన్ని విధములు వ్యాపించుటకు శిష్టకరణములే కారణభూతులనుట సత్యమునకు దూరముకాదు.

## గౌడ దేశము నుండి రాక

[illegible]ధిపతులు ఆంధ్ర కర్ణాట దేశములను జయించి పరిపాలించినపుడు గౌడ వ్యాసులు (శిష్టకరణములు) దక్షిణ ప్రాంతమునకు వచ్చిరనుట సర్వసాధారణ విషయము. గారి ఏ శతాబ్దమున వచ్చిరో యని నిర్ణయించుటకు తగిన ప్రమాణములు పుస్తకములు లభింపకపోయినను. క్రీ॥శ॥ 15వ శతాబ్దము నాటికే శిష్టకరణ ప్రముఖులు ప్రాంతములయందున్నట్లు ప్రమాణములు గాన వచ్చుచున్నవి. క్రీ॥శ॥ 15వ శతాబ్దమున పురుషోత్తము గాంగదేవు కాంచీపురము జయించియుండెను. శ్రీశ్రీశ్రీ “బెహరా రామకృష్ణకవి” పూర్వులు గాంగదేవ రాజులకు అమాత్య పదవులయందుండిరని రామకృష్ణకవి తన నలచరిత్రమునందు వ్రాసియున్నారు.

సీ॥ శ్రీ గంగవంశ పార్థివ పూర్ణచంద్ర సా
ల గ్రామ పీఠస్థ రాజమాన
తేజోఘనసాహితీ నవభోజుల
దయ్యజాలగానుచు, బ్రాధానులగుచు
మత్స్యాపుర్వుల సమ సమర్థ ప్రతాపాధి
రామంబు చేతధ రామరాశి
గోరిన బహుళా గ్రహారంబులిప్పించి
ధరాశ్రయింపజేసిన వారి కభిమతములు

తే॥గీ॥ " దీర్చుచు నితర గోపాల ధీరతతులు
తాజములొసంగ గంచు దర్వాజులున్న
మందిరములందు గాపురమొందువారి
సగుణ రూపప్రభావంబుల గణితములు."

యీ ప్రమాణములంబట్టి చూచిన రామకృష్ణకవి పూర్వులు గూడ 15వ శతాబ్ధ ప్రాంతము
లనుండియే గజపతిరాజులవద్ద ప్రాత్రాంగమును నెఱపుచున్నటుల మనము ఊహించవలెను
మరియు 1. నరపతులు; విజయనగర పాలకులు. 2. హరిపతులు; బహమనీ సుల్తానులు
3. కరిపతులు : గజపతిరాజులు యీ మూడు తెగల రాజులయొద్ద మూడు తెగల కరణ
ములు మంత్రిత్వమును వహించియుండిరనియు అందు గజపతులవద్ద శిష్టకరణములు
అమాత్యోద్యోగములందుండి రనియు ఉదహరింపబడినది. అంతియే గాక కళింగదేశమును
ఆయాకాలములందు పరిపాలించిన రాజసంతతులచే గూడ సన్మానింపబడుచు పరిపాలనా
భారమంతయు వహించి " శిష్టకరణములు విశేషాన్నత్యమున విరాజిల్లుచుండిరి. యీ
కళింగ దేశమందేగాక దక్షిణప్రాంతములకేగిన శిష్టకరణములు గూర్చి ఆంధ్రులచరిత్రము
నందినటుల వ్రాయబడెను.

" మైసూరు మండలములో షిమొగ జిల్లాయును, ఉత్తర కన్నడజిల్లాయును
కలసి " అరగ మలెహరాజ్యము " అను పేరున వ్యవహరింపబడినట్లు తెలియుచున్నది
దీనిని బుక్కరాయల సోదరుడగు కుమారభూపతి పరిపాలన సేయుచుండెను గౌడ
బ్రాహ్మణ మంత్రియగు మాధవమంత్రి మొదటనితనికడనే ప్రధానమంత్రిగా నుండెను
యీ మాధవమంత్రి బుక్కరాయుని కాలములో ప్రఖ్యాతిగాంచిన సేనాధిపతులలో
నొక్కడై పేరు గాంచాను. ఇతడు గౌడబ్రాహ్మణుడు ఊతని తండ్రిపేరు చౌడప్ప ఇతని
గోత్రము అంగిరస గోత్రము గురువు కాశిమాస క్రియాశక్త పండితుడని వ్రాయబడి
యున్నది. 13వ శతాబ్ధమునాటి చరిత్ర. ఈ విధముగా శిష్టకరణములు దక్షిణదేశము
నందంతట వ్యాపించి మహోద్యోగములంబడసినను వీరిలో పండితులు, కవులు చాలా
మంది ఉండుటయెగాక శుద్ధవేద స్వరూపులగు శ్రీ డబీరు చక్రపాటి పాఠకుడునున్నగు
వగ్రహారభుక్తులును కుప్పిలి అనంతాచార్యులు వంటి విశిష్టాద్వైతమత పీఠస్థులును లేక
పోలేదు. యిట్టివారి చరిత్రములను వ్రాసిన నొక్కొక్క గ్రంధమే యగును. వేయేల గత
శతాబ్ధమందు (30 సం॥లకు పూర్వము) "గుత్తి "వేద పరీక్షయందు విజయుడై ' సూరి '

బిరుదమును పొందిన "కృష్ణసూరి" వంటి కులపుత్రుల వలన శిష్టకరణముల పూర్వ సాంప్రదాయములు మాసిపోలేదని వెల్లడియగుచున్నది.

## సాంప్రదాయములనందు శిష్టకరణములు :-

శిష్టకరణములు గౌడ సాంప్రదాయములను అనుసరించి సమస్త కర్మలను జరుపుకొనుచున్నారు. వర్తమాన భారతదేశమునందు శిష్టకరణశాఖ గంజాము మండల దక్షిణ ప్రాంతమునందును, విశాఖపురమండలోత్తర ప్రాంతమందును తప్ప మరి ఎచ్చట గూడలేదు. యిప్పుడిప్పుడు ఉద్యోగవశమున దేశమందలి వివిధ ప్రాంతములకు చెందియున్నారు. వీరు రెండు మూడువేల కుటుంబములు కలిగి 25 లేక 30 వేల జన సంఖ్య గలిగియున్నారు. ప్రస్తుతము యీశాఖకు చెందినవారు శిష్టకరణయను నామముతో నీ ప్రాంతమందే తప్ప మరి ఎచ్చట గూడ శిష్టకరణమను నామమున పిలువబడుటలేదు. వీరు తమ వైదికవృత్తికి తిలాంజలిని క్రమక్రమముగా నీ ప్రాంతములందు గణక వృత్తినే విశేషముగ నవలంభించుచుండుటచే వీరి పూర్వనామమగు శిష్టకరణ శబ్దముగూడ సార్ధకమగుటయేగాక తదితర కరణజాతులకంటే ప్రత్యేకత్వమును శ్రేష్టత్వమును సూచించుటకుపయోగించినదై యీ సంఘమునకు మహోపకార మొనగూర్చినదని సంతసింప వలసియున్నది. శిష్టకరణముల గూర్చి దశవిధ బ్రాహ్మణ శాఖావివరమునందిటుల వ్రాయబడియున్నది.

శిష్టక్ రెణో- శిష్టకరణాలు సామవేదులు. వీరికె సామవేద శిష్టులని చెప్పెదరు వీరిది కాత్యాయనీ సూత్రము గౌడ బ్రాహ్మణులు సాధారణముగలేని ప్రాంతముల యందు కొందరు ద్రావిడ పురోహితుల ద్వారా వైదిక కర్మలను నడిపించుకొని యజుర్వేదమును అపస్తంభ సూత్రమును అనుసరించియున్నారు. వీరు "పట్నాయకొ" యను పౌరుష నామమును ముఖ్యముగా గలవారు. "పట్నాయకొ" అనగా విద్యాగురువు. మరియు మహాంతో, పాత్రో పాండితో మొంత్రియను పౌరుషనామములు కలిగియున్నారు. వీరి వృత్తి మంత్రిత్వం, ఉపాధ్యాయత్వము. గంజాము, విశాఖపట్టణ జిల్లాలయందు గ్రామ కరిణీకపు పనులయందుపడి యున్నారు. కొందరు మీసములుంచెదరు. వీరు మొదట బంగాళాదేశమున నుండు (గౌడ బ్రాహ్మణులు) గౌడయను పురము నుండి ఉత్కళదేశము చేరినట్లు చెప్పబడుదురు.

## గృహనామములు – బిరుదములు :-

గౌడ సాంప్రదాయాను సారముగ శిష్టకరణములకు గృహనామములు (ఇంటి పేర్లు) లేవు. తమ కుల సంజ్ఞలగు శర్మ, పాత్ర యను బిరుదములను మాత్రము వినియోగించుకొనుట సర్వసాధారణ సాంప్రదాయమై యున్నది. వీరు ఉత్తర దేశములనుండి ఆంధ్ర ప్రాంతములకు వచ్చి స్థిరవసతులను పొందిన పిమ్మట కొన్ని శతాబ్దములకు తామునూ ఆంధ్రులవలె గృహనామములను వ్రాసికొనదొడంగిరి. యీ గృహనామములు అనేక రీతులనున్నవి అందుకొన్ని:-

1. గ్రామ నామములు :- పాలిఖండాం, మందవకురిటి, కల్లేపల్లి, యారపాటి, బలివాడ ఉర్లాం మొదలగునవి.

2. బిరుద నామములు :- చౌదరి, బెహరా, డబీరు మొదలగునవి.

3. పూర్వుల నామములు :- తమ పూర్వులలో ఎవరైనా సుప్రసిద్ధులుండినచో వారిపేరు గృహనామముగ మార్చుకొనురు. ఉదా: మణిపాత్రుని, కాశీ మహంతి, గోపాలకృష్ణుని మొదలగునవి.

ఉత్తర దేశమునందు బిరుద నామమును వ్యక్తి యొక్క పేరు చివరన వ్రాసికొనుటయు, దక్షిణ దేశమునందు వ్యక్తి యొక్క పేరునకు ముందుగ బిరుదునామమును వ్రాసుకొనుటయు నాచారమై యున్నది. శిష్టకరణులు దక్షిణ ప్రాంతములకు వచ్చిన పిదపనే యింటిపేరులను ఉపయోగింపదొడగిరి. కావున దక్షిణ దేశాచారానుసారంగా తమ బిరుదనామములను వ్యక్తి నామములకు ముందుగా వ్రాసికొనుటచే అవియే కొన్ని కుటుంబములకు ఇంటి పేరులుగా మారినవి.

### బిరుదనామములు వాటికి కారణములు ;

1. పాత్ర 2. చౌదరి 3. డబీరు 4. బెహరా 5. మహంతి
6. పట్నాయక్ మొదలగునవి.

1. పాత్ర ; రాజాస్థానములందు పాత్రాంగమును (అమాత్య పదవిని) నెఱవు వారికి యీ బిరుద మొసంగబడెను.

2. చౌదరి : (చౌ నాలుగు) చతురోపాయ ధురీనుడగుటచే చౌదరియనియు యీ బిరుదము సామాన్యముగ వంగ దేశమునందు ఉపయోగింపబడు చుండును.

3. డబీరు ; మహారాష్ట్ర రాజులవద్ద మంత్రాంగమును నెఱవుచుండ ఈ డబీరు అను బిరుదు లభించెను.

4. బెహరా : (గవర్నరు 'లేక' దేశాధిపతి అనునర్థము కలది) బెహరాయను బిరుదము రాజ్యపాలనకు వినియోగింపబడువారలకే పూర్వమొసంగబడు చుండెడిది. (రాజ్య పరిపాలకుడనగా సామంత రాజు లేక రాజప్రతినిధి అనియిట గ్రహించవలెను) గానీ యిప్పుడీ బిరుదము ఉత్కళ దేశమునందు కొన్ని కులాధిపతులకు యివ్వబడు చున్నది బెహరాయను పదము యొక్క అర్థము కొన్ని శాసనములాధారము చేసుకుని వ్రాయు చున్నారు. " విశాఖపట్టణము జిల్లా చోడవరము తాలాలోచేరిన అర్జునగిరి సర్వగ్రహారము లోనున్న వరాహనారాయణ వైభోగరాయుల కోటలో ముఖ మండపమందు దక్షిణం రెండవ స్థంభము పడమటి పలకమీది శాసనము "

" శ్రీ సాతోదా, బెహరా, మహాపాత్ర, శ్రీముకుంద భూపతి మహారాజు, మహాపాత్రులుం గారు వైభోగరాయలు వారికి సన్నిధి పీఠాభోగము చాయన వుదహరించిన ధర్మశాసనము. (ఆంధ్ర సర్వస్వము) "

పై శాసనమునందు పేర్కొనబడిన రాజబిరుదావళులలో " బెహరాయనెడి " బిరుదవాచకముండుట బట్టి యిద్యది మండలాధిపత్యమును సూచించునదియై యున్నది. (శిష్టకరణ సంఘమునందు గల 'బెహరా' కుటుంబస్తులు మండలాధిపత్యమును వహించిన వారి సంతతికి చెందియున్నారని గమనించగలరు.)

5. మహంతి : మహంతి అనగా గొప్పవాడు అని అర్థము. యీ బిరుదము కూడా రాజ్యాధిపత్యమును గ్రామాధిపత్యమును వహించు వారలకే యొసంగ బడుచుండెను

జాతి, మత బేధములు లేక మండలాధిపత్యమునైన వహించువారికి ఈ బిరుదమొసంగుచుండిరి. యీ బిరుదునామమును వహించిన కుటుంబములు గౌడ బ్రాహ్మణులగు శిష్టకరణములయందేగాక ఉత్కళ బ్రాహ్మణ శాఖలయందును ఆంధ్రబ్రాహ్మణ శాఖలయందును కాయస్థులయందును కలవు. పూర్వపు రాజులు తమ రాజ్యమందు గ్రామకరణీక వృత్తి నవలంభించు వారికి యీ మహంతి బిరుదముల నిచ్చుచుండిరి అని కొన్ని విషయముల వలన తెలియచున్నది. కాని ఇందలి విషయము శిష్టకరణములకు సంబంధించినది కాక పోయినను 1. మహంతి, 2. పట్నాయక్ అను బిరుదములు ఏయే సందర్భములో యిచ్చితిరో తెలుపుటయేగాక కరణ జాతులయందు కూడ 1. మహంతి, 2. పట్నాయక్ అను బిరుదములు పొందిన కుటుంబములు కలవని తెలియచున్నది.

## రాజమహేంద్రవర సర్కారుల యేలుబడిలో :-

"ఇంతకు పూర్వము శ్రీ మన్మహిమఠాకుర వరప్రసాద శ్రీవీరవటకేశ్వర గజపతి దేవు మహారాజులుంగారు కటక సింహాసనస్థులై పృధ్వని యేలుచున్న సమయాన ఆతని సన్నిధానమందు బహుదినములనుండి ఆశ్రయించుకుని యున్నటువంటి బ్రాహ్మణుడైన "నియోగినిశ్చం కులనాయుడు" అనే వానిపైన ఒక నాటికాలమునకు ప్రభువారికి అపరిమితమైన అనుగ్రహము గలిగి ఆతనికి ఏమికావలెనో కోరుకొమ్మని ప్రభువారు శలవివ్వగా యీయన కోరినది. "రాజమహేంద్రవరం సర్కారుకింద స్థలములు యిరవై ఒక్కంటికి మెట్టుస్థల కరణీకములు" ఇప్పించమని ప్రార్ధించగా అలాగుయేవని గజపతిదేవు మహారాజులుంగారు "మహంతి" అనే బిరుదములతోడ శ్రీ నియోగినిశ్చం కులనాయుని సన్మానించి యీతని కోరికను దీర్చెనని తెలిపిరి.

6. పట్నాయక :- "ఆ సమయంలో కాటంపిల్లి వీరయ్య అనే (నియోగుల) చిన్నవాడు ప్రభువు అనుమతం చొప్పున మారుజావాబులు వ్రాసినాడు గనుక ఆ చిన్నవాడిని శిరిశ్చంద్రుడు మెచ్చుకొని 18 జాపతులు స్థలకరణీకానకు నాలుగో సంప్రతి యిచ్చి పట్నాయకం యిచ్చి వీరపతాణేని అన్ని వద్దుయిచ్చినారు.

ఇందు మూలంగా మనకు తెలియునది ఏమనగా గ్రామకరణీకము గలవారికే పట్నాయక బిరుదు మొసంగబడు చుండెననియు, ఆంధ్ర బ్రాహ్మణులయందు గూడ

పట్నాయకులు గలరన్నియును గద్దా! తెలుగు బ్రాహ్మణులలోను ఉపాధ్యాయ వృత్తిగల వారికే పంతులని పూర్వము పిలుచుచుండినను, ఆ యుపాధి గౌరవవాచకము అగుటచేసి నేటి తెలుగు బ్రాహ్మణులనందరినీ పంతుళ్ళని పిలుచుచుండుటవలె శిష్టకరణములలో గ్రామ కరణీక వృత్తిగల వారినే పట్నాయకని పూర్వము పిలుచుచుండినను అయ్యది గౌరవ వాచకముగుటం చేసియును పెక్కురా వృత్తినే అవలంభించుటవలన నేటికీ శిష్టకరణముల నందరినీ పట్నాయకులనియే పిలుచుచున్నారు. తమ కులసంజ్ఞలగు శర్మ, పాత్రయను సంజ్ఞలనుగాక తక్కిన బిరుద వాచకములన్నియును వారాయాకాలముల యందు వహించిన ఉద్యోగముల మూలముననే శిష్టకరణములకు లభించినవనుట యదార్థవిషయ మైయున్నది.

ఆర్యావర్తము నుండి కళింగదేశమునకే తెంచిన ద్విజశాఖలలో శిష్టకరణశాఖయే ప్రప్రధమమున యేతెంచెను. శిష్టకరణములు రాకపూర్వము కళింగదేశము (దక్షిణ కళింగ దేశము) నందు ఘరియే గౌడ ద్విజశాఖలుగాని, ద్రావిడ ద్విజశాఖలుగానీ లేకుండెను శిష్టకరణములు ఈ కళింగ దేశమునకేతెంచిన ప్రాథమిక దినములయందు వీరిలో పెక్కురు వైదిక వృత్తి నవలంభించి యుండిరి. అనేక పర్వదినములయందు వీరు నృపుల వలన నగ్రహారములను ధారాదత్తముగ బడసినట్లు పెక్కు శాసనముల వలన (బొమ్మాళి శాసనములు మొదలగునవి) దెలియవచ్చుచున్నది. కళింగదేశము చిన్నచిన్న రాజ్యములుగా భాగింపబడిన పిదప రాజకీయోద్యోగుల అత్యవసరంబట్టి శిష్టకరణముల యందు క్రమక్రమముగా వైదికవిద్య నశించి యెల్లరును రాజకీయోద్యోగముల యందే విరివిగా బ్రవేశించిరి. అందువలన శిష్టకరణములు 18 రాజ్యములయందు తామే మంత్రి పదవులను వహించుటయును, రెండు మూడు రాజ్యములయందు దామే పరిపాలకులగు టయు దటస్థించెను.

## వీరి మంత్రాంగ స్థానములు

1. విజయనగరం ; శ్రీ పూసపాటి వారి దివాను శ్రీ పక్కి వేంకట నరసయ్య వరకును.
2. మాడుగుల ; శ్రీ మత్స్యవంశ దివాను చంద్రధరమంత్రి లింగయ్య వరకు
3. శృంగారపుకోట ; శ్రీ లేటు ముఖివారి దివాను పొత్నని మంత్రి కృష్ణమహంతి వరకు.

| | |
|---|---|
| 4. అనకాపల్లి ; | శ్రీ లేటు పాయకరావు వారి దివాను శేఖరమంత్రి ఆనంద పాత్రుని వరకు. |
| 5. పాలకొండ ; | శ్రీ చంద్రవారి దివాను యెల్లుమహంతి పరశురామ మహా పాత్రుని వరకు. |
| 6. బొబ్బిలి ; | శ్రీరాజారావు వంశమువారిదివాను పట్నాయకునిరామయ్య పాత్రుని వరకును. |
| 7. సాలూరు ; | శ్రీ పెదబళియారు సింహవారి దివాను పక్కి లక్ష్మీనరసయ్య పాత్రుని వరకును. |
| 8. పాచిపేట ; | తేడ పూసపాటి దక్షిణకవాటము దుగరాజుగారి దివాను తేడ చిట్టయ్య పాత్రుని వరకు. |
| 9. చీపురుపల్లి ; | శ్రీ కుప్పిలి దాలయ్య పాత్రుని వరకును. |
| 10. చెముడు ; | శ్రీ రణసింహవారి దివాను శ్రీ డొంకాడ జయరామ పాత్రుని వరకును. |
| 11. మక్కువ ; | శ్రీ చంద్రశాఖవారి దివాను బోగిలి వెంకయ్య మక్కువ నీలయ్య పాత్రుల వరకును. |
| 12. పార్వతీపురం ; | శ్రీ విశ్వంభర తాటా్రజువారి దివాను పాత్రేరు అప్పయ్య మంత్రి వరకును. |
| 13. సంగమవలస ; | శ్రీ మృత్యుంజనిశం వారి దివాను మక్కువ రామస్వామి వరకు. |
| 14. మేరంగి ; | శ్రీ శత్రుచర్లవారి దివాను శ్రీ బెహరా దాలయ్య పాత్రుని వరకును. |
| 15. కురుపాము ; | శ్రీ వైరిచర్ల మజూముదారు వారి దివాను నడుకూరి రంగ నాయక పాత్రుని వరకు. |
| 16. జయపురం ; | శ్రీ దేవుమహారాజుల వారి దివాను రాధాకృష్ణ గోపీనాధ పాత్రుని వరకును. |
| 17. పర్లాకిమిడి ; | శ్రీ గజపతివారి దివాను శ్రీ రాజమహంతి గోపీనాధ పాత్రుని వరకు. |

మరియు 'గోలుకొండ' సుల్తానులకు ప్రతినిధిగా శ్రీకాకుళం సర్కారునకు కుప్పిలి కూర్మయ్య పాత్రుడు నవాబుగా నియమింపబడి పరిపాలించెను. "సిర్లాంకోట" సంస్థానమునకు శ్రీ పక్కి వెంకటరావు పాత్రుడు జమిందారుగా నుండెను. ఎందరో జాగీరుదారులుగానుండిరి. కావున భోగభాగ్యములకు పుట్టినిల్లగు రాజ్యపరిపాలనము లభించిన పిదప ఛాందస నియమములకు లోనైన వైదికవృత్తి వీరియందంతగా నిలిచినదికాదు యనుటలో ఆశ్చర్యమేమి కలదు. గాని అచ్చటచ్చట యే కొలదిగనో వైదికవృత్తి నాటికిని, నేటికిని నిలచియున్నది.

## "కళింగ దేశము - ఆంధ్ర బ్రాహ్మణ"

కేవలం రాజకీయోద్యోగ వాతావరణమునందు చిక్కినకారణమున శిష్టకరణ శాఖయందు క్రమక్రమంగా వైదిక విద్యాభ్యాసము నశింపజొచ్చినది. తెలుగు బ్రాహ్మణ శాఖయందు ఉద్యోగములకై నియోగింపబడిన నియోగిశాఖలో వైదిక విద్యాప్రచార మెట్లు శూన్యమైనదో, ఆ రీతిగనే శిష్టకరణములకు గూడ సంభవించినది. వైదిక నిష్టయును ఉద్యోగనిష్ఠయును బద్ధవైరము. ఉద్యోగమునందు ఉన్నవారు వైదిక నియమములను పాటించజాలరు. కళింగ దేశమునకు ప్రథమముననేతెంచిన ద్విజులు వీరేయగుటవలన మరియే బ్రాహ్మణశాఖయును ఈ కళింగదేశమునందు లేకపోవుటవలన వీరియందు క్రమక్రమముగా వైదిక విద్యనశించు చుండుటచే దమ వైదిక కర్మలయందు దోడ్పడుటకై తమ పొరుగునున్న ఆంధ్ర బ్రాహ్మణులను (ద్రావిడశాఖను) వీరు రప్పించి తమవైదిక కార్యములను వారివలన చేయింపసాగిరి. "పూర్వము ఈ కళింగ దేశమునందు ఆంధ్ర బ్రాహ్మణులు లేరు. శిష్టకరణముల ప్రోత్సాహ పోషణములు" పై అధారపడియే ద్రవిడ బ్రాహ్మణులు ఈ కళింగదేశమునకు ప్రథమమున నేతెంచిరి. శిష్టకరణములు ఈ వైదిక ద్రవిడులను పోషించుటయేకాక తమ తమ నృపులచే గూడ నగ్రహారాధి బహుమానముల నిప్పించి తమ దేశమునందు ద్రవిడ పురోహితులుండుటకు స్థిరవసతులను గూడ కల్పించిరి జయపురం మహారాజులుంగారగు శ్రీ విశ్వంభరదేవు వారి పట్టాభిషేక సమయమున శ్రీ దొంకాడ గోపినాధుడు 18 అగ్రహారములను ద్రవిడ బ్రాహ్మణులకు యిప్పించి వారికి స్థిరనివాస వసతులను గల్పించెను. బెహరా దాలయ్య పాత్రుడును, పరశురామ మహాపాత్రుడును పెక్కునగ్రహారముల నిప్పించుటయే కాక తాము కూడ యెన్నియో వసతులను గల్పించి తమ తమ సంస్థానములందు ద్రవిడ పురోహితులుండునట్లు గావించి

వంశధార, లాంగుల్యానదీ ప్రాంతములందు అనేక దేవాలయములు నిర్మింపజేసి అందు ద్రవిడ బ్రాహ్మణులను అర్చకులుగా నియమించి పోషణమునకై మాన్యపు భూముల నొసంగిరి. శిష్టకరణములు అశ్వలాయన కాత్యాయన సూత్రము ననుసరించి తమ కర్మ కాండను జరుపుకొనవలసిన విధియైయుండగా వీరు తమ వైదిక వృత్తికి తిలాంజలులిడి యుండుటచే ద్రావిడ పురోహితులపై నాధారపడి తమ కర్మలను యజుర్వేదాపస్తంభ సూత్రము ననుసరించి జరిపించుచున్నారు. అయినను యిచట మరియొక వింత సంభవించినది. ద్రవిడ పురోహితులు శాకాభక్షకులును గౌడ ద్విజులగు శిష్టకరణములు మాంస భక్షకులునై యుండుట వలన శిష్టకరణ గృహములందు ద్రావిడ పురోహితులచే యథా విధిగా పూర్వాచార కర్మలన్నియు జరుపబడుచున్నను, ఉభయ సంఘములకును పంక్తి భోజనము మాత్రము కుదరలేదు. ఇందులకు కారణము శిష్టకరణములు మాంస భక్షకులగుటయే. అందువలన శిష్టకరణములు "ఆమశ్రాద్ధము" చేయవలసివచ్చుట మున్నగు ననర్థములకు కారణమైనది. "ఎచ్చటనో ఎవ్వరో కొందరు మాత్రము స్వీయపౌరోహిత్యంబున అన్నశ్రాద్ధము చేయుచున్నారు" ద్విజులామశ్రాద్ధ మొనర్చుట యాపద్ధర్మమను స్మృతివచనములిందులకు వర్తించుచున్నను, సర్వదా ఆమశ్రాద్ధ మొనర్చుట కర్మలోపమే యగుచున్నది. కావున శిష్టులు స్వీయ పౌరోహిత్యమును పునరుద్ధారణ మొనర్చుకొనుటయే లెస్సయని పెక్కురా నీతిననుసరించుచున్నారు. శిష్టకరణములు మాంసభక్షకులైనను ద్రవిడ పురోహితులు సరియగు ద్విజకర్మ (వైదిక కర్మ)నే చేయుచుండిరి. పెక్కురు తెలుగు బ్రాహ్మణులగు కవులు శిష్టకరణములకంకితముగనిడి కొన్ని కావ్యములను గూడ రచించి యున్నారు.

కం॥ పరికింపగ భూమిసుర
వరులందు భవద్వితరణ వైభవ మరు
త్తరు వని విని కృతి గూర్చితి
గురు ధీమా తేడ వంశగోపననామా!

అను మకుటముగల యొక శతకమును నేమాన సుబ్బారాయకవి (ఆంధ్ర బ్రాహ్మణుడు) శిష్టకరణ కులీనుడగు తేడ గోపినాథుని కంకితముగనిడి రచియించెను. ఈ విధముగా పెక్కురు తెలుగు బ్రాహ్మణులగు కవీశ్వరులు శిష్టకరణ మహాపురుషులకంకితముగనిడి పెక్కుకావ్యములు రచించియున్నారు. గౌడ ద్విజశాఖయగు నీ శిష్టకరణములను ద్రావిడ

ద్విజశాఖయగు నాంధ్రబ్రాహ్మణులును పరస్పర భ్రాతృ భావమున నీ రెండు జిల్లాల యందు మెలంగుచు నన్యోన్యవిశ్వాసంబులతో విరాజిల్లుచున్నారు.

## వివాదము

ఒకసారి విశాఖపట్టణము జిల్లా మాడుగుల ప్రాంతమునందొక వింతసంఘటిల్లెను శాఖా బక్షకులే బ్రాహ్మణులను నమ్మకము విశేషము ప్రబలముగ నున్న దక్షిణ దేశమునందు నివశించు యౌత్తరీయులగు ద్విజులలో శిష్టకరణములే ప్రధానులై యున్నారు. శిష్టకరణములు మత్స్యమాంస భక్షకులగుటచే గొందరు ద్రావిడ బ్రాహ్మణులు స్వజాతీయులగు (స్వవర్గీయులగు) పురోహితులను బిలిచి, శిష్టకరణములు శూద్రులనియు, అందువలన వారి గృహములందు " వేదోక్త " కర్మలను జరిపింపరాదనియు, లోలోన దురుపదేశములను గావించిరి. అందువలన గౌడ బ్రాహ్మణులకును, ద్రావిడ బ్రాహ్మణులకును మాడుగుల సంస్థానాధీశులును మహావిద్వాంసులగు శ్రీ కృష్ణభూపతి గారి సమక్షమున గొప్పవివాద సమావేశము జరిగెను. ఈ సంశయమును నిర్ధారించుకొనుటకు బెక్కురాంధ్ర బ్రాహ్మణ పండితులును శాస్త్ర చర్చలను సలుపుటకు బెక్కురు శిష్టకరణ పండితులును వివిధ ప్రదేశములనుండి యేతెంచి సమావేశమైరి. చర్చానంతరం 'ద్రావిడ పండితులెల్లరును నేకముగా' మత్స్యమాంస భుక్తము బ్రాహ్మణ సంఘమునకు సనాతనాచారమనియును శిష్టకరణముల చరిత్రను బట్టియు, ఆచారములను బట్టియు, శాస్త్రప్రమాణములను బట్టియు చూడ వీరు ఔత్తరీయులగు గౌడద్విజశాఖకు చెందినవారనియు బ్రకటించి వేదోక్త కర్మలనాచరింపక నష్టపెట్టినందులకు దమ పశ్చాత్తాపమును వెలిబుచ్చిరి. అక్కటా! శిష్టకరణములయాచార పరంపరనైనజూడక శాస్త్రాధారములనైన గమనింపక మత్స్యమాంసభక్షణ మున్నంతమాత్రమున శిష్టకరణములు బ్రాహ్మణేతరులని పొరబడుట యెంతటి సంకుచితబుద్ధి ఉత్తరదేశమునందున్న సమస్త బ్రాహ్మణ శాఖలును నేటికి గూడ మత్స్యభక్షణము విసర్జింపలేదే! అంతమాత్రమున వారెల్లరును శూద్రులని వాదింపవెల్లునా! మరియొకసారి గూడ నిట్టిసంఘటనే సంభవించినది.

బ్రాహ్మణుడే గ్రామకరణమై యుండవలెననుట నాటి శాసన సాంప్రదాయమైయుండెను. ఈ సాంప్రదాయము ననుసరించియే శిష్టకరణములు వంశ పారంపర్యముగా గ్రామకరణీక వృత్తులనవలంబించి రాజసన్మానములనందు చుండిరి. ఒకసారి

యెవ్వరి యొక్క ప్రోత్సాహముననో శ్రీ విజయనగర సంస్థానామాత్యులగు సీతారామ రాజుగారు "శిష్టకరణములు మత్స్యమాంస భక్షకులనియు అమరకాదుసు నిర్వచించిన కరణములు వీరే యనియు" దుర్భ్రమచెంది బ్రాహ్మణేతరుడు గ్రామ కరణమైయుండ రాదను రాజశాసనమును అనుసరించి శిష్టకరణములు పారంపర్యముగా ననుభవించుచున్న కరణీకత్వముల నూడబెరికి ద్రావిడ బ్రాహ్మణుల పరము సేయుటకు సంకల్పించిరట అందువలన పెద్ద ఆందోళన చెలరేగి యీ సంగతి శ్రీ మహారాజులుంగారి వరకు పోగా మహారాజుగారు సిద్ధపండిత సభను గావించిరి. ఆ మహాసభయందు శిష్టకరణముల బ్రాహ్మణత్వము ఋజువైన పిమ్మట శిష్టకరణములే యదావిధిగా గ్రామ కరణీకములను సేయ మొదలిడిరి. పాపము అసూయపరులగు కొందరు మహానుభావులు కల్పించిన కుతంత్రములవలన నెంతటి కష్టమును సంభవించునో గదా!

## "మాతృభాష"

శిష్టకరణము మొదట గౌఢదేశ నివాసులనియు తదనంతరం కొంతకాల ముత్కళ రాజ్యముల యందుండి నేడు ఆంధ్రదేశమున నివశించు చున్నారనియు మనం తెలుసు కొనియున్నాము. గౌడోత్కళములు కలిపియే యుండుటవలన గౌఢ భాషకూడ ఉత్కళమే అయియున్నది. కాని గౌడోత్కళ భాషయందుయించుక వంగభాష మిశ్రమైయుండుటకు కారణము. గౌడ దేశమునకుత్తరపు పొలిమేర వంగదేశమగుటయే శిస్టకరణములీ మూడు రాజ్యములందు గూడ నివశించి యుండుటచే పారంపర్యముగ వచ్చుచున్న వీరి మాతృ భాషయగు నుత్కళమునందు వంగాంధ్రభాషా పదములు కొన్ని మిశ్రమైయున్నవి. నేటి దేశభాషలయందు ఆంగ్లేయభాషా పదములు ఎట్లు కొన్ని మిశ్రముమై వాడబడుచున్నవో ఆ విధముగనే శిస్టకరణముల మాతృభాష యందు వారు నూతనముగ బరిపాలించుచుండు నాయాదేశముల యొక్క రాజభాషలు మిశ్రమమైనవి. శిస్టకరణ పూర్వపురుషులు పెక్కురు సంస్కృతోత్కళ వంగభాషయందనేక గ్రంధములను రచియించి భాషా సేవచేసి కీర్తి గాంచియున్నారు. పెక్కురాంధ్ర నృపాస్థానములందు గూడ విద్వత్కవులై గణకెక్కి నటుల చరిత్ర వాక్రుచ్చుచున్నది.

అస్టభాషా కవితా సామ్రాజ్యాభిషిక్తుడును, డిండిమకవి సార్వభౌమ బిరుదాంకి తుడును. శ్రీకంఠాగమశిఖండన మండపమణియై ప్రపథమమున విజయడిండిమమున

ఆర్జించిన డిండిమ ప్రభుని దౌహిత్రుడును, సభాపతి భట్టారకాచార్య భాగినేయుడును సరస్వతీ ప్రసాదలబ్ధ కవితాసనాథుండు యోగానంద ప్రహసనకర్తయునగు అరుణగిరి నాథుడను మహావిద్వాంసుడొకడు దేవరాయ మహారాయలవారి అస్థానమలంకరించి యెట్టి పండితులను, యెట్టికవులను సరకు గొనక (లక్ష్యపెట్టక) విజృంభించి అనేక పండితుల నోడించెను. ఇతడు గౌడ బ్రాహ్మణుడు.

## "ఆంధ్రుల చరిత్ర" లో శిష్టకరణములు

శిష్టకరణ సంఘమునందు జనించిన మహాపురుషుల యొక్క చరిత్రము లెన్నియో మాటువడి యున్నవి.

క్రీ॥శ॥ 6వ శతాబ్దమ్మున జనించినవాడును నాస్తికమత విచ్ఛేదకుడై వైదిక మతోద్ధారణ మొనర్చిన కుమారిలభట్టు గౌడబ్రాహ్మణుడగుటయే గాక గంజాం మండల వాస్తవ్యుడై యున్నాడు. ఇతడు శంకరాచార్యుల కంటె పూర్వుడు. భారత దేశమున నేటికిని వైదిక మతము నిలచియుండుటకు గారణమీ మహాత్ముడు పెట్టిన భిక్షయే.

మరియు రఘువంశ కుమారసంభవాది కావ్యరత్నములను శాకుంతలాది నాటకములను రచించి కీర్తిగాన్న కాళిదాసు కూడ గౌడ బ్రాహ్మణుడై యున్నాడు. శిష్టకరణ సంఘమునందిట్టి మహానుభావులెందరో జనించి దేశభాషా సేవలనొనర్చి యశంబు గాంచిరి వీరేమే దేశములం బ్రవేశించిన నాయా దేశభాషలను లెస్సగ నవలీలగ నభ్యసించి యందు పారమగు సాహిత్య సంపదను బడసి పండితులై, కవులై పెక్కు గ్రంథములను రచియించు చుండిరి. వీరాంధ్రదేశమునందు బ్రవేశించిన పిదప నాంధ్రభాషయందుగూడ త్వరితముగ బ్రావీణ్యము నొంది పెక్కు కావ్యములను రచించి ఆంధ్రభాషా సేవచేసి యున్నారు. బెహరా రామకృష్ణకవి, డబీరు కృష్ణసూరి, తట్టికోట బలరామకవి, పక్కి వెంకట నరసయ్యకవి, కళ్లేపల్లి కవులు, కుప్పిలి పండితులు మున్నగు శిష్టకరణ కవులు ఆంధ్రభాషకు గావించిన సేవ వేయినోళ్ల నుగ్గడింప దగియున్నది. ఆధునిక శిష్టకరణ కవి కుమారులు గూడ తమ కవితా హారములచే నాంధ్రభాషా మాతృకంఠము నలంకరించి పూజించు చున్నారు. శిష్టకరణ కవులాంధ్రభాష కొనరించిన సేవ నిరూపమానమైనవి శ్రీమాన్ డా॥ నారాయణమూర్తి శర్మగారు రచించిన శిష్టకరణాంధ్ర కవులు చరిత్రను గమనించిన నీ అంశము సుబోధకమగును.

## మతములు

శిష్టకరణ సంఘమునందు మహారాష్ట్ర దేశము నుండి యేతెంచిన దబీరులు మాత్రము శ్రీ జగద్గురు శంకరాచార్యుల వారి పీఠమునకు చెందిన శిష్యులై యున్నారు. ఇబ్బరాము నందుగల దబీరు లెల్లరును ద్వైతమతస్థులు. శ్రీ శంకరాచార్యులవారు భిక్షలు సలుపునపుడు, శిష్టకరణ గృహములందే పీఠములు వేసి భిక్షలు సలుపుదురు.

గౌడ బ్రాహ్మణులు మాత్రమున్ను శ్రీచైతన్య హృషీకేశ గోస్వామివారి పీఠమునకు చెందిన శిష్యులై యుండిరి. గాని శ్రీ దక్షిణ ప్రాంతమునకేతెంచిన పిదప గంజాం విశాఖ మండలములందు జెలరేగిన శ్రీరామానుజమత విజృంభణ సమయమందు విశిష్టాద్వైత మత సాంప్రదాయముల కలవడిరి. గాని వారణాసి, పర్లాకిమిడి నివాసులగు శిష్టులు మాత్రమిప్పటికిని చైతన్యస్వామివారి మత సాంప్రదాయమునకు జెందినవారై యున్నారు.

శిష్టకరణ కులీనులగు శ్రీ కుప్పిలి అనంతాచార్యులవారు తామొక పీఠస్థులై యుండి గంజాం విశాఖ మండలములందు పెక్కువేల శిష్యులకు గలిగియుండిరి. వీరు తమ శిష్యులను సమాశ్రయణ మొసంగుచు నష్టాక్షరీ మంత్రోపదేశము మున్నగునవి గావించుచు విశిష్టాద్వైత మతమును ప్రబలము సేయుటయేగాక గొప్ప గొప్ప మహాత్మ్యములను గూడ చూపియుండిరి.

## శిష్టకరణముల ప్రధాన వృత్తి

శిష్టకరణములు సారస్వత జీవనులు. నానావిధ కళల నభ్యసించి భారతీ ప్రసన్నులై యేతన్మూలమున సకల సౌభాగ్యములను బడసియుండిరి. వైదికవిద్యా ప్రపూర్ణులై యగ్రహారాది సన్మానములనందిన వారు కొందరు. కావ్యనిర్మాతలై కవితా ప్రపంచమున నగ్రతాంబూలమందిన వారు పెక్కురు మరియు వీరికుపాధ్యాయ వృత్తియును గణక వృత్తియును ముఖ్యవిద్యలుగ వచ్చియున్నవి. శిష్టకరణములు నివసించుచున్న యీ రెండు జిల్లాలయందలి సమస్త జాతుల వారును శిష్టకరణముల యొద్దనే ప్రారంభవిద్యను బడసి యున్నారు. నేటికి నటులనే జరుగుచున్నది. తదితర కులములకు చెందిన యుపాధ్యాయుల యొద్ద తమ బాలురను జదివించుటకంటె శిష్టకరణోపాధ్యాయుల

యొద్ద విద్యలు నేర్పించుటకే ప్రజలనురాగము చూపుచుందురు. విద్యాబోధన మన శిష్టకరణముల పాలిటిసొమ్మేయని ప్రజల నమ్మకము. జాతిమత విచక్షణ లేక యెల్లరకును విద్యలు నేర్పుచు ఈ రెండు జిల్లాలలోను తదితరాంధ్ర మండలముల కెంతమాత్రమును తీసిపోవనంతటికి విద్యాభివృద్ధిని గల్పించి పురోభివృద్ధికి తెచ్చినవారు శిష్టకరణములేయనుట గర్వోక్తి కానేరదు. ఈ విధముగ వీరు దేశసేవ సేయుచుండియే గాక ఆంధ్రభాషా ప్రచారమున కెంతయో కృషిసల్పి భాషాసేవ చేసియున్నారు. లేఖకవృత్తి కూడ వీరికి ప్రధాన విద్య యగుటచే లేఖినీ నైపుణ్యమునందు వీరికి మించిన చేయిగల జాతి వేరొకటి లేకుండెను. ముత్యాల సరులంబోలిన యక్షర సరణింగా బ్రదర్శించి యెల్లరను ముగ్ధులనుగా నొనర్పగల మహాశక్తి వీరిలేఖిని యందుండెను. రామాయణ, భారత, భాగవతాది కావ్యముల నొక్కొక్క కుటుంబము వారొక్కొక్క గ్రంథము నొక్క దినముననే వ్రాసి యిచ్చుచుండెడివారు. క్రిమి కీటకాదుల పాలబడి జీర్ణింపనున్న యుద్గ్రంథముల నెన్నింటినో వీరు మరల తాళ సంపుటములపై వ్రాసి పునర్జీవింప జేసి యున్నారు. ఒక్కొక్క శిష్టకరణ గృహమొక్కొక్క పుస్తక భాండాగారమై యుండెడిది. తాము కవీశ్వరులై సద్గ్రంథముల రచించియుండుటయే గాక తదితర కవీశ్వరులు రచించిన గ్రంథముల నెన్నింటినో పునర్జీవింపజేసి వీరాంధ్రభాషా యోషను పోషించిరి. ప్రతి గ్రామమునకును వీరే, మిరాసీ దారులై గణకోద్యోగమును నిర్వహింపుచుండిరి. శిష్టకరణమే గ్రామకరణమై యుండెను.

శిష్టకరణ సంఘమందలి కొన్ని సనాతనాచారముల నిచట నుదహరించుచున్నాను అవి పూర్వ సాంప్రదాయముల ననుసరించినవి. సంఘసంస్కరణ యుగమగు నీకాలము నందలి పెక్కురకవి రుచింపక పోవచ్చును. అంతమాత్రమున వానిని స్మరింపకుండ నుండ జాలము. ఆయాచారము లిప్పటి వరకు ననుష్ఠింపబడు చున్నవి.

## ఘోషా పద్ధతి

సీ॥ పరదాలపాల్ శిష్టకరణాల సొమ్ము" .... ....

అదిదము సూరకవి శిష్టకరణముల సొమ్ము పరదా గుడ్డలకే వ్యయమగు చుండునని నిందాపూర్వకముగా వర్ణించి యున్నాడు. సూరకవి విశాఖ మండల వాస్తవ్యుడగుటచే శిష్టకరణ సంఘాచారములను సక్రమముగ నెఱింగి యుండెను. తనకు డబ్బివ్వనంత

మాత్రమున శిష్టకరణముల సొమ్మంతయు పరదా గుడ్డలకే వ్యయమగునని నిందించుట అంతగా న్యాయము కాకపోయినను నిశ్చితిని వర్ణించినాము. ద్రావిడ బ్రాహ్మణుల కష్టాదశాగ్రహారముల నిప్పించిన గోపీనాథ పాఠకుడు మున్నగు శిష్టకరణ మంత్రులు మునెందరో సప్త సంతానములంబడసి మహాదాతలని వన్నెకెక్కియుండ సూరకని పుణ్యవశమున యేమైయు కొరత కలుగదు శిష్టకరణములు కవులు, పండితులు, ధనవంతులు కవీశ్వరుని కవీశ్వరుడు మెచ్చుకొనుటయు పండితుని పండితుడు మెచ్చుకొనుటయు సామాన్యముగ నరుదు. అట్లు మెచ్చుకొనిన స్వీయాధిక్యత లోపించునని కొందరి యుద్దేశము. అన్య జాతీయులగు నాతానాత కవిని విద్యావంతులగు శిష్టకరణములెవరో బహుమానింపక పోవచ్చును. ఆ కథ యటులుండగా వంగవిహార దేశవాసులగుటచే నీ కులమందు ఘోషపద్ధతి మిక్కటముగ పాటించబడు చుండెను. ప్రతి సాధ్వీమణియు సోదరుని కంటబడనంతటి ఘోషాపద్ధతిని మెలగుచుండిరి. అంతఃపుర వాసినులగు సతీ మణుల ఘోషాపద్ధతిని సంరక్షించుటకు పరదా గుడ్డల నుపయోగించుట సనాతనాచారము అందువలననే ఘోషాపద్ధతికి పరదా పద్ధతియను మరియొక పేరు. పరదాయను పదము యొక్క తెలుగు పైకల్పికము పరదా. ఈ పరదాపద్ధతి మహమ్మదీయ పరిపాలనము నందు ప్రారంభమయ్యెనని కొందరు చరిత్రకారులు తలంచుచున్నారు. గాని పౌరాణిక కాలము (లేక) అంతకు పూర్వము నుండియు నీ పద్ధతి భారతదేశమంద నుసరింపబడు చున్నటుల పెక్కు దృష్టాంతములు కలవు. ఘోషాపద్ధతి అవసరమా అవసరమాయను వితర్కమును విడచినచో యీ పద్ధతి ఔత్తరీయులగు శిష్టకరణాది జాతులయందు నిర్భంధముగా ననుసరింప బడదగిన సనాతనాచారమని తెలుచున్నది. దాక్షిణాత్యులయందీ పద్ధతి యెన్నడును లేదుగాని మహమ్మదీయుల కాలము నాటి నుండియు తెలగ, వెలమ మున్నగు శూరజాతుల యందనుష్ఠింపబడు చున్నది. ఔత్తరీయులందు మాత్రము సనాతనము నుండియు నేటివరకు విధిగా ననుసరింప బడుచున్నది.

## వైవాహిక పరిషత్తు

" వరునికుల విద్యాశీలముల బరిశీలించి సాలంకృత కన్యాదాన మొనర్చుటార్య సాంప్రదాయము. ఔత్తరీయులలో పెక్కు జాతులయందీ యాచార మిప్పుడును గలదు కన్యాశుల్క వరశుల్కములకు బుట్టినిల్లు దక్షిణదేశము " దాక్షిణాత్యులలో బ్రాహ్మణ వైశ్యజాతుల యందీ శుల్కముల బాధ పెక్కు పేదకుటుంబములను నాశన మొనర్చ

చున్నది. పేదవారలగు పెక్కు పురుషులు ధనమిచ్చి కన్యను కొనలేక ఆజన్మాంతము బ్రహ్మచర్య వ్రతమవలంభించుచు చున్నారు. హూ విద్యార్థికులగు పురుషులు అమ్మ బడుచున్నారు. ఔత్తరీయుల యందిట్టి బాధలేదు. "ఔత్తరీయులగు శిష్టకరణశాఖయగు కన్యావిక్రయ వరవిక్రియము లెన్నడును లేవు." దాక్షిణాత్య సహవాసమువలన నాయాచారమునలవడి యుండునేమోగాని ప్రస్తుతము ధనహీనమగు నీతులవంటి యాచారము పొడసూపుటకైన అవకాశము లేదు. లేని దురాచారమును తెచ్చి పెట్టుకొను దుఃఖమెట్టిదో సనాతనము నుండియుగల సదాచారమును బోగొట్టుకొను దుఃఖమట్టిదే కన్య యొక్క కుల గోత్ర విద్యాశీలముల బరిశీలించియు వైవాహిక సంబంధమును స్థిరపరచుట శిష్టకరణముల ముఖ్యవిధి. కన్యాశుల్క వరశుల్కముల ప్రశక్తియే లేకపోయినను తుదకు కన్యకలం కారములను కోరుట కూడా ఈ శాఖయందు దూష్యమై యుండును వైవాహిక సందర్భమున ప్రథమమున వరుని విద్యాపరీక్ష తప్పనిసరిగా జరుగుచుండెడిది. అది యొక విద్యాపరిషత్తు. ఈ పరిషత్తునకు స్వజాతీయులగు విద్యార్థికు లాహ్వానింప బడుచుండిరి అందరి సమక్షమునకు కల్యాణ మండపమున వరుని విద్యాపరీక్ష జరిగెడిది. సంగీత సాహిత్యాది సమస్తాంగములలో సరస్వతీదేవి ప్రత్యక్షమగు చుండెను. ఆ పరీక్షయందు దస్తూరీ పరీక్ష ప్రధానాంగము. పరీక్షానంతరము వరుని అత్తవారు గంటలు, తాటియాకుల పుస్తకము మున్నగు లేఖ కోపకరణముల నొసంగి బహూకరించెడివారు. అదియే వరుని కొసంగు కట్నము. అందువలననియే

ఆ॥ వె॥ వ్రాలు వ్రాయమన్న। వ్రాయకుండగరాదు
వ్రాలు మున్నె బ్రహ్మ। వ్రాసినాడు
వ్రాలు జూచి మీరు। వనిత మాకిచ్చుట
వ్రాలు పూర్వజన్మ। వ్రాతఫలము

అను పద్యమును మనవారలిపుడు కూడ విలాసంగా జదువుచుందురు. మరికొన్ని యాచారముల గురించి వేదనారాయణ కథాసుధారసమను గ్రంథపేటిక యందిట్లు కలుగును.

వీరు (శిష్టకరణములు) దానగ్రహణ, యాచాన భారవహన, భాగవతవటనాది నీచ కర్మలను బరిత్యజించి, ("ద్విజ సాంప్రదాయం లేదని తెలియుచున్నది.")

కం॥ లిపిన గణిత గణితంబున। విపుల జ్యోతిషమునందు
పెద్దయగుచునుం।ట పుడమి శిష్టకరణముల
కెపుడీ విధర్మములద గద। కృత్యము సేయన్

కం॥ నాటకములాడుట యుద్రన। కూటికి లేదన్నచు
నూరి కూలి కమగుటల్। సాటించి చేయ్యర్థగవి వి
గాటంబగు లేమినైన। కరణంబు లటన్

ఈ వేదనారాయణ కథాసుధా రసగ్రంథము 1891వ సం॥రమున ప్రచురమై యుండెను.

## వివిధ గ్రామ నివాసములు - హోద్దాలు

గంజాం విశాఖ మండలమందించుమించెల్లగ్రామములందును శిష్టకరణ కుటుంబములు కలవు, బడిపంతులుగనో, గ్రామకరణముగనో శిష్టకరణము లేని యూరులేదు కాని విశేషముగా రాజకీయోద్యోగములందీ గడపవలసిన వారగుటచే రాజులు నివశించుచుండు రాజధాని ప్రదేశములయందే శిష్టకరణ కుటుంబము లెక్కువ గావ వచ్చుచున్నవి జలుమూరు, బొమ్మాళి, పాలకొండ మున్నగు రాజధానీ పట్టణములలో నొక్కొక్క పట్టణమందై దేసివందల కుటుంబములకంటె యెక్కువ నుండినవి. ఇట్టి పట్టణములే శిష్టకరణములకు కేంద్ర ప్రదేశములై యున్నవి. ఈ ప్రదేశములు చరిత్ర ప్రసిద్ధి నొందియుండుటచే వానిని గురించి యించుకయైనను దెలుపుట యప్రస్తుతము కానేరదు.

### "కోట బొమ్మాళి"

(మద్రాసు నుండి ఓరియంటల్ లైబ్రరీలో లభించిన చరిత్ర)

మల్లయ్య వ్రాసిన గంజాం రిపోర్ట్‌లోని ముఖ్య విషయములు పట్టుపురం తాలూకా అధిపతియైన వీరభద్ర బొడ్డొజనాథ సపాదు జాకూరుకోటలో యుండి అధికారం చేస్తూ ఒకానొకదినమందున పట్టుపురమునకు తూర్పు పార్శ్వమందు మూడు ఘడియల దూరమున తెనుగు మాటను వనమాళి అనిన్నీ, ఓఢ్రభాషను బొనమాళి అనిన్నీ పేరు

కలిగినటువంటి అడవికి సైన్యయుక్తంగా వేటకువచ్చి అడవి పందులు మొదలైన మృగములమీదను కుక్కలు వదిలి వేటలాడిన సమయములో కుక్కను కుందేలు జతకలినందున ఆ స్థలం పోతుగడ్డని శాశ్వతంగా ఆ స్థలమునిన్ని విచారించి అడవిని ఛేదించి గ్రామం కట్టించి కోట పెట్టించి మధ్య రాజగృహము కట్టించుకొని మంత్రి సామంత పరివార సమేతముగా పురప్రవేశం చేసి వటపురం ఖాళీ చేసివారు.

ఈ స్థలం పూర్వం అడవిగా నున్నప్పుడు ఓఢ్రభాషను బొనమాళి అని అంటూ యుందురు. గనుక తదనంతరం పట్నం అయిన తరువాతను అదే నామధేయములు బొనమాళి అనే మాట 4 అఖాను అయి బొమ్మాళి అనే నామధేయము వహించినది.

సదరహి వీరభద్ర బొడొజనా చేసే వ్యవహారమునకు ఏమిత సద్ధిఫణం చెయ్యడానుకు ఓడిశా నుంచి లోపయిన పురుషోత్తమ గజపతివారు దక్షిణ దేశము వారు వెల్లేటప్పుడు కూడ రాబడ్డ కరణాలలో అయిదు యిళ్ల వారిని నిర్ణయించినారు.

ఉపేంద్ర పట్నాయకుని మజుందారు హోదా నాగేశ్వర పాత్రుడికి దివాన్ గారి హోదా మణిపాత్రునుకి దేశంలో అంచనాలు విచారించే హోదా, బుధచేదరికి సరదారు (సేనాధ్యక్షుడు) హోదా, సదాశివునికి గంతాయెత్తు అనగా ఖజానాజీ.

యీ ప్రకారం హోదాలు నిర్ణయించి యే యే హోదాలు చొప్పున పనులు జరిగిస్తూ యిచ్చిన గ్రామాదులు మొఖాసా.

(1) కస్తూరిపాడు (2) కొల్లగోనెవలస (3) మాకివలస (4) నరసాపురం (5) గోవిందపురం (6) చీపుర్లపాడు (7) నర్సీపల్లి (8) కొత్తపేట (9) తోటండ (10) కాపుగేనెవలస (11) వొడ్డిబాడు (12) అమ్మచక్రం (13) చిట్టివలస (14) కొండ కొత్తపేట (15) కన్నెయ్యవలస యీ ప్రకారం గ్రామాదులు మొఖాసాలు యిప్పించి కసబాలో (కోటబొమ్మాళి) సదాశివుని శివాయ, తతిమ్మా వలుగురిని మెట్టుపల్లాలు 105 గరిశలు భూమి యినాం యిచ్చినారని

1) ఆ కాలంలో మైళ్లకొలత లేదు
2) తకిలి = తాకి
3) వీరభూమి
4) అఛాను = మార్పు
5) ముసద్దీ వృత్తి
6) ఒరిస్సా

(పురుషోత్తమ గజపతి దక్షిణ దిగ్విజయము చేసి యేలెంచుచున్నప్పుడు గజపతియే శిష్టకరణములకీ జాగీరుల నొసంగెనని కొందరు చరిత్రకారుల అభిప్రాయములను దెలిపి యున్నారు గాని అది యింకను పరిశీలింపబడ వలయును)

బొమ్మాళి యనునదియే కోటబొమ్మాళిగా మారినది. ఇచట మంటికోట కలదు. నేటికిని దాని చిహ్నములు మనకు గన్పించును.

## జ లు మూ రు

జలుమూరును గూర్చి చరిత్రమిటుల వ్రాక్కుచ్చుచున్నది.

"*Jalmur-18 Miles north west Chicacole an old mud fort. It is Said by local traditions to have been formerly a residenceof Orissa rajas. Nearly half of the present population are coriya Brahmans, Said to have come to the village with their Rehifs*"

"జలుమూరు శ్రీకాకుళమునకు 18 మైళ్ల దూరంలో వాయువ్యదిక్కున గలదు అది పురాతనమగు. మంటికోట అది ఒరిస్సా రాజులకొక ప్రధానస్థానముగ ఉన్నట్లు స్థానీయ నివర్శనములు కలవు. ప్రస్తుతము ఆ గ్రామము నందలి సగము సంఖ్య ఉత్కళ బ్రాహ్మణులై యున్నారు. వీరు తమ రాజులతో యిచ్చటికి రాబడినవారని చెప్పుచున్నారు.

గంజాం జిల్లా అంటిక్విటీసు సంపుటము 1 ఆగస్టున 1882లో గవర్నమెంటు వారు ప్రచురించినది.

శిష్టకరణములు తప్ప మరియే ఉత్కళ బ్రాహ్మణశాఖలును నాటికి నేటికి కూడా జలుమూరునందు లేవు. కావున జలుమూరునందున్న వందల సంఖ్యగల డబీరు కుటుంబములే యీ బ్రాహ్మణులై ఉన్నారు. ఇది రాజధాని పురమగుటచే పెక్కువందల కుటుంబములిచ్చట నివశించుట తటస్థించెను. ఈ కుటుంబస్థులందరును ప్రధాన రాజకీయోద్యోగ పదవులందుండి జాగీరులను బడసియుండిరి.

## పాలకొండ

పాలకొండ కూడ రాజధానీ నగరము. ఈ సంస్థానము నందెల్లుసుహన్తి వారు వంశ పారంపర్యముగ పాత్రాంగముగ నేలుచుండిరి. సంస్థానమందలి యుద్యోగ పదవులన్నిటి యందును శిష్టకరణములే నియమింపబడియుండి పెక్కు జాగీరులనుబడసిరి ఎల్లుమహంతి పరశురామపాత్రులు సిరిపురఖండమునకు సామంతరాజుగ నుండెడివారు (ఎల్లుమహంతి వారి కుటుంబ చరిత్రమునందు పాలకొండ వృత్తాంతము సమగ్రముగ గాననగును.) ఈ పాలకొండ పిదవ యాంగ్లేయ పరిపాలనకు దశమైనది.

## వమరవెల్లి

కళింగపట్టణము నవాబుల పరిపాలనమునందు నున్నప్పుడు రాజకీయోద్యోగముల నిమిత్తము శిష్టకరణములీ ప్రాంతమునకు రావలసివచ్చెను. వమరవెల్లియందు తురక నవాబుల మందికోట యుండెను. అది శిథిలమై యిప్పుడు కొందర గుడ్డెలకు మెట్టుభూమిగా మారినది. ఆ స్థలమును త్రవ్వుచుండిన నేటికిని హుక్కాగొట్టములు, పింగాణీ గిన్నెలు నాణెములు లభించుచుండెను. నవాబుల పరిపాలనయందీ వమరవెల్లి రాజధాని నగరమగుటచే యిచ్చట శిష్టకరణములు కొన్నివందల కుటుంబముల వారుండెడివారు. వీరు ప్రధానోద్యోగముల యందుండి జాగీరులనుబడసిరి.

## కుప్పిలి

ఈ గ్రామము దేవకుప్పిలియను ప్రసిద్ధినిబడసెను. ఈ గ్రామమందలి శిష్టకరణములెల్లరు ఉభయ భాషలయందు ఆరితేరిన విద్వాంసులై యుండిరి. శిష్టకరణ పండితులెల్లరును పరిషత్తులుగ ఏర్పడియుండిరి. ప్రతి శిష్టకరణ గృహమొక పుస్తక భాండారమై

యుండెను. కవులై తాము కావ్యరత్నములను రచించుటయేగాక సమస్త గ్రంథములను తాళపత్రప్రతులపై వ్రాయుచుండిరి ఆ కాలమందచ్చుపుస్తకములులేవు. కావున ఎవ్వరికే గ్రంథము కావలసినను కుప్పిలి గ్రామమున లభించుచుండెను. అందరి యొక్క దస్తూరి యును ఒకేవిధముగ తీర్చినటులుండుటచే ఒక కుటుంబమునందలి యేవురు ఒక గ్రంథమును వ్రాయబూనుకొనినచో ఒక్కొక్కరు ఒక్కొక్క యాశ్వాసము చొప్పున వ్రాయమొదలిడి యొక పూటయందే యొక గ్రంథప్రతిని సిద్ధము చేయుచుండెడివారు. ఒక గ్రంథమెందరు వ్రాసినను అందలి యక్కరములన్నియు నొకేతీరున నుండుటచే ఒక్కరే వ్రాసినటుల గన్పించుచుండెడిది. ఇవ్విధముగ గావించుటవలన పురాతన కవీశ్వరుల యశస్సును నిలిపిన వారగుటయేగాక, ఆంధ్రభాషకు గూడ అపారమైన సేవచేసినవారలైరి. మరియు నీ తాళపత్రలేఖన మందొక చిత్రకళ గూడ నిర్మించి బహుమానముల బడసియుండిరి తాళపత్రములనే పూసలుగా నిర్మించి పంచమ వేదమగు భారతమునందలి పదునెనిమిది పర్వములను సంగ్రహ వృత్తములుగ రచించి, పదునెనిమిది పూసలపై వ్రాసి జపమాలలుగ చేయుచుండెడివారు. ఈ విధముననే రామాయణ భారతము భగవద్గీత మున్నగు పవిత్ర గ్రంథములను కంఠాభరణ యోగ్యములగు జపమాలలుగ నిర్మించుచుండిరి పెక్కురు జమీందారులు, రాజులీజపమాలలను మూల్యముగ గ్రహించి శిష్టకరణములను సన్మానించుచుండెడివారు. కుప్పిలి వాస్తవ్యులగు కుప్పిలి కృష్ణకవి, అష్టావధానులు కుప్పయ్య మున్నగువారు గీర్వాణ భాషామనీషులై వన్నెకెక్కియుండిరి. శ్రీ పరవస్తు వారు రచించిన సర్వశబ్ద సంబోధినీనామ నిఘంటువును కుప్పిలి కుప్పయ్యగారు పరిశీలించి యుండిరని చెప్పుటకంటె శిష్టకరణ పండితుల విద్యా వైదుష్యమును గూర్చి ఎక్కువగా వివరింప నావశ్యకముండదు. ఈ విధముగ నాటి శిష్టకరణ సంఘము లక్ష్మీ సరస్వతుల కాటపట్టయి విలసిల్లియుండెను. శిష్టకరణ కుటుంబములుకల ప్రతి గ్రామమును విద్యా వైభవములతో తేజరిల్లి యుండెడిది.

## శ్రీకాకుళము

గోలుకొండ నవాబుల ప్రతినిధిగా కుప్పిలి కూర్మయ్య గారు సబ్ నవాబు పదవి యందుండి శ్రీకాకుళము తక్తులను పాలించుచుండిరి. అంతకు పూర్వమే శిష్టకరణములు నవాబులకడ ప్రధానోద్యోగులుగ యుండుటచే కూర్మయ్యగారికాయున్నత పదవి లభించెను.

## శిష్టకరణకులకవులు

శ్రీమాన్ సాహిత్య సరస్వతి పండిత డబీరు నారాయణమూర్తిశర్మ మహాశయులు బంధుసేవలో ప్రచురించినదానిలో ముఖ్య విషయములు.

1. డబీరు వెంకటరాయ భిషగ్వరుడు (1800) జలుమూరు. ఆయుర్వేద గ్రంథము పిండోత్పత్తి-త్రిదోషోత్పత్తి-నాడీవిచారము మొదలగు 8 ప్రకరణములు. వీటిని పోలాకి వాస్తవ్యులు శ్రీ దార్లపూడి లక్ష్మీనారాయణగారు బయటకుతెచ్చి శ్లోకములను ప్రకరణాను సారంగా ఏర్పరచి ఒక గ్రంథమును సిద్ధపరచిరి. వెంకటరాయ భిషగ్వరుడు గణితశాస్త్ర వేత్త గాన కళా ప్రవీణుడు. వెంకటేశ్వర శతకము, శారీర వ్యాఖ్యానము.

2. డబీరు భాస్కరతీర్థులు (1835) కావ్యతీర్థబిరుదాంకితుడు ఈశ్వర శతకము వ్రాసిరి.

3. కళ్లేపల్లి వరహానరసింహ వైయాకరణులు (1838) శ్రీకాకుళంలో సంస్కృతాంధ్ర పండితునిగ నుండిరి. 1. వివేకశతకము 2. హయగ్రీవ శతకము 3. ఋతుధ్వజ చరిత్ర 4. రామస్తవరాజ సప్తశతి 5. మానసబోధ 6. నరసింహ వ్యాకరణము ఇది మెట్రిక్యులేషనుకు పాఠ్యపుస్తకము.

4. కళ్లేపల్లి వెంకటనృశింహమూర్తి,కళ్లేపల్లి వరహానృసింహగారి మొదటికుమారుడు (1856) డొంకాడ గోపీనాధుని వచన విచిత్ర రామాయణము పద్యకావ్యముగా వ్రాసిరి (తిలారు హుండాబొంతల కోడూరు వాస్తవ్యులు) మూడుగుల యెర్రన్నగారు ముద్రించిరి. వీరేశలింగం పంతులుగారీ ప్రబంధమును గొనియాడిరి,

5. నారాయణకవి (1900) కింతలి వరహానృశింహం గారి రెండవ కుమారుడు సిద్ధివినాయక చరిత్ర ప్రబంధము రచించెను. చాల ప్రౌఢముగా నున్నది.

6. లక్ష్మీనారాయణ పాఠకులు (1822) కొట్టుపాడు గ్రామ నివాసి సన్మార్గ సంగ్రహము, భక్తవాత స్వరవిద్య, ద్విపదదీపిక, హరిస్తవము, సప్తాంగయోగము.

7. మాల్కుదార్ డబీరు తమ్మయ్య సిద్ధాంతి (1805) జలుమూరు మంత్రవేత్త, మహాదాత-క్షీరసాగరశయన సీసశతకము

8 మాల్కదార్ డబీరు క్రిష్ణమూర్తి, సూరి (1900) జలుమూరు శ్రీకాకుళమున తనదైన గాయిత్రి ప్రెస్‌లో "కలింగ" యనుమాస పత్రిక ప్రకటించిరి శిష్టకరణము పలోద్ధారకుడు సంస్కృతాంధ్ర భాషలలో అనేక గ్రంథములు రచించిరి.

1) హనుమద్విలాసము (నిర్వచన ప్రౌఢ ప్రబంధము)
2) అథమధాఒందభాస్కరము (శ్లోకములు పద్యములు)
3) మదనసాయక
4) శాంతిమతివిలాసము
5) మార్కెండేయవిలాసము
6) విక్రమార్కము
7) ఇంద్రస్తవము
8) కృష్ణసూరిఘట్టములు
9) వాసిష్టరామాయణము
10) మతత్రయదీపిక
11) హనుమంతశతకము
12) స్వరమంగళశతకము
13) ముఖలింగశతకము
14) స్వయంభూశతకము
15) మల్లిఖార్జునశతకము
16) గానాపత్యము.
17) శ్రీవిక్టోరియా
18) సుభద్రాపరిణయము
19) చిత్రనలీయము
20) అనులోమవిలోమశబ్దమాలిక
21) ఆత్మబరదం ఇంకను మరికొన్ని గ్రంథములు

9 డబీరు దాలయ్య పాతకులు (1850) జలుమూరు సంగ్రహరామాయణము దుర్గాష్టకము ఇతనికి దామోదరదాసు అని నామాంతరము కలదు వీరపతివ్రత - మంగమాంబ తనయుడు. మన కులమున మొట్టమొదట డెప్యూటీ తాహసిల్‌దారు ఉద్యోగము చేసిన ఆయన కులోద్ధారకుడు.

10 డబీరు వేంకట కృష్ణకవి (1882 జలుమూరు) కేశవ, హనుమంత, నీలకంఠ శతకములు, వినాయక దండకము, నీలకంఠేశ్వర స్తోత్రము. సువర్ణేశ్వర స్తోత్రము జారగర్హణమానస బోధనలు రచించెను.

11 డబీరు భాస్కరకవి (1887 పారసిల్లి) వేంకటేశ్వర స్తోత్రము.

12 బలివాడ వరహానరసింహము ( 1898 శ్రీకాకుళము ) అమ్మవారి దండకము ఈ కుటుంబమున పాండిత్యము, వైద్యము, పురాణ పఠనము వృత్తులుగా నిలచెను విద్యావంతమైనశాఖ.

13 సింహాచలకవి ( 1900 గారబంద ) విరాటపర్వము, నారాయణ శతకము మంచి పౌరాణికుడు.

14 భాస్కరకవి (1900) గారబంద) వేణుగోపాల శతకము

15 జగ్గరాట్కవి (1920 సోంపేట) 1. నారాయణ శతకం 2. సీతారామ 3. బుడా లింగేశ 4. జాంబవతి 5. చంద్రశేఖర 6. సోమేశ్వర శతకం 7. దండకావళి 8. చిత్ర కేతోపాఖ్యానం 9. సత్యభామ ప్రత్యుత్తరము 10. శ్రీరామ మంత్రస్తవరాజము 11. లక్ష్మీ స్తవరాజము 12 కోటిలింగేశ్వర పంచచామరపన్నములు 13 నవగ్రహస్తోత్రము 14. గణేశాష్టపది 15. శతకీర్తిశత పత్రమార్తాండము 16 పతివ్రతాలక్షణ దర్పణము 17 కావ్యసంగ్రహము 18 చిత్రవిచిత్ర ప్రశ్నోత్తరమాల 19 లక్ష్మీ శతకము

16 వెంకయ్య సిద్ధాంతి (1886 బూరవెల్లి) రామాయణం

17 రామస్వామి (1900 బూరవెల్లి) భాగవతకలాపములు

18 వేంకటకృష్ణకవి (1920 వెదుల్లవలస) అభిమన్యవధ, రామాయణపదము మంచి పౌరాణికుడు

19 బెహరా సీతారామయ్య (1876 పోలాకి) సీతారామ శతకము, మల్లేశ్వరుని ఏకాంత సేవ, దీనిని శివాలయములో సర్వత్ర పూజారులు చదువుచుందురు. బొంతల కోడూరు బెహరాలు, వమరవెల్లి బెహరాలుగా రెండు శాఖలైరి. బొంతలకోడూరు వారు మహాకవులైరి. వమరవెల్లివారు, పర్లాఖిమిడి, పాతటెక్కలి మొదలగుచోట్ల రాజకీయోద్యోగులుగా ప్రకాశించిరి.

20. పాతటెక్కలిలో వరహాలుగారు పండితులై బంధు అభరణపరులుగా విఖ్యాతి కెక్కిరి. పర్లాఖిమిడి తాలూకాలోని తులగాం వాస్తవ్యులు బెహరా శ్యామసుందరరావుగారు వైద్యాచార్యులై, బంధుసేవాతత్పరులై బరంపురమున కీర్తిశాలురై బంధుసేవ పత్రికను నడిపిరి.

21. బెహరా అనంతరామయ్య (1898 తులగాము) రామస్తవరాజము-పారిజాతాపహరణము

22 సూర్యనారాయణకవి (1921 తులగాము) వీధినాటకము, వేంకటేశ్వర శతకం వింశతిరత్నావళి.

23 మణిపాత్రుని సీతారామకవి (1970 కోటబొమ్మాళి) సీతారామశతకము

24 మణిపాత్రి భాస్కరకవి (1898 లొద్దబద్రి (తరల ) భూలోక వైకుంఠము, హరిహరశతకము, హరశతకము.

25 రఘుపాత్రుని మంగయ్య సిద్ధాంతి ( 1870 కోటబొమ్మాళి ) ఇతడు యోగీశ్వరుడు వీరి మూల పురుషుడు కోటబొమ్మాళి సామంతరాజు బొడజనయను వారివద్ధ ప్రధానమంత్రి

26 భీమారావు పాత్రులు (1900 కోటబొమ్మాళి (తరువాత కొనమల) పురోహిత దర్పణముని సిద్ధపరచెను. ఈ గ్రంథమును ఉత్కళవేదోక్త కర్మను తెలుపుచున్నది. వీరు చిరస్మరణీయులు.

27. డబీరు రామయ్య (1878 యారబాడు) రంగనాయక శతకం

28. రఘుపాత్రుని చిన్నతమ్మయ్య (1900 యారబాడు) సీతాకళ్యాణ పదము

29. రఘుపాత్రుని రాధాకృష్ణకవి (1900 కోటబొమ్మాళి) రామలింగేశ్వర శతకం మంచి పౌరాణికుడు.

30. మునగవలస తాండవ కృష్ణమాచార్యులు (1896 మునగవలస) నారాయణ శతకము.

31. కుప్పిలి కృష్ణమూర్తికవి (1898 ఇచ్ఛాపురం) ఉత్కళవిప్రవంశ ప్రదీపిక

32. వెంకట సూర్యనారాయణ (1923 శ్రీకాకుళం) సాముద్రికము-నలచరిత్ర

33. కొర్లాం బుచ్చిపాత్రుడు (1900 సారవకోట) రామచంద్ర శతకము, రామ పంచచామర పద్యములు.

34. కొర్లాం బైరాగిరావు[1920 సారవకోట] గజేంద్రమోక్షము [బుచ్చిపాత్రుని కుమారుడు]

35. క్ర్లాం సూర్యనారాయణ (సారవకోట) రామాయణ నాటకము

36. నౌపడ రామమూర్తి (1900 నౌపడ) స్మరణామృతము

37. అనంతపట్నాయక కుమారస్వామి (1900 తిలారు) రామశతకము

## యువకమండలి;-

1. డబీరు సగరకోటీశ్వరశర్మ (1924 జలుమూరు) అలమండ రైల్వే స్టేషను మాష్టరు కాంచనాంగి పరిణయము, అహల్యపురం ధ్రీయము. సూరిగారు కుమారులైన కోటీశ్వరరావు గారు గిర్వాణాంధ్ర హిందీ, మహారాష్ట్ర భాషలందు పాండిత్యం కలిగియున్నారు.

2. మునగవలస సింహాచలము (1926 మునగవలస) శశిరేఖా పరిణయము, గజేంద్ర మోక్షము.

3. రఘుపాత్రుని రాజపాత్రులు (1920 తులగాము) ఆపద్బాంధవ శతకము ఇది ప్రౌఢముగానున్నది.

4. రఘుపాత్రుని వేంకటేశము (1920 పర్లాకిమిడి) భక్తరంజని.

5. నౌపడ వేంకటరమణయ్య (1920 నౌపడ) వేంకటరమణ శతకము

6. పోలుమహంతి అప్పారావు (1925 మదనాపురం) తోనంగి సూర్యనారాయణ పత్నీవియోగ స్మరణ పద్యావళి.

7. రాజమహంతి సూర్యప్పడు (సాలిహుండాము)

8. దుర్గమహంతి సీతారామశర్మ (1925 సోంపేట) (మొదట వమరవెల్లి) 1 నీలవేణీ పరిణయము 2 వృద్దిలింగేశ్వర మహత్యము 3 పంచానన శతకము 4 కుమారనీతి గోత్రము కౌశికము ఈ యువకకవి ఆంధ్ర సారస్వతానుబంధము, భారతిలోనగు పత్రికలలో పద్యవిలాసములను ప్రకాశించుచుండును.

## విశాఖమండలం;-

1. దొంతాడ గోపీనాథకవి [1535] విచిత్ర రామాయణ గద్యకావ్యము, ఇదియే

మొదటి యాంధ్రగద్యమని కొందరి యభిప్రాయము. ఇతడు నందాపుర గ్రామ నివాసి. ఇతడు విశ్వడుంభర దేవునొద్ద మంత్రిగ నుండెను. అజ్ఞాత్రాది 18 అగ్రహారములను సూర్యగ్రహణకాలమున రాజుగారిచే ఇప్పించిన దానకర్ణుడు ఇతనికి ఉత్కళభాషయందు మంచి పాండిత్యము కలదు. ఈ కవిగూర్చి ఆంధ్ర వాఙ్మయచరిత్ర వ్రాయబడి యున్నది. చెముడు సంస్థానము శ్రీరణసింహ జమీందారుగారి దివాను డొంకాడ జయరామయ్య గారు యీ గోపీనాధునివంశ్యులు గోత్రము భరద్వాజము, ఈశ్వరదాసు ( సిద్ధేశ్వర దాసు ) అను ఉత్కళ బ్రాహ్మణుడు రచించిన విచిత్ర రామాయణమును ఈతడు తెనిగించెను. లక్ష్మీ నారాయణులితని తలిదండ్రులు. ఈతని విచిత్ర రామాణయణము తాళపత్ర ప్రతిని బెహరా చంద్రశేఖరం వ్రాసిన దొకటియు అచ్చుపడిన దొకటియు లభించినది.

2. కుప్పిలి అనంతాచార్యులు ( 1567 కుప్పిలి ) ఈతడు గొప్ప విద్వాంసుడు. రామానుజతరంగములను రచించెను. ఈతడు శ్రీవైష్ణవ మతాచార్యులయి ఉండెను కుప్పిలి కుటుంబము సంగీత సాహిత్యములకు మాతృస్థానము. కుప్పిలికి దేవకుప్పిలి యను పేరు కలదు. గోత్రం యాజ్ఞవల్క్యము—ఉత్కళేశ్వరమని వాడుక

3. సీతారామకవి (1860 అల్లిపురము) గురువు పక్కి వేంకటనరసయ్య తండ్రి దాశరధి చిత్రవతీ పరిణయం, లక్షణాపరిణయము.

4. గోపాలకృష్ణకవి (1897 అల్లిపురం) మిత్రవిదాపరిణయము.

5. నరసింహము (1840 అల్లిపురం) అభినవ కృష్ణాకుమారి

6. సూర్యనారాయణ (1880 శంబర గ్రామము) మదనగోపాలమాలిక, వనవిహారము తండ్రి సీతారామయ్య సూర్యనారాయణ కవిగారు రణసింహ కాశీపతిరాజునొద్ద నుద్యోగిగ నుండి చాలా ఖ్యాతిపడసిరి.

7. అప్పయ్య (1888 అల్లిపురము) సర్వశబ్దసంబోధినీ నామక సంస్కృతనిఘంటు పరిశీలనకర్త ఈతని కుమారుడు వెంకన్న పాఠకులు సంగీత విద్యానిధి.

8. నారసింహకవి (1879 కుప్పిలి) ముహూర్త దర్పణం

9. వేంకట నరసింహకవి (1870 కుప్పిలి) భద్రగిరి రామరామశతకము ఇతడు

కృష్ణకవి కుమారుడు. ఈ కృష్ణకవి బెహరా రామకృష్ణకవీంద్రుని బావమరిది.

10. రామకృష్ణకవి (1870 కుప్పిలి) రామాయణ కీర్తనలు. ఇది 145 చరణములు ఇది ఆయుర్వేద పత్రికలో ప్రకటింపబడెను.

11. డబీరు రాధాకృష్ణకవి ( 1750 కలువలపల్లి ) విష్ణువర్ధనీయము ఇందలి కొన్ని పద్యములు లభించినది. తండ్రి వాసుదేవుడు డబీరు కల్పతరువను వీరి సంపూర్ణ చరిత్రము కలదు. డబీర్లు ఆచార నియమ నిష్టలకు వేద పాండిత్యమునకు జాత్యాభిమానమునకు ప్రసిద్ధికెక్కి యున్నారు.

12. డబీరు అచ్యుతకవి (1796 దివ్వెల) గణనాథాభ్యుదయము. ఈ పుస్తకము దివ్వెల శివాలయంలో ఉన్నవి. ఈ డబీరు వారిశాఖయే జలుమూరున విలసిల్లెను.

13. డబీరు నరనకవి ఈతడు కలువాయి శతకము రచించెను, శతక కవుల చరిత్రమున ఈతని గూర్చి వ్రాయబడి యున్నది అయినను యీ కవి జీవితాదులనన్వేషించు చున్నాము,

14. మధుమంత్రి బలరామదాసకవి ( 1750 తట్టికోట ) ఇది సాలూరునందున్నది గరుణాచలవిలాస ప్రబంధము శ్రీకూర్మ మజిలీలు, తలిదండ్రిలు సీతమ్మ నారాయణులు గోత్రము యాజ్ఞవల్క్యము గరుడాచల విలాసము పిల్లవసుచరిత్ర వంటింది. నాకీ పుస్తకము పాలకొండ గురువుగారు వెంకటప్పారావు గారు ఇచ్చిరి బలరామదాసకవి గూర్చి దుర్మతి పుష్యశుద్ధ నవమి శనివారం నాటి ఆంధ్రి సారస్వతానుబంధమున ప్రకటించియున్నారు.

15. పక్కి అప్పయ్యమంత్రి(1780 పాత్తేరు) ఇది బొబ్బిలి సంస్థానముచ గలదు. పక్కి కుటుంబము లక్ష్మిసరస్వతులకాటపట్టు పక్కి వేంకటనరసయ్య విజయనగరమున దివానుగను పక్కి వేంకటరావు సిర్లాంకోట జమీందారుగను విఖ్యాతి వెదజల్లిరి ఈ వేంకటరావు గారిని అడిదము సూరకవి యంతటి పండితుడు పద్యములచే స్తోత్రించి యుండుటవలన నీతనిధాతృత్వము కీర్తియపారమై యున్నది. పక్కి గోవర్ధనామాత్యుడు పాత్తేరు గ్రామకరణము. ఈతడు బొబ్బిలి మహారాజులైన రంగారావు బహుదూరు వారిచే రాచమర్యాదలందిన ఘనుడు ఈ గోవర్ధనుని వంశీయుడు అప్పయ్యమంత్రి ఇతడు వేంకటాపురాగ్రహారము చేయించిన పుణ్యాత్ముడు తాడూరు కృష్ణశాస్త్రి విరచితమగు ఋతుధ్వజ రాజచరిత్రమునకు

కృతిభర్త అప్పయ్యమంత్రి రచించిన చాటువులు కలవు. గోత్రము భరద్వాజము వీరిలో కొందరకు పాత్రేటివారని యింటి పేరు కలదు.

16. పక్కి లక్ష్మినర్సయ్య (1800 పాత్రేరు) కర్మవిపాకము

17. పక్కి వేంటకనర్సయ్య (1800 విశాఖపట్టణం) అచట కళాశాలలో నాంధ్రపండితుడు ఉత్కళము, సంస్కృతము, ఆంధ్రము ఈ భాషలయందు సమాన పాండిత్యము కలదు. 1] శకుంతలా పరిణయము ఇది ఎమ్.ఏ.కు పఠనీయముగా నుండెను 2] కుమారీ శతకము దీని ప్రచారం తెలుగుదేశమంతటిలో కలదు 3] అమరపద కల్పద్రుమము ఇది నిఘంటువు 4] చంథోదర్పణము ఇది ఛందశ్శాస్త్రము ఈ పుస్తకములన్నియు ముద్రితములు ఈ సత్కవి గూర్చి వీరేశలింగం గారు చింతామణి పత్రికలోను, కవుల చరిత్రలోను శ్లాఘించి వ్రాసియున్నారు.

18. పక్కి అప్పలనర్సయ్య (1900 అల్లిపురం) రామస్వామి పాత్రుడు కోదండ రామయ్య పుత్రుడు. ఇతడు వేంకటనర్సయ్య కవీంద్రుని సంతతివాడు ఈతని ఛాయాపటముకు సంగ్రహ చరిత్రమును బొంబాయి ఆంధ్రసంచికయందున్నది వేంకటేశ్వర శతకము, త్రినాధవ్రత కల్పము. ముకుందమాల, కుమార శతకము అవసదప్రసంగావళి, హేమలతా నిర్వచన ప్రబంధము ఈతని కుమారులు మనుములు కవులై యున్నారు.

19. పక్కి జగ్గకవి (1200 విజయనగరం) స్త్రీ నీతిసారము

20. రంగవాయకులు.....................నిర్వచన స్వరదర్పణము

21. పూడిమడక అప్పలనర్సయ్య, (1870 పూడిమడక) లోచర్ల సమీపమున నున్నది నరసింహ శతకము.

22. ప్రతాపరావు అప్పన్న (1895 వీరసాగరము) ఇది విజయనగర సంస్థానమందున్నది నరసింహ శతకము

23. పాఠనాయక గోపీనాధకవి ( 1500 వంనాపురము ) హరిశతకము ఇతడు దొంకాడ గోపీనాథుని సమకాలికుడు. ఈ పాఠనాయకులది కాశ్యపుగోత్రము గంజాంజిల్లా కోటబొమ్మాళి మాల్కదార్లైన పఠనాయకులదీ గోత్రము కాదు. ఇంటి పేరు ఒకటైనను గోత్రము మారినది. బొబ్బిలిరాజులకడ మజమ్దారుగ పఠనాయక

రామయ్యగారు ప్రకాశించిరి. ఈతని సంతతివాడే గోపీనాధకవి. ఈతడు నందాపుర జమీందారుకడ మంత్రిగ నుండి అనేక అగ్రహారములు చేయించెను.

24. శేఖరమంత్రి నరసింహము (1896 దిమిలి) దశావతార పద్యములు, పార్వతీ దండకము, వషన్‌పద్యములు, నూకాలమ్మ దండకము, గోత్రము అంగీరసము

25. శేఖరమంత్రి వేంకటాచార్యుడు (1896 దిమిలి) కోటిపల్లి శతకము

26. బెహరా రామకృష్ణ కవీంద్రులు ( 1800-60 బొంతలకోడూరు ) 1] నలచరిత్ర 2] లక్షణ విజయము 3] జగన్నాధ విలాసము 4] దర్మాంగ చరిత్రము ఇది మూడాశ్వాసముల ప్రబంధము. గోత్రము భరద్వాజము తండ్రి బైరాగి రామకృష్ణయ్య కవీంద్ర కోటిలోనివారు సర్వమంగళా వరప్రసాది. ఈతని జీవితమును శేషాద్రిరమణ కవులు దుర్మతి జ్యేష్ట బహుళ శనివారమునాటి సారస్వతానుబంధములో ప్రకటించిరి కానియందు కొన్ని అంశములు సరిగలేనందున ఆషాడ బ॥ దశమి శనివారపు సారస్వతానుబంధములో కవి జీవితం ప్రకటించితిరి ఈ బొంతలకోడూరు బెహరా కుటుంబస్తులు కుప్పిలివారి దౌహిత్రులు,

27. బెహరా లక్ష్మినర్సయ్యశర్మ (1920 అల్లిపురం) ఇతడు రామకృష్ణకవి సంతతిమణి విశాఖపురిగల ఉన్నత పాఠశాలలో నాంధ్రపండితుడు తండ్రి రాధాకృష్ణశర్మ 1] కుమారవిజయము 2] నవగంగా పరిణయము 3] మధు రామాయణము 4] హయగ్రీవ శతకము 5] లోకజ్ఞానబోధిని 6] మైరావణచరిత్ర 7] వారసింహ శతకము 8] సిగదెట్టు దండకము 9] కృష్ణలీలా విలాసము 10] శ్రీరామకీర్తనలు 11] అమ్మవారి దండకము 12] భజగోవిందములు 13] భగవద్గీత తొహరాలు 14] అంబరిషోపాఖ్యానము 15] సుబుద్ది శతకము ఈ పండితుడు ప్రసిద్ధాంధ్ర కవియని యాంధ్రదేశమున పొగడ్తకెక్కి యున్నారు.

28. దామనకవి (1800) ఇంటిపేరు తెలియదు. ఇతడు ధరాధరగోత్రమని వ్రాయుటచే నాగేశ్వరమనితోచెడిది. నైధృతిగోత్రము స్వప్నకారణంన నాగేశ్వరముగామారెను ఇతడు సింహాద్రిస్వామి కృపచే కవనము చెప్పెను. గౌరీసంవాదమును రచించెను ఇతడు బొబ్బిలి ఖండమందున్నట్లు తోచుచున్నది.

29. నాగుమంత్రి చినకామయ్య (1888 దేశపాత్రపాలెం) ఇది దిమిలికడ నున్నది

పైడితల్లి దండకము ఇతడు మంత్రివేత్త.

30. కంతిమంత్రి సన్యాసయ్య (1879 అల్లిపురం) చంద్రదర్శన నింద వైదృతి గోత్రం.

31. కంతిమంత్రి (మహంతి) వెంకయ్య [1866 భీమునిపట్నము,) ఇతని గ్రంథములు లభించలేదు. సంక్షిప రామాయణము.

32. కంతిమంత్రి నరసింహదాసు [1916 వాంగ్రంగి బోర్డు స్కూల్‌మాష్టరు] 1] ఆత్మ శతకము, 2] రామశతకము, 3] మానన, 4] ఈశ్వరసుసుజ్ఞాన బోదన మార్గం.

33. త్యేడ సింహాచలకవి [1862 త్యేడ] పాచీపేట సమీపం నున్నది. వరలక్ష్మి శతకం గోత్రం కశ్యపము. త్యేడావారు దానదర్మములలో కీర్తికెక్కినవారు.

34. త్యేడ గోపీనాథులు ( 1860 పాచిపేట ) ముకుంద శతకం. ఇతడు పాచిపేట సంస్థానమున దివానుగానుండెను. ఇతడు పెక్కుకృతులందిన విద్యాభోజుడు ఈ కులాభిమాని ధనసహాయమున వేదనారాయణ కథాసుధరస ప్రబంధమును కంతిమంత్రి పద్మనాభ పాతకులు బొబ్బిలిలో ముంద్రించి బంధువులకు ప్రకటించిరి.

35. దశమంతరావు అప్పలనరసయ్య (1900 అల్లిపురం) కౌసల్యాతనయ నారాయణ శతకము.

36. ఎల్లుమహంతి సూర్యనారాయణ పాత్రులు [1859 పాలకొండ] సదయ గోపాల విలాసము. ఇతడు జ్యోతిశ్శాస్త్రము సంగీతము, భరతము, కవిత్వములోనగు విద్యలందు పండితుడు. గోత్రము కౌశికము ఎల్లుమహంతివారు సుప్రసిద్దులు వీరి పూర్వచరిత్ర కలదు.

37. నరసింహపాత్రులు (1864 పాలకొండ) జాతకవర్ధనము

38. ఆదినారాయణ పాత్రులు (1912 పాలకొండ) వరహాచరిత్ర.

39. కనపాక నరసింహం (1890 పాలకొండ) ఇతడాంగ్లేయ భాషకవి. ఈతని యల్లుండ్రు

అంజనేయ పాతులు, కూర్మనాధార్యులు.

40 భాసూరు జగన్నాథకవి (1870 భాసూరు) కృష్ణ, కపిలనారాయణ శతకములు

41. భాసూరు శ్రీరామ పాఠకులు (1882 పాలకొండ) శిబిహరికథ.

42. వాండ్రంగి గోపాలకృష్ణ సిద్ధాంతి (1848 వాండ్రంగి) పారాశరి అత్రేయగోత్రము

43. జలివాడ జగన్నాధం (1862 వాసుదేవపట్టణము) రామాయణచూర్ణికలు, శాండిల్య గోత్రపు.

44. డబీరు వేంకటరాజకవి (1883 బూరిజవలస) వేంకటేశ్వర శతకము

45. దశమంతరావు రామమూర్తి (1902 అనకాపల్లి) మదనమోహన నాటకము.

## ఆధునిక మండలి;—

1. పఠనాయక సూర్యనారాయణోపాధ్యాయులు (1923 బొబ్బిలి) 1] రామకథాసుధా రసము 2] గీతాభారతము 3] గీతాసారము 4] కవికదంబము 5] కవిదర్పణ చందస్సారము 6] బాలబోధి 7] నారాయణ దండకము 8] పుత్రశతకము 9] గౌదనియోగిరత్నభూషణం 10] సంక్షేపరామాయణం 11] కృష్ణస్తవము 12] లక్ష్మిస్తవము 13] శిష్టదర్మనీవిమర్మాఖండ. ఈతడు కులాభిమాని గర్భాము అప్పారావు, బి.ఎ. విజయనగరములో "కబాంధవ శతకము" యయాతిచరిత్రము భారతి సారస్వతానుబంధములలో పద్యకలాపములు. ఈతడాంగ్లేయ భాషా విదుండును సుప్రసిద్ధాంధ్రకవి.

2. పఠనాయకుని రామమూర్తికవి ( 1924 కోటగండ్రేడు గ్రామం, విశాఖ జిల్లా ) గోదావరి జిల్లా కనుపూరు గ్రామమున ఉపాధ్యాయుడు 1] కపోతవాక్యము 2] శ్రీరామ హృదయము 3] రాఘవశతకం 4] రామలింగేశ్వర శతకము 5] దేవయాన 6] రుక్మిణీ పరిణయ ప్రబంధము 7] సుశీల 8] గయ్యాళిగంప

3. బలకలపల్లి సాక్షిగోపాలస్వామి (1926 వీరఘట్టం)

4. శెట్టికోట చిరంజీవిరావు [1926 సాలూరు]

5. పలనాయక శ్రీనివాసరావు [ 1926 రాయఘడ ]

6 రాజేటి రామమూర్తి (1926 దత్తిరాజేరు)

7. కుప్పిలి సింహాచలకవి (1924 ఖడ్గపురము)

8. కుప్పిలి సన్యాసయ్య (1924 వేంకటరమణపేట)

9. మానాపుర సూర్యనారాయణ (1925 పెదబారువావల్లి)

10 పక్కి సన్యాశిమహంతి (1925 విజయనగరం)

11. ఉరిటి లక్ష్మణమూర్తి [1926 భుజిడి]

12. జగ్గుమంత్రి సూర్యనారాయణ (1926 అనకాపల్లి)

13. కుప్పిలి అప్పలనర్సయ్య సిద్ధాంతి [1926 కుప్పిలి]
ఈ పైవారు తమ గ్రంథములు నాకు పంపుటకు నెదురుచూచు చున్నారు.

14. బలివాడ నారాయణదాసు (1921–22 బూర్జ) 1] కుచేలోపాఖ్యానము 2] గుణనీతి 3] సావిత్రి పరిణయం 4] శ్రీయాళ 5] హరిశ్చంద్ర 6] త్రివాథమేళా 7] జయప్రద

14. ఉరిటి సూర్యనారాయణ [1921 మంతినె] అరసవెల్లి క్షేత్ర మహాత్మ్యము.

N.B. వాటి శిష్టకరణములు ఆంధ్రభాషోద్ధరణకు నిరంతర సేవచేసి ఆంధ్ర వాఙ్మయము నేటిపరిస్థితికి తీసుకురాగలిగారని అంగీకరింపతీరదు.

## శిష్టకరణ బ్రాహ్మణ చరిత్ర

[ ఉత్కళ విప్రవంశ ప్రదీపకలనుండి ]

శ్లో॥ మహారాష్ట్రాంధ్ర ద్రవిడాః కర్ణాటశ్చైవఘూర్జరాః
ద్రావిడాః పంచధాప్రోక్తాః వింధ్య దక్షిణవాసి నః
సారస్వతాః కాన్యకుబ్జ గౌడ ఉత్కళ మైథిలాః
గౌడాః పంచవిధాః ప్రోక్తాః వింధ్యాదుత్తరవాసి నః

తా — మహారాష్ట్రులు, ఆంధ్రులు, ద్రావిడులు, కర్ణాటులు, ఘూర్జరులు వీరు పంచవిధ ద్రావిడ బ్రాహ్మణులు. వీరు వింధ్యపర్వతమునకు దక్షిణదిశను నివశింతురు

పంచగౌడులు : ఈ దశవిధ బ్రాహ్మణులలో పెక్కు ఉపశాఖలు గలవు. వీరిలో సారస్వతులు — సరస్వతీ నదీతీరమున నివసించెడు బ్రాహ్మణులు వీరు పంచగౌడ బ్రాహ్మణులలోనివారు వీరిది మొదటిభాష ప్రాకృతము పాంచాల దేశమందును, సింధు దేశమందును, రాజపుత్రస్థానమందును ముఖ్యముగ నివసించుచున్నారు. వీరిలో మొదటి తెగ కపూరియె బ్రాహ్మణులు, రెండవతెగ ఆచార్యే అను బ్రాహ్మణులు, మూడవతెగ ఆమగోత్ర బ్రాహ్మణులు.

ఈ ఆచార్యే అను బ్రాహ్మణులు పంచగౌడులలో ఒక తెగయగు సారస్వతులలో రెండవ తెగవారు వీరు శుక్ల యజుర్వేదులు, వీరు చేపలను తప్ప ఇతర మాంసములను భుజింపనొల్లరు. ఈ శాఖలవారు రాయగడాయందును తత్సమీప వన్యములయందును నివశించుచున్నారు. వీరిలో ఒకరికొకరికి సంబంధ బాంధ్యవములు గలవు. వీరిలో శాఖలు కురుడు బ్రాహ్మణులు, ఖజారియా బ్రాహ్మణులు, దీక్షిత బ్రాహ్మణులు, నాగ బ్రాహ్మణులు శిష్టకరణ బ్రాహ్మణులు, రాయినీ బ్రాహ్మనులు, వేదక బ్రాహ్మనులు అని ఏడుశాఖలు ఉన్నవి.

"శిష్టకరణ బ్రాహ్మనులు ఉత్కళదేశమునకు యజ్ఞాది కర్మములు నేరవేర్చుటకు యజ్ఞభూమియగు జాజీపురమునకు వచ్చి ఓఢ్రదేశమున నివాసముగొనిరి"

ఉత్కళ బ్రాహ్మనులు పంచగౌడులలో ఒక తెగవారు ఉత్కళదేశమునే ఓఢ్ర దేశమని అందురు. అందువశించు బ్రాహ్మనులు మత్స్యములను మాంసమును భుజింతురు కాంస్యపాత్ర భోజనమేప్రధానము. గోపాలకనాపితుల చేతియుదకంను ఉపయోగింతురు వీరి భాష ఓడ్రము. వీరిలో అగ్రభక్ష బ్రాహ్మనులు. ఆచార్య బ్రాహ్మనులు, కాలా బ్రాహ్మనులు, కొటికి బ్రాహ్మనులు, ఘటియా బ్రాహ్మనులు, తేలీ బ్రాహ్మనులు దాజపండా బ్రాహ్మనులు, పండా బ్రాహ్మనులు, దేవతాపండా బ్రాహ్మనులు, నంద బ్రాహ్మణులు, శశ్మాంక బ్రాహ్మనులు, హోలీ బ్రాహ్మనులు, పర్నగాపా బ్రాహ్మనులు పాడియా బ్రాహ్మనులు, మిశ్రి బ్రాహ్మనులు, మారీ బ్రాహ్మనులు, వహతే బ్రాహ్మనులు

వాశీ బ్రాహ్మణులు, శానీన బ్రాహ్మణులు, శిష్టకొరాణా బ్రాహ్మణులు, సొంతా బ్రాహ్మణులు కలరు.

## విప్రవంశం

శాశని ఘాటియా కోటికి సాంతోయుశ్రోత్రియ బొద్రి
సాహువండా శతపస్తి శిష్టకరణాఖ్యలు నుత్కలదేశ
విప్రులై దేశ విదేశముల్ దిరుగు దిట్టరులాటను దెల్ప
నోడు దాశాశనుడైనవారి వివిధాంతరశాఖల పెక్కువర్తనల్

తా॥ :– శాశని, ఘాటియా, కొటికి, సొంతొ, శ్రోత్రియ, బొద్రి, సాహుపండా శతపస్తి, శిష్టకరణములు వీరు ఉత్కళదేశ బ్రాహ్మణులై ఇతర దేశముల పరివర్తించుటయందు ధైర్యసాహసములు గలవారు. వేయినోళ్లు గల ఆదిశేషుడైనను వారి శాఖలను, వర్తనలను దెల్పజాలడు.

క॥ హలధరులు మరియు బూజా
రులు నైధర్తించు ద్విజవరులకు మహస్తా
నులు హొలువా, పొండాలని
పిలుతురు వాడకగ మూడు పేరులచేతన్

తా॥:– నాగలిపట్టి దున్ను ద్విజులకు, పూజారులగు ద్విజులకు మహస్థానులు హొలువాలు, పండాలని మూడు పేరులతో పిలుతురు.

దశవిధశాఖలలో కూడా పెక్కు ఉపశాఖలు గలవు.

1. పండాలలో : 1] మహస్తానులు 2] పూజారులు 3] హొలువాలు 4] సారువాలు 5] దానవాలు

2. కరణాలలో : శిష్టకరణములు, శిష్టకాయస్థులు, అంబష్ఠులు, సూతకాయస్థులు, వైశ్యకాయస్థులు అవి మొత్తము దశవిధములుగా గలవు.

గీ॥ గౌడవిప్రులగుచు ఘనరాచకార్యని
ర్వాహకత్వ నిపుణ వై భవమున
శిష్టులైచరింప శిష్టకరణములని
వాడుచుందురఖిల వసుధ జనులు

తా॥ – శిష్టకరణము అనే గౌడ బ్రాహ్మణులు ఉత్కలదేశము నుండి లౌకిక రాచ కార్యములపై కళింగ దేశమునకు విచ్చేసి వా రి వా రి కులాచారముల ప్రకారముండిరి.

ఉ॥ – శ్రీయుత లౌక్యవర్తనులు శిష్టగుణుల్ క్రతుసద్గృహాది
ప్రామేయఘనాపరాభిదుల మిత్రవిషాదనాభియుక్త
భూనాయకమాన్య శిష్టకరణాఖ్యులు వీరలజాతపద్మ
పత్రాయత నేత్రజన్యులును తత్కరణాఖ్యము దాల్తురెంతయన్

తా॥ – శోభాయుక్తమైన లౌకికవర్తనగల వారును, మంచిగుణములు గలవారును యజ్ఞాదాటికాదులచేత తక్కువ కాకట్టిన్ని ఎక్కువైన ఇతర నామములను నడిపినవారును శత్రువులను వర్దించుటయందు ఏకీభవించి రాజ్యాధిపులచేత మన్ననలందిన శిష్టకరణములను పేర్లుగలవారును విష్ణుమూర్తి నాభియందు కమలంలో పుట్టిన బ్రహ్మయొక్క పద్మపత్రములవంటి విశాలనేత్రముల యందలి తేజశాంశవలన పుట్టినవారును ఆశిష్టకరణమనే పేరునుదాల్తురు.

గీ॥ శిష్టకరణాభిధానులై హృష్టులగుచు
నిలిచి నృపతుల దయచేత నివ్వటిల్లి
నీతిశాస్త్ర ప్రవీణులై నియమమెసగ
భవ్యులై యుందురుద్యోగ పటిమగలిగి.

శ్లో॥ తస్యప్రజాపతే రాయేలాభేయస్మాత్ ప్రవర్తితః
తస్మాత్కాయస్థమిత్యాహు చిత్రగుప్తంచ సూరయః
చిత్రిణరక్షతత్వాంచ చిత్రగుప్తమథోవిదుః
యమశ్చకరణం శోయంవదంతి తన్మహషిన్ణః
భూమిస్త ప్రాణినాంపాపపుణ్యలేఖాది కారణం
స్థితం సంయమనీ పూర్వం చిత్రగుప్త ప్రవర్తితః

తా॥:- ప్రజాపతి ఆయవ్యయ కార్యముల యందు ఒక దేవర్షి ప్రవర్తించుట వలన అతడు కాయస్థుడాయెను ఆశ్చర్యకరమగు సకల రక్షణ చిత్ర ప్రచారుడగుటచే వానిని పండితులు చిత్రగుప్తుడనిరి భూలోకమందలి ప్రాణికోటుల యొక్క పాప పుణ్యములను సంయమనీ పురంబున వ్రాయుట తెలియుటచే మహా ఋషులు వానిని కరణములనిరి.

శ్లో॥ ఋషీనాంచిత్రగుప్తస్యకాయే స్థిత్యయుతో భవే
తతః శ్రేష్ట భవతూర్వం। కాయస్థ బ్రాహ్మణజాతికః
కస్యపప్రజాపతేరాయే లాభయేస్మాత్ప్రవర్తితః
తస్మాత్ కాయస్థమిత్యాహు చ్చిత్రగుప్తంచ సూరయః
( కూర్మ పురాణం )

తా॥ : ఋషులలో ఒకరైన చిత్రగుప్త ఋషిసకాయుల యొక్క పాపపుణ్యవివేచన చేయుటచే కాయస్థుడాయెను తాను ఆజాతిలో శ్రేష్ఠుడగుటచే శిష్టకరణమాయెను బ్రహ్మయొక్క ఆయవ్యయములయందు ప్రవర్తించుటచే దేవఋషియైనచిత్రగుప్తడు కాయస్థుడనబడెను.

శ్లో॥ ఋషీనాంచిత్రగుప్తస్య కాయేస్తిత్యయుతో భవేత్
తస్మాత్ కాయస్థయిత్యేతన్నామలోకే ప్రతిష్టతః
కరణం క్షేత్రమేతేషాం శిష్టం యస్మాత్ప్రకీర్తితః
తతస్తే శిష్టకరణ లోకేఖ్యాతః ప్రతిష్ఠితాః॥

తా॥ : చిత్రగుప్త ఋషి శరీర సంబంధుడగుటచే కాయస్థుడనియు, నింద్రియాంతః కరణములను శిష్టవర్తనకు దెచ్చుటచే శిష్టకరణమనియు లోకులందురు.

శ్లో॥ పూర్వం మారుతకన్యాం। వైకాయస్థః పరిణీతవాన్ స్వయం
తస్యతస్యాంతుయః పుత్రః। శిష్టకాయస్థసంజ్ఞకః।
( భవిష్య పురాణం )

తా॥ : ప్రథమత దేవతాంశ స్త్రీయైన మారుతకన్యకు కాయస్థుడు పెండ్లియాడ నా కన్యకుద్భవించిన యతడు శిష్టకాయస్థుడయ్యెను.

శ్లో॥ పునః సంతతిరక్షాయై గృహితాయాం పృథక్ పృథక్
మహిషాంబష్ట సూతానాం కన్యకాస్తు సుశోభనాః
తాసూత్పన్నాస్తుయే పుత్రాః కాయస్థస్య మహాత్మనః
తేమాతృసంజ్ఞ ప్రధితాః సూతాద్యభిన్న జాతికః
ఇతి భవిష్య పురాణవచన ప్రమాణేన రాజకన్యా
మహిష్యాంబష్ఠ సూతభ్యోమహిష్టాంబష్ట సూతనామనః పుత్రశ్చ్యుప్తనః

తా॥ – అనంతరమీ వేదాంశకాయస్థులైన ముగ్గురు కుమారులు భిన్నజాతి కన్యలను పెండ్లాడి వారివలన పుట్టిన కుమారులకు తల్లులనుబట్టి అంబష్ఠుడు, మాహిష్ఠుడు సూతుడను పేర్లు వచ్చినని భవిష్య పురాణములో చెప్పబడినది కాబట్టి ఈ ముగ్గురు సంతతి వేరువేరు (శాఖలు) వంశములైనవి.

గీ॥ పరగ మూర్ధావషిక్తులంబష్టులుమని
షాదులను వారు రాజవైశ్యసతులందు
బరగశూద్ర వనితయందు వరుసవిప్ర
కులజునకు గల్గినట్టి వారలుదలంపా॥

వీరు అంబస్టుకరణములు

గీ॥ క్షత్రియునకు వైశ్యజాతి వానికి విప్ర
కులము వనితవలన గలిగినట్టి
వారు వరుస సూతవైదేహకుల నంగ
దెలియబడుదురవని జలజ నాభా॥

వీరు సూతకాయస్థులు

గీ॥ క్షత్రియునకు వైశ్యసతియందు మరి శూద్ర
కన్యయందు వరుస గల్గినట్టి
మనుజులెన్నబడుదురనఘ మహిష్యోగ్ర
జాతులనగ దర్మశాస్త్రములను (స్మృతిసారము)

వీరు మాహిష్యకాయస్థులు (వైశ్య)

ఉత్తరదేశమందు సూతకాయస్థులు, పశ్చిమప్రాంతాదులలో అంబష్టకాయస్థులు బంగ్లాదేశమందు మహిష్యకాయస్థులు, శిష్టకాయస్థులు, బంగ్లాదేశమందు శిష్టకరణములు

పూర్వదేశమందు నివసించియుందురని పద్మపురాణములో యున్నది.

కాయస్థ సంజ్ఞకరణ జాతీయవ్యవస్థా స్థాపనదృగ్రధీర న్యత్.

అందుచే ద్విజులు భోజనమునకు ముందు నీటిని విస్తరితో త్రిప్పి:-

ఓం ప్రాణాయ స్వాహా। ఓం అపానాయ స్వాహా
ఓం వ్యానాయ స్వాహా। ఓం ఉదానాయ స్వాహా
ఓం సమానాయ స్వాహా। అని ఐదు ఆహుతులు.

అన్నము నుండి చిన్న చిన్న పిండములుగా తీసి విస్తరాకు కుడివైపు "ధర్మరాజాయ నమః। చిత్రగుప్తాయ నమః। ప్రేతేభ్యో నమః" అని మూడు బలుల నుంచి చేయి కొంచం కడిగి "అమృతమస్తు" అని మంత్రించి "అమృతోపస్తరణమసి" అని జలమును చేతితో పానము చేయవలెను. పిదప భోజనము చేసి "అమృతాపిధానమసి" అని జలమునాచమించ వలెను. ఇది భోజనమందు చేయవలసిన విధి.

దశవిధ బ్రాహ్మణ శాఖా వివరణములో 33వ పేజీలో ఇట్లు వ్రాయబడినది. ఆంధ్ర వాచస్పత్యము 2485 పేజీలో కూడ ఇట్లే ఉన్నది :-

"శిష్టకరణా" వీరు సామవేదశిష్టులను చెప్పబడుదురు. వీరిది కాత్యాయనీ సూత్రము. గౌడబ్రాహ్మణులు సాధారణముగాలేని ప్రాంతమందు ద్రావిడ పురోహితుల ద్వారా వైదిక కర్మలు నడిపించుకొని యజుర్వేదమును ఆపస్తంబ సూత్రమును అనుసరించు చున్నారు. వీరు పాతక్, పాతనాయక్ అను పౌరుషనామములు గలవారు పతనాయక్ అనగా విద్యాగురువు. మరియు మహంతో, పాత్రో పొందితోయను పౌరుష నామములు గలవు. వీరి వృత్తి మంత్రిత్వము ఉపాధ్యాయత్వము గంజాము కోరాపుట్టి శ్రీకాకుళం, విశాఖపట్టణము జిల్లాలలో గ్రామకరణీకపు కార్యములలో ఉన్నారు.

విష్ణు పురాణములో నిట్లు వ్రాయబడి యున్నది :-

"కేచిత్ గౌడ బ్రాహ్మణాః సుమృశానః
సుధన్వాః ద్విధాః తేషాం మధ్యేసుమృశానా అముండిత శిరః॥"

కొందరు గౌడ బ్రాహ్మణులు సుమృశానులని, సుధన్వులని రెండు విధములు వారిలో సుమృశానులు అనగా లేఖకోపజీవులు. అముండిత శిరస్కులు ( శిష్టకరణములు )

"కమలాకర భట్టు ప్రణీత చరణ వ్యూహములో" శిష్టకరణములకు ఆది పురుషుడైన చిత్రగుప్తఋషి, పరాశర, బ్రహ్మ, యేతన్మూర్తిత్రయుల తేజసాంశ సమ్మేళన చేత జనితులై ఈభూలోకములో భూపతుల యొక్కయు, లోకులయొక్కయు గుప్తముల చిత్రవిచిత్ర కార్యాలను చక్కజేయుచు ఈ శిష్టకరణ కాయస్థులు ప్రవర్తించుచుందురు అని ఉన్నది.

కందుకూరి సూర్యప్రసాదరావు బహద్దూరు దేవాది ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం
పేజీ 220లో ఇట్లు వ్రాసిరి :-

శిష్టకరణములు :- వీరు గంజాము కొరాపుట్టి జిల్లాలలో కొంతభాగము, శ్రీకాకుళము విశాఖపట్టణము, కోనసీమలందును ఆంధ్రోత్కళ సరిహద్దు సీమలందును నివశించుచున్నారు. తాము కాయస్థులనియు, పూర్వలౌకికులనియు పేర్లుండెననియను చున్నారు వీరికి మేనరికములు నిషేదముబగాని ఇటీవల జరిగించుకొన్నారు. వీరు కులబిరుదములుగా పాత్రో, మహాపాత్రో, మజుందారు, షడంగి (తొల్లింటిషడగ్విత్), పట్నాయకొ (తొల్లింటి పట్టనాయకొ) మహంతో, మంత్రిపైణికొ, గుప్త, రాజదత్తధీమంతో (దత్తా శస్త్రభేద విద్యాబోధకుడు) మహాశస్త, పాఠకొ (అధ్యాపకుడు) అను బిరుదములు కలవు ఇవియన్నియు నుత్కళదేశ సంబంధం అని స్పురించుచున్నది. కరణములందు "శిష్టు" శబ్దము శ్రోత్రియులగుట గలిగినదని చెప్పబడినది. ఉత్కళదేశమునకు వీరేతెంచినపిదప ప్రభువులు సన్మానములంబడసి, గ్రామోద్యోగులుగ నుండి పట్టణనాయకొ అను బిరుదు కరణమనిన చేయువాడని యర్థము. అనగా గ్రామ సముదాయ కార్యనిర్వహకుడని భావము. వీరికింకను సుప్పుశావలనియు (లేఖి కోపజీవనులు) సుధన్వులనియు (కత్తుల చేత జీవనముచేయువారు) చండప్రచండయనియు బిరుదములు కొందరికి కల్గియుండెను వీరియందు ఎక్కుండ్రు వ్యవసాయ వృత్తి గలవారు. గణితశాస్త్ర విద్యానిపుణులు చిరకాల ముత్కళ దేశవాసులుగ నుండి అచటి వేషభాష నవలంబించినటుల దోచెడని (ఇంక కమలాకరభట్టు ప్రణీతంబగు చరణ వ్యూహమునందును హరికృష్ణశర్మ ప్రణీత బృహు జ్యోతి షార్ణవమునందును, బ్రాహ్మణోత్పత్తి మార్తాండమునందును, వీరి పూర్వగాధ లించుకగాననగు చున్నవి) పద్మపురాణ సృష్టిఖండమున బ్రహ్మ మానస పుత్రుడగు చిత్రగుప్తుడయోని సంభవుడయి జన్మించి ప్రాణుల సదసత్కర్మలను లిఖించులేఖరిగ యమునికడ నియమింపబడెననియు, అతండు దక్షప్రజాపతి సుతంబరిణయమై విచిత్ర గుప్తనిగననియు, అతండప్సరసయందు, మధురగౌడనాగర, నైగములను పల్వురు సుతులుంగనెనని యు గౌడుని సంతతివారు గౌడ బ్రాహ్మణులైరనియు వారినుండియే నా దేశము పేరొందెనని జెప్పబడినది. ఈ సందర్భమున చిత్రగుప్త శబ్దమున కర్థము

గార్గ్యము (లేక) అమ్యలెపుంగని చిత్రము అని అయియున్నది. బహుశః ఇది ఈ మహనీయుని యుపోగ్యనామమె. ఇటులేర్పడిన బ్రాహ్మణ శిష్టకరణ శాఖయందు "ఆంగీరస, ఆత్రేయ, ఉబుంకాయన, జౌలక, కశ్యప, కాలబవ, కుండిన, కౌశిక, గౌతమ చికిత, ప్రతీశ్వర, పరాశర, బభ్రువర్షి, యజ్ఞవల్క్యర్షి, వశిష్టర్షి, వాలకాయనర్షి, శంబర్షి శాండిల్యర్షి, శుంగర్షి, హరితర్షి, ఆలికేశ్వరర్షి, బృహదర్షి, భారద్వాజర్షి, మను ఋషి ముద్గలర్షి గోత్రములు 25 గానబడుచున్నవి. ఇంకను బ్రాహ్మణోత్పత్తి మార్తాండమను గ్రంధమున గార్గ్య, వత్స, భార్గవ, జమదగ్ని, కౌత్సక (లేక) కౌతుక విశ్వామిత్రపులస్త్య అగస్త్య గోత్రములు 8 గూడ వీరియందు గానబడుటలేదు. ఆయా గోత్రములు వేర్వేరు తావులందు చూడనగును. యివిగాక స్కాంధపురాణంలో బ్రహ్మఖండమందు 81000 సం।వాత పూర్వభాగములో శ్రీరాముడు శాసనపట్టప్రధానము చేయు సందర్భంన ఈ గోత్రీయులను ఎంచుకొని వీరిద్వారా యజ్ఞము చేయించినట్లున్నది. (వీరుత్ర్రవిద్యులు కుశిక, కౌశిక వత్స, ఉపమన్యు, కాశ్యప, కృష్ణఆత్రేయ, భారద్వజ, ధారినశౌనిక మాండవ్య, భార్గవ, పౌంగ్యవాత్స్య. లౌగాక్ష, గాంగాయన, గాంగేయ, శునక, శౌనిక ఇందలి వత్సగోత్రమే "శ్రీవత్స" గోత్రము వీరియందు 93 ఇంటిపేర్లు కలవందురు ఇంటిపేర్లు కొన్ని గ్రామ నామములుగా మారినందున యిప్పుడు లెక్కకు మిక్కిలిగా ఉండవచ్చును.

ఇంటిపేర్లు ఆంధ్రదేశమునకు జేరిన పిదప సంభవింప నోపు అందు పౌరుష నామబంధంగను గ్రామ నామముగను గన్పించుచున్నది. కొన్ని వారి పెద్దలపేరు చేరి యుంటి పేరుపై ఉన్నవి. శిష్టకరణ బ్రాహ్మణులు గౌడ సాంప్రదాయంబును విడువక వేదోక్తోపనయన వివాహాది పంచ సంస్కార కర్మలను, మతానుసరణ దేవపూజానానుష్టాన వ్రతంబులను సతతంబు చేయుచుందురు.

విద్యారంభము :— ఈ కర్మ ఉపాధ్యాయ కరణములె నొనర్చుట కధికారము కద్దని పరాశరస్మృత్యుక్తి కలదు. గాన నీ విద్యా గురువులచే తనే నీ కర్మ లోకంబునందు అనాసిద్ధముగ జరుగుచున్నది.

శ్లో॥ కాయస్థః శిష్టకరణః సంస్కారిణో యది
తదాతేయోగ్యతాము పూర్విద్యారంభేచ వైద్యజః

ఇది భవిష్య పురాణవచన ప్రమాణేన సంస్కారానంతరం కాయస్థ శిష్టకరణాది నాంవిద్యారంభే భవతి.

భవిష్య పురాణంలో శిష్టకరణములు విద్యారంభకర్మ చేయించుటకు విధి కనబడుచున్నందున వారలు ద్విజులనుటకు సందియంబులేదు. శిష్టకరణములు బ్రహ్మ ఋషి సంతానులై ఋషిగోత్ర ప్రవరలను గల్గి పంచసంస్కారాదికర్మలను వేదోక్తముగా జరిగించుకొందురు. వీరలార్యులు మొదట గంగానదీ తీరమందున్న నుత్కళదేశము నుండి కళింగదేశమునకు వచ్చిరి వీరలు సామవేదులు కాత్యాయన సూత్రములంజేసి ఆయా వేదములు సూత్రములచే కర్మ వేదోక్తముగా జరిగించుకొందురు. కాత్యాయినీ సూత్రజ్ఞులు గౌడ సాంప్రదాయకులగుటచే వారి యొక్క ఆర్యదేశాచార నడువళ్ళను విడువక ఆచరించు చుందురు. నేను అన్ని ఆచారములు విడిచి మూఢాచారములలో పడి శూద్రాచారముల్లకులోనై ఉన్నారనుట నిర్వివాదాంశము.

శ్లో॥ జాతి విప్రో దశాహేన ద్వాదశాహేన భూమి పః
వైశంపంచ దశాహేన శూద్రోమాసేన శుధ్యతి॥

మృతశూచికము బ్రాహ్మణులకు పది దినములు క్షత్రియులకు పండ్రెండుదినములు వైశ్యులకు పదునైదు దినములు శూద్రులకు నెల దినములు జరుగుచున్నవి. శిష్టకరణ ములకు మృతాశూచకము పది దినములలో శుద్ధమగుచున్నది. శిష్టకరణములు ఉత్కళ బ్రాహ్మణులగుటచే వీరికి ద్రవిడ బ్రాహ్మణులవలె గృహనామములు లేవు. గాని బిరుదు నామములు ఇంటి పేర్లుగాను. విస్తరించి కళింగ దేశమునందలి గ్రామములో వసించి యుండుటచే నాయా గ్రామనామములు ఇంటిపేర్లుగా వాడుకలోనికి వచ్చినవి. (అందుచే కొన్ని ఇంటిపేర్లు గలవారికి ఒకే గోత్రముగాను. కొన్ని గోత్రములవారికి ఒకే ఇంటిపేరు వాడుకలో ఉన్నవి. ఇంటిపేర్ల బట్టికాకుండా గోత్రములను బట్టి వివాహాది కర్మలుచేయుట ఉత్తమము)

విద్యలను గరుపుట, వ్రాయుట, చదువుట రాజసభలయందు విచారించు అసాధ్యకార్యంబులనుజక్క జేయు, గణితశాస్త్రములందు సూక్ష్మ బుద్ధిని కలిగి వర్తించుట (చిక్కు సమస్యలలో "గణిత మెరిగినట్టి కరణాల అడగవలయు" అని అన్నారు పూర్వికులు) ఇత్యాది ధర్మములచే "శిష్టి" అను భావముచే చిత్రగుప్త వంశస్థులయిన శిష్టకరణములు ఈ లోకంలో విఖ్యాతి పొందిరి.

శ్లో॥ కాయస్థ శ్చిత్రగుప్తాంశః। బ్రాహ్మణోపిగ సంశయః
నృపాణాం వ్యవహారాయ। సురశ్రేష్టిణ యోజితః॥

బ్రాహ్మణులైన కాయస్థ శిష్టకరములను ఇంద్రుడు భూపతుల వ్యవహారముల నిమిత్తము నియమించెను.

శ్లో॥ సూతా క్షత్రియ ధర్మాణి ధీమంతశ్చైవ కీర్తితః
తేషాం వై శస్త్ర భేదేన దత్తా శర్మేతి చేచ్యు

రాజులకు సర్జన వర్జనంబుల చేయుటచేత శిష్టకరణములు " ధీమంతో " అని శస్త్ర భేదవిద్యను గరుపుటచే శిష్టకాయస్థులు " దత్త " అనియు, శిష్టకరణములు "శర్మ" అని బిరుదులు వహింతురు. ఇంకను అనేక బిరుదావళులు కలవు.

శ్లో॥ మహాబుద్ధి తయాతితు మహాత్మానా అతి ప్రస్మృతః
స్వజాత్యుత్కర్షణ్యాంగతే శిష్టకరణ మతః॥ నపతః
ప్రాప్యశటికాం పట్టనాయకతం గతాః॥ శిష్యాధ్యయన
కారిత్వ నాయకః పరికీర్తితః కేతులోకే మహాఖ్యాతా
మహాపాస్త్యతాం మతః మహాయోగ్య త్రయం తితు
మహాపాత్రోతి యాచితః లగ్రిహణ ఇతదాతర్మదం
లభీతి మర్దలాః మృదంగవాదనాచంతు వీణావాదన వైదిక

మహాబుద్ధిమంతుడగుటచే " మహంతి " స్వజాతిలోను ఉత్కృష్ట సాధనంబు లంజేయుటచే శిష్టకరణంబులు రాజులకు పట్టాభిషిక్త వేళలందు పట్టు కిరీటముధారణ చేయించువారు గాన " పట్నాయక్ " శిష్యులకు విద్యగరుపుటచే "నాయక్" లోకమందు మంచికీర్తిని వహించుటచే " మహాప్రసస్తో " మహాయోగ్యులగుటచే " మహాపాత్రో " సంగీత మృదంగాది వీణలందు ప్రవీణులు గాన " వైణిక " అని ఇత్యాది బిరుదలతో శిష్టకరణములు ఈలోకమున సంచరించెదరు.

శ్లో॥ కాయస్థః శిష్టకరణాః బ్రాహ్మణె వైణసంనయ సధాచార
జనం వాత్వ రాజన్యహః మంత్రిణస్థితాః

శిష్టకరణములు ఉత్తమ ప్రవర్తనులై సద్బ్రాహ్మణులగుటచే వీరిని దేశాధిపతులు మంత్రులుగా నియమించుకొనిరి.

శుక్ల సంవత్సర " బంధుసేవ " రథోత్సవ మహాసంచికలలో
రావు సాహెబ్ శ్రీయుత గిడుగు వెంకటరామమూర్తి పంతులుగారు, B.A.M.R.A.N
బంధు ప్రశంసన అని వ్రాసిన వ్యాసమందు కొన్ని మచ్చు తునకలు :-

" నేను సంపాదించిన విద్యకు మూల ద్రవ్యమన దగిన భాషాజ్ఞానము, భాషాభి
మానము. నాకు కలుగజేసినవారు బొంతలకోడూరు శిష్టకరణాలు – బెహరా బైరాగి
పట్నాయిక్కు గారు. పర్వతాలపేటలో దుందుభి సంవత్సరంలో నేను పుట్టినాను. ఒక
బ్రాహ్మణుడు నాకు అక్షరాలు గుణింతాలు నేర్పినాడు. అప్పటికి నేను ఆరేళ్ళ వాడిని
పేర్లైన వ్రాయలేక పోయినందున బ్రాహ్మణ గురువు స్థానమందు పట్నాయికులను మా
నాన్నగారు నియోగించి ఆయన చేత నాకు చదువు చెప్పించినారు. ఆయన వద్ద నేను
చదువుకున్న కాలము రెండు సంవత్సరాలు. ఈ స్వల్పకాలంలో రెండు శతకాలు ఆంధ్ర
నామ సంగ్రహము, అమరము ప్రథమ ఖాండము నాకు కంఠస్థము చేసినారు. పెద్ద
బాలశిక్షలోని చిల్లర విషయములు అనేకముగా చెప్పినారు. పంచరాశికము దాకా లెక్కలు
కట్టటం నేర్పినారు. అప్పుడు వల్లించిన శ్లోకాలు, పద్యాలు కొన్ని ఇప్పటికిని జ్ఞప్తి
యందున్నవి.

విద్యలు నేర్చినవారిలోను, విద్యలు నేర్పినవారిలోను అగ్రగణ్యులు శిష్టకరణాలు
వీరిలో ఎన్నదగిన కవులున్నారు. ప్రాచీనాంధ్రభాష, వర్తమాన వ్యావహారికాంధ్ర
భాషలలో ఏది ఎట్టి రచనలలో వాడవలెనో శిష్టకరణాలకు బాగా తెలుసును. లౌకిక
వ్యవహారములు నిర్వహించడములో వీరికి చాలా నేర్పుగలదు. గణితము వీరికి కులవిద్య
వ్రాయడం, చదవడము అందరికి సహజ వ్యాపారములు. " శిష్టికరణము " అనే మాట
లోకములో రూఢిగా యున్నది. " శిష్ట " కరణము అని కొందరిప్పుడు వాడుతున్నారు
" సృష్టికరణము " యొక్క రూపాంతరము " శిష్టికరణము " అని నా ఊహ. లిఖనము
అత్యద్భుతమైన కళ ఒక దేశముయొక్క ఔన్నత్యము ఆ దేశములో వారి లిపిజ్ఞానమును
బట్టి నిర్ణయిస్తారు. మన దేశమందు " లిపికరణము " అభ్యసించినవారు కాయస్థులట
వారి మూలపురుషుని పేరు కాయస్థుడట. అతడే "లిపికారకు"డట దేవతల " కరణము "
చిత్రగుప్తుడు " యస్థు "ని కొడకట. చిత్రగుప్తుని తమ్ముని కొడుకులుగా బోలు కరణాలు
ఓఢ్ర దేశమందున్న పట్టనాయకులు గంజాం విశాఖపట్టణం జిల్లాలోని పట్నాయకులు ఏక
కులమువారే కావలెను. " మన దేశములో లిపికరణం అయిదువేల సంవత్సరముల
క్రిందటనే వాడుకలో ఉండేదని పరిశోధకులు ఊహించినారు. ' పూర్వకాలమందు
చదవడము, వ్రాయడము కష్టసాధ్యమైన కళగాను వృత్తి విద్యలుగాను, కులకర్మలుగాను
ఉండేవి. కాని అంతకంతకు అవి ప్రజలలో వ్యాపించి సర్వజన సామాన్య మవుతున్నది
లిపికరణము అతిమానుషమైన సృష్టి. చతుర్విధ పురుషార్థ సాధకమైనవిద్యలు గ్రంథస్థమై
నిలిచి ఉండడమునకు లౌకిక వ్యవహారం చక్కగా జరగడమునకు అనుకూలించిన కళలు

తాము అభ్యసించి ఇతరులకు నేర్పి చిరకాలము దేశసేవ చేస్తూఉండిన శిష్టకరణాలు దేశ బంధువులు ప్రశంసాపాత్రులు వారు చేసిన ఉపకారము మరచిపోకూడదు.

శ్రీయుత డాక్టరు బుర్రా శేషగిరిరావు పంతులు గారు M.A.P.H.D ఆంధ్ర భారతీ తీర్థ ప్రధాని "బంధుసేవ రజతోత్సవ వేడుకలో "కళింగరాజ్యము శిష్టకరణములు అని ప్రచురించిన దానిలో ముఖ్యముగా "ఈ వ్యాసము కూడ ఆంధ్రభారతీ తీర్థ రాజ విద్యా విభాగము పక్షమున దేశ చరిత్రాన్వేషణ రూపంగ వ్రాయబడుచున్నది." శిష్ట కరణములు నిర్దేశింపబడిన ఈ కులమువారికి "సృష్టికరణములని వ్యావహారిక నామము వీరు రచించినట్టియు, కృతి పొందినట్టియు గ్రంథములలో కనబడుచున్నవి. వీరి గ్రంథములలో "చిత్రగుప్త" కులమనియు నిర్దేశము కలదు. (గండేపల్లి గుర్రప్ప కవిగారి రామరసామృత సింధురామాయణములోను బెహరా రామకృష్ణకవి గారి నలచరిత్రలోను, పాత్రేటి అప్పయ్యమంత్రి కృతినొందిన గౌతమీ మహాత్మ్యములోనిది. గౌరీ సంవాదములోనిది. అనేక ఉదాహరణలు చూపి శిష్టకరణములు చిత్రగుప్త వంశము వారు గౌడ బ్రాహ్మణులని నిరూపించిరి.) సృష్టికరణ నిర్వచనము (ఒక కవిగారు వ్రాసిరి)

కం॥ వనజ భవుడాత్మ కల్పిత। మునుసై నెగడొంద
విశ్వమున బరిశీలించి పదుమదిగోరి నిజాలో।
కనములబుట్టించె సృష్టికరణములాగిస్॥

"కరణములలోన సృష్టికరణముల జూండస్ అనుటచే నీ కరణకులజులలోని తరశాఖలవారు కలరని తెలుచున్నది.

రాజకార్య నిర్వహణత గూర్చి కొన్ని ఉదహరణలు :-

పాండిత్య విశేషములు :- "సృష్టికరణ కవులు రచించిన గ్రంథములను బట్టి వారి సాహితీ నైపుణ్యంను పాండిత్య విశేషములను తెలియగలవు" ఒక్క విశేషము మాత్రము ప్రశంసనీయము. వీరిలో ఉత్కళ భాషలో పాండిత్యము సంపాదించిన వారు అందలి విలువైన రామాయణమును రామరసామృత సింధువును తెలుగుచేసి యాంధ్రభాషకు నూతనాలంకారముల గల్పించి ధన్యతగాంచిరి. ఇది యునుత్కళాంధ్ర వ్యతిరేకమైన కళింగరాజ్య చరిత్రమున నొక గణనీయాంశమై యున్నది. బ్ర॥ శ్రీ॥ ఆంధ్ర విద్యా వాచస్పతి శతావధాని కొమ్మూరు సంగమేశ్వరకవి గారు బంధుసేవలో రజతోత్సవ

సంచికలో " శిష్టకరణములు " అని వ్రాసిన వ్యాసమందలి కొన్ని ఉదాహరణలు.

భారతదేశమునందు చర్చింపబడుచున్న పలువిధములగు సమస్యలయందు పాల్గొని తను ధనముల ధారవోయుచున్న ప్రధాన కులములయందు శిష్టకరణకుల మొక్కటియని త్రికరణశుద్ధిగా నొప్పుకొనక తప్పదు.

శిష్టకరణములను వాక్యమువలన శిష్టులు కాని కరణములెందరో యుండినట్లా నామమే డాంకారధ్వనిని ప్రయోగించు చున్నది. శిష్టకరణములు శిష్టకరణములనిగాక కరణములని వ్యవహారముతోడను ఉత్కళ బ్రాహ్మణులని గ్రంధస్థంన జూడబడుచుండిరి ఆంధ్రదేశ రాజులతో మైత్రినెరపుచునమాత్యులై ఉపాధ్యాయులై గంజాము విశాఖ మండలముల ద్వయస్థాంధ్ర జనులకాంధ్ర భాషను గరిపి శాశ్వితోపకార మొనర్చిన ఈ పవిత్ర గౌధబ్రాహ్మణుల (శిష్టకరణముల) కాంధ్రులెంతయు కృతజ్ఞులు.

అడిదము సూరన్నకు పూర్వము విశాఖపట్టణ మండలమునగాని గంజాము మండలమునగాని ఆంధ్రులలో కవిత్వము చెప్పువారున్నట్లు కనిపెంచదు. శిష్టకరణములలో మాత్రము సుమారు 200, 300 సంవత్సరములకు పూర్వము నుండియు తెలుగునందు మహాకవులున్నట్లు బలవత్తర ప్రమాణములున్నవి. శిష్టకరణకులజనితులగు కాళిదాసాది మహాకవులమాట నేనిపుడు పేర్కొన స్థలాభావమున విడిచి పెట్టుచున్నాడను కుప్పేశ్వర స్వామి దివ్యాలయంతో నలరారు కుప్పిలిపురము కృష్ణదేవరాయుని కాలము నుండియు విద్యాపీఠముగా నుండెడిది.

" సంస్కృతమున వచనకావ్యమగు కాదంబరి వ్రాసిన బాణకవికంటె నాంధ్ర లోకమున నాంధ్రగద్య రామాయణమును వ్రాసిన గోపీనాధకవికి ప్రథమ గౌరవమిచ్చి తీరవలెను. ఈ కవి ఇంటిపేరు దొంకాడవారు " ఈ శిష్టకరణశాఖయందు సుమారయిదు వందలమంది యాంధ్రకవులు అందునూర్గురకు మించు ప్రబంధకవులు గల్గి ఆంధ్రభాషా యోషా మణిపాద వంకేరుహద్వందమున ఆంధ్రగ్రంధ కుసుమములచే పూజించిరనుట నిర్వివాదాంశము. ఈ గ్రంధములుగాని కవుల యొక్కగాని జీవితములు చరిత్రా ముఖమున నుండ మిక్కిలి దుఃఖము కలుగుచున్నది. రావుబహద్దూరు కందుకూరు వీరేశలింగం పంతులుగారును గురజాడ శ్రీరాములు గారును విశ్వ బ్రాహ్మణ పూర్వ కవులంబోలె శిష్టకరణ కవులను గూడ నియోగితెగలో చాలా భాగము చేర్చివేసి విమర్శలకు వశంవదులైయున్నారు, కవి చరిత్రమును ప్రకృతకాలమున వ్రాయనున్న

బ్రి॥ మా మిత్రులు శేషాద్రిరమణ కవులు కూడనట్టి తప్పుత్రోవనే త్రొక్కినట్లు వారి వ్యాసమునను దానికివేరొకరి సమాధానంవలనను గ్రహించియున్నాడను. ఇట్టిపట్టుదలలను స్వకులవిమర్శకులు పని కలుగజేసుకొనవలసినదిగా మనవి చేయుచున్నాను.

" పూర్వుల యొక్క ప్రతిష్ఠ నిలుపగల కవులీకులముయందు నేటికినీ విరాజిల్లుచుండుట 'సంతోషదాయకమైనను తన పద్యరచనచే పండితుల మెప్పునకు వశంవదుడైన "సూరి గ్రామణి" కవితా సౌకుమార్యతచే స్వీయపరకీయ కుల మహాసభల యందు విరాజిల్లిన యాలంకారికమూర్తి యగు మన్మిత్రుడు బ్రి॥ దుర్గమహంతి సీతారామశర్మ గారి యొక్క కవితా సుధారసధారలచే తృప్తినొందని యాంధ్రుడును మచ్చుగొనిన పత్రికలును గాంచమని చెప్పుట చమత్కారవాక్యము కాదు.

శిష్టకరణ మహాకవులు అనేకమంది ప్రముఖ కవుల గూర్చి వ్రాసిరి
అందొక ఉదాహరణ :–

ఒక కథయందును గూర్చి వినవచ్చు చున్నది. పూర్వులమాట యట్లుండ అడిదము సూరకవి కాలమున కుప్పిలిలో కవిమండలమున నలుబదిమంది మహాకవులుండెడివారట సామాన్యముగా తదితర జాతులను కవిత్వము చెప్పెడు నాచారముండెడిదట చూడనై సూరకవి కుప్పిలి జననట పండితకవుల విద్యామహత్తర శక్తికి నబ్బురమంది కవితాచర్య యందోడిపోయి పారిపోవుచుండ ఒక గాడిద తనదెసబరుగెత్తుకొని వచ్చుచుండన దరిపడి ఉ॥ గాడిద నీవు మంగవివిగావు గదా యను మానమయ్యేడిన్. అను పద్యపాదమును చదివెనట. ఆ గాడిదలగాయు చాకలివాడొకడు ఆశువుగా

ఉ॥ నాడును నేడు శిష్టకరణ ప్రవరుల్ కవి సింహులన్నయా వాడుకమాషవచ్చితవ పట్టును వీడి తొలంగిపోయె నెవ్వాడల సూరనాట్యకవి వర్యునిదాకిత వెంతదానివె గాడిద నీవునున్గవివి కావుగదా యనుమానమయ్యేడిన్ అని పూరించిన రజకుని యాషువును విని మరి ఎటునుండచనదని సూరకవి తొలగిపోయెనట. ఇట్టి కవిపుంగవుల గ్రంథరత్నము లేమియయ్యెనో పరమేశ్వరునకు తెలియవలసి యున్నది.

ఆచారములు : వీరు వేద వివాహితమగు కర్మలచే ప్రకాశించుచున్నారు. జాతాశుచి మృతాశుచి. శుభ శోభనములయందు గౌడులలో వైదిక బ్రాహ్మణులకే విధులుగలవో ఆయావిధులలో తేజరిలుచు ఏతత్కర్మలను జరుపుకొను చున్నారు. షోడశకర్మలయందు సనాతన ధర్మములయందు వారి బ్రాహ్మణత్వము సార్థక పరుచుచున్నది. బ్రాహ్మణ

రక్తము గల ఈ వ్యక్తులు పరిపూర్ణ మేధానిధులు గనుకనే సకల రాజకార్యములందు తమ యప్రతిహత శక్తి నాయాకాలములయందు భారతీయులు మరువనట్లు నెరవేర్చుకొని తమ యశోచంద్రికలదిగ్దంతి దంతకాంతులకు విందొనర్చిరి.

అమాత్యులు : యుగంధర చాణుక్యులను, తిమ్మరస రామమంత్రులనైన జీవికింగొవ ఈ శిష్టకరణ కులజనితులగు మహామంత్రుల చరిత్ర మెరుగని ప్రపంచ ముండదు.

సీ॥ అవనీ సురులకగ్రహారంబులిడి కీర్తి
గనె మాడుగులను లింగన్న మంత్రి
తనవారు పెరవారలను భేధమెరుగడ
న్నాకపల్లి సచివుడానంద మంత్రి
దానరాధేయుఁడై ధాత్రి గీర్తినిగాంచె
శృంగరంబున గృష్ణమంత్రి
రాజతంత్రములన్ విరాజితుండగుచు
విజయపురిన్ మనె నరసయ్య మంత్రి
పలుమారు చీపురుపల్లి భూపాలు సం
రక్షించివెల్గె దాలయ్య మంత్రి
సచ్చిల్పులకు మొఖాసాలిచ్చి పాల్గొండ
రావించెను. పరశురామ మంత్రి
హరిపాద భక్త దేవాలయంబులనిచ్చె
నైదు బొబ్బిలిని రామయ్య మంత్రి
స్వకులాభివృద్ధికై సర్వస్వమర్పించె
పాలూరు దివాను నర్సయ్య మంత్రి
పారితోషికము పండితుల కొసగె
నెయ్యమ్ముతోడ చిట్టయ్య మంత్రి
కృతులగైకొని కవిహితుడయ్యె చెముడు భూ
రమణ మోత్రులను జయరామ మంత్రి
మాన్యులొ బుధుల సన్మానించి మక్కువన్
వెయ్యారులిచ్చె నీలయ్య మంత్రి

బెలగాము రాజ్యమ్ము విభుడు కోల్పోవ నె
ప్పటి దెచ్చియిచ్చె నరసయ్య మంత్రి
సంగమవంశ సంస్థానంబు నందుండి
సర్వ మేలెను రామసామి మంత్రి
చాణుక్యునిన్ మించు చాకచక్యముతోడ
దనరె మేరంగిని దానమంత్రి
భాషాభివృద్ధికై పలుపాట్లుపడి మన్య
నాథుగొల్చెను గోపీనాథ మంత్రి
అర్థులకెల్ల నిష్టార్థంబుల నొసంగి
ఘనత వహించె లింగన్న మంత్రి
రాజాధిరాజు ఔరాయన సిర్లాము
రాజుగావెల్గెను రామమంత్రి
కువలయాధిపుల మొ్రిక్కుల గైకొనుచు శ్రీశా
కులమును బాలించె గూర్మ మంత్రి

గీ॥ అంతియెగాక సకల విద్యారహస్య
కోవిదులు రాజ్యపాలనా కుశలులర్థి
కల్పవృక్షంబులగు శిష్టకరణమంత్రి
వరులచరితముల్ వ్రాయనెవ్వరి తరంబు

రాజకీయ ఆర్థికసారస్వతాది విధులయందు వెనుకబడ్డ కులములతోపాటు ఈ కులమును సక్రమోన్నతి గాంచకుండినచో భారతదేశము సహజాభివృద్ధి నొందదని చెప్పుట నిరతిశయోక్తి.

## కులతత్వము

( బంధుసేవ పత్రిక – రథోత్సవ సంచిక – శిష్టకరణ కులేతిహాసం
శ్రీమాన్ దుర్గమహంతి శీతారామశర్మ కవి మహాశయులు )

కులభేదములు మన భారతదేశమందునే కలవని పెక్కురు భావించుచుందురు గాని నాగరికత గల దేశమందును గూడా నీ కులతత్వమేదో యొకానొక రూపమున నుండియే యున్నది. నాగరికతయందగ్రిగణ్యులని భావింపబడుచున్న పాశ్చాత్యులు గూడా

నీ కులభేదముల నేదోయొక రూపమున బాటించుచునే యున్నారు. ఐననూ మన భారత దేశమునందే భేదములు పాటించబడుచున్నటుల మరి యే దేశమునందు గూడా పాటింపబడు చుండలేదనుట యదార్థమునకు దూరము కానేరదు. ఇంచుమించు 2250 యేండ్లకు పూర్వము మన దేశమునకేతెంచిన గ్రీకు రాయబారియగు మెగస్థనీసు అప్పటికే మన దేశమునందు 120 జాతులున్నటుల వ్రాసియుండ యిప్పుడుమన దేశమందెన్నివందల జాతులుండునో గణింప నెవరి తరము? ఇట్టి కులతత్వము యొక్క యదార్థ స్వరూపము నామూలాగ్రమున సంగ్రహముగనైన తెలిసికొనినచోమనకు గల ఈ భ్రమ కొంతవరకు తొలగుననియే నమ్మెదము.

## హిమ ప్రళయము

ఆర్యులు మధ్యాసియా నుండి నానా దేశములకు విస్తరిల్లిరనియు అందొకశాఖ భారతదేశమున స్థిర నివాసముగ గొనెననియు జెప్పుట సర్వసాధారణ విషయము కీ॥ శే॥ తిలకు మహాశయుడు తన యపూర్వ పరిశోధనమువలన నార్యులుత్తర ధృవ నివాసులని సప్రమాణముగా స్థిరకరణమొనర్చెను. ఉత్తర ధృవమనగా భూ గోళము యొక్క యుత్తరకొన. వేదములయందుత్తరధృవ ప్రశంసకానవచ్చుచుండుటచే నయ్యవియుత్తర ధృవ ప్రదేశమునందే రచింపబడి యుండునోపునని విమర్శకులూహించుచున్నారు. ఋగ్వేదమందలి సంధ్యావందనము మనమిప్పుడు పఠించుచున్న సంధ్యావందనమువలె గొలది సేపటిలోనే ముగియునది గాక యించుమించు 24 గంటలకాలము దనుక స్తోత్రింప దగిన సంధ్యా ప్రార్థనమై యున్నది. సంధ్యావందన పఠనమే 24 గంటల కాలమగుచున్నప్పుడహూరాత్రముల పరిమానమెంతయుండునో యూహింపవచ్చును. కావుననే 6 మాసములు పగలు రాత్రి పరిమాణముగల యుత్తర ధృవ ప్రదేశమే వేదరచన కాలవాలమైనదనుట విశ్వసింప దగియున్నది. ఈ రీతినార్యులుత్తర ధృవ నివాసులైయుండ గొంత కాలమునకు హిమప్రళయము తటస్థించెను. ఈ హిమప్రళయమిప్పటి 10,000 సంవత్సరములకు పూర్వము సంభవించి యుండెననీ నిర్ణయించిరి. గాని కాలనిర్ణయమును గూర్చి యింకయు సందేహములు కలవు. హిమ ప్రళయమును గూర్చి శతపథ బ్రాహ్మణమునందిట్లు వర్ణింపబడియున్నది.

మం॥ సహిజ్యేష్ఠ వర్ధతేధేతిసమాం తదౌఘ
ఆగంతాతన్నావము పకల్ప్య ఉపాసాసై జౌఘ
ఉత్థితేనావమాపాద్యాసై థింత తస్త్వాపారయితా
స్మీతి........జౌఘే హతాః సర్వా ప్రజాః నిరూపాహ......

మరియు నీ హిమప్రళయమును గూర్చి యే పారసీకవేదమగు జెండావేస్తాలోను గ్రీకు పురాణములందును వర్ణింపబడి యుండుటయే గాక సమస్తదేశముల యందలి పురాణ గ్రంథములలోగూడ నొకించుక బేధముతో గానవచ్చుచుండుటచే మన పూర్వులగు నార్యులేగాక పారసీక. గ్రీకు మున్నగు విదేశీయ ప్రజలయొక్క పూర్వులు కూడా మన పూర్వులతో పాటుగా నీ.హిమ ప్రళయమందలి కష్ట పరంపరల ననుభవించి యున్నారు. అక్కాలమున మన పూర్వులును వారి పూర్వాఖను గూడా నొక్క ప్రదేశమందే వశించి యుండి కష్టసుఖములయందు సమభాగులై యుండిరనుట నిస్సందేహము మీద నుదహరింపబడిన కారణములబట్టి గమనించినచో నేడు ప్రపంచనంగల సకల మానవ సంఘములును బూర్వమొకేతెగకు జేరినవై యుండెననుట వింతగా దోపదు అంతియే గాక నాహారవిహారములందు గూడా బరస్పర సంబంధము కాన్పించుచుండుటచే నీ వాదము మరింత ధృవమగుచున్నది. శ్వేతవర్ణులనబడు నింగ్లీషు, జర్మనీమున్నగు విదేశీయులకును భారతదేశమందలి యార్యులకును వర్ణాచార ధర్మములయందంతగా భేదము కానరాకున్నది. భరతఖండమునుగల చాతుర్వర్ణ్యములలో బ్రహ్మ క్షత్రియ వైశ్య సంఘములు మాత్రమే యార్యులనబడుచు తక్కువగల వారల నార్యులనియు ద్రావిడులనియు, దస్యులనియు బేర్కొనబడి యున్నారు. ఇందువలన

| 1. పాశ్చాత్యులు | 2. ఆర్యులు | 3. అనార్యులు |
|---|---|---|
| (అ) దేహచ్ఛాయ శ్వేతము | (ఎ) బ్రహ్మ<br>(బి) క్షత్రియ<br>(సి) వైశ్యజాతులు<br>తెలుపు, పసుపు. ఎరుపు పచ్చని దేహఛాయగల్గి యున్నారు. ఈ మూడు రంగులు నించుమించు శ్వేతవర్ణ సమానములు | కృష్ణవర్ణము |
| (ఆ) మాంసభక్షకులు | మాంసబక్షకులు | శాఖాబక్షకులు |
| (ఇ) ప్రథమున వ్యక్తి యొక్క పేరున పిదప ఇంటిపేరు తత్సంభందమగు సంజ్ఞ, | డిటో | ఇందుకు వ్యత్యస్తము |

ఈ విధముగా హిందూదేశమందలి యార్యులకును పాశ్చాత్యులకును ఆచార వ్యవహారము లలో సామ్యము కనబడుచున్నది. అనార్యులు మాత్రమందు భిన్నముగా గన్పడు చున్నారు. మనమిపుడు గోమాతయని గౌరవించుచున్న గోవును బూర్వకాలమందు నందార్యఋషులు కూడా నిరాతంకముగా భుజించు చుండెడివారనియు, గృహమునకతిథి యేతెంచినచో గోమాంసమును వండిపెట్టుట యొకానొక గౌరవ చిహ్నముగ బరిగణింపబడు చుండెననియు, అందువలన నతిథికి గోఘ్నుడను బిరుదము లభించినదనియు గ్రంథ ప్రమాణములు గానవచ్చుచున్నవి. ఆవులను వధియించి దవాలంభనము గోమేధమనెడు క్రతువుల నొనర్చుచు నా మాంసమును భుజించుచుండునటుల బెక్కు దృష్టాంతములు కలవు. ఇందువలన మనకు తెలియునదేమనగా శ్వేతముఖులెటుల గోమాంసమును భుజించు చున్నారో. అటులనే ప్రాచీనార్యులు కూడా గోమాంసమును భుజించుచుండిరి రానురాను ఈ గోమాంసాచారము మారిపోయి గృహమునకతిథి యేతించినచో గోమాంస మును వండి పెట్టుటకు బదులుగ మధుపర్క పూర్వకముగా గోవును దక్షిణగ నిచ్చుటయే గౌరవముగా బరిగణింపబడి గోహత్య మహాపాతకమని శాసింపబడినటుల పౌరాణిక ప్రమాణములు గానవచ్చుచున్నవి. మరియు నార్యుల మాతృభాషయగు సంస్కృత భాషయును పాశ్చాత్యుల మూలభాషయగు లాటిన్ భాషకును సన్నిహిత సామరస్యము కాన్పించు చున్నందున నీ సిద్ధాంతము మరింత దృఢమగుచున్నది. ఋగ్వేదమునందు

శం। నం॥ కరతి। అర్వతే। నగమ్
మేషాయ। మేష్యే। నృభ్యః। నార్భ్యః। గవే
ఋ॥ త్వ॥ 43 సూక్తము

తా॥ : మా గుర్రములకును, పొట్టేళ్ళకును, గొర్రెలకును, మగవారికి, ఆడువారికిని సులభముగా బొందదగిన సుఖమును రుద్రుడొసంగు గాక॥ ఈ సూక్తమువలన మనము గ్రహించునదేమనగా నార్యులు గుర్రములు, గొర్రెలు మొదలగు పశువుల మందలను గలిగియుండిరని కదా! ఆర్యులు పశువుల మందలతోడనే భారతదేశమునందు ప్రవేశించి నటుల జర్మన్ దేశీయులు కూడా ప్రథమమున పశువుల మందలనే మేపుకొనుచుండెడి వారని యాదేశ చరిత్ర నాక్రోశించుచున్నది. మన పురాణములందు పేర్కొనబడుచుండు సప్తద్వీపములు, నవఖండములు మున్నగు భూభాగములన్నియు నిప్పటి విదేశములకే యనువర్తించు చున్నవి. ఇన్ని ప్రమాణములను బట్టి పర్యాలోచించినచో హిందూ దేశమందలి యార్యులును విదేశీయులగు పాశ్చాత్యులును పూర్వకాలము నందొక్కతెగకే

చెందియుండిన వారనియు గాల క్రమమున తమతమ సెలవులు తప్పుటచే భిన్న భిన్న జాతులుగ బరిగణింపబడి దేశకాల పాత్రముల ననుసరించి భిన్నాచారములకు లోనయిరని విశ్వసింపక తప్పదా

ఆర్యులలో నొకశాఖ యుత్తర ధృవము నుండి బయలవెడలి మధ్యాసియా మార్గముగ నీ భరతఖండమున బ్రవేశించెను గంగా సింధూ బ్రహ్మపుత్రాది పావననదీ జలములచే సుభిక్షమైయున్న యుత్తర హిందూస్థానమే యార్యులకు నివాసయోగ్య మయ్యెను. అదియే యార్యావర్తము. ఆర్యులు రాక పూర్వమే దేశమందెల్ల యెడల నాటవికులు వ్యాపించియుండిరి. ఆటవికులు స్వాధీనమందున్న ప్రదేశములను నార్యులాక్రమించుటచే నాటవీలకును యార్యులను నెడతెగని యుద్ధములు సంభవించుచుండెను పూర్వయార్యులెల్లరు నొక్కజాతి వారలేయయ్యెను ఈ యుద్ధసమయముల యందు వేరు వేరు జాతులుగ [ సంఘములుగ ] విభజింవబడక తీరవదికాదు. భయంకర యుద్ధములు సంఘటిల్లునపుడు శత్రువుల నెదుర్కొని పోరాడువారలెవ్వరో కుటుంబసంరక్షణము నకై నియోజింపబడు వారెవ్వరో నిర్ణయింపబడవలెను గదా: అందువలననే జ్ఞానదాయక మగు విద్యా ప్రచారమున కొకతెగయును శత్రుసంహారముకాక తెగయును, జీవనోపాదు లగు కృషి కృషిగోపాలమునములకొక తెగయును, ఈ విధముగ నార్యసంఘమునందు నీ మూడు నుపసంఘములుగా జనంచినవి. అవియే బ్రహ్మక్షత్రియ వైశ్యజాతులు ఆర్యులలో నెవ్వడైనా నీ మూడు వృత్తులలోనే వృత్తి ననుసరించ నా తెగయందు జేర వచ్చును. కొన్ని దినములొక జాతిని చేరియుండువారు తనకిష్టమగుచో మరియొక వృత్తిని గైకొని తత్సంబంధమగు జాతియందు జేరవచ్చును. ఈ మూడు తెగలయందును జేరనర్హముకాని వారలెల్లరును శూద్రులుగా బరిగణింప సేవకావృత్తికై వినియోగింవబడిరి ఈ విధముగ సంఘనిర్మాణము జరిగిన పిదప క్రమక్రమముగ నుత్తర హిందూస్థాన మంతయు నార్యులచేజిక్కి యార్య వర్తమయ్యెను. అ నార్యులెల్లరూ దక్షిణ ప్రాంత ములకు తరుమబడిరి. ఆర్యా వర్తమునకును, దక్షిణ హిందూస్థానమునకు వింధ్య మహా పర్వత పంక్తియే సరిహద్దుగా యేర్పడెను.

## వర్ణ పరివర్తనము

ఆర్యులెల్లరు పూర్వము బ్రాహ్మణజాతికే చెందినవారలయ్యెను వారు హిందు దేశమందడుగిడిన పిదప విచ్చటి పరిస్థితుల ననుసరించి మూడు జాతులుగ విభజింప బడిరని చెప్పియుంటిమి. అట్లు విభజింపబడుటచే బ్రతివాడును వృత్తి ప్రాధాన్యమును

కట్టి యేదోయొక జాతియందు జేర్చబడు చుండెను. ఐనను ఈ మూడు జాతులలో కర్మాధిక్యతనుబట్టి బ్రాహ్మణ సంఘమునకే యగ్రగౌరవము లభించుచుండెను. జపతపో నియమ వృత్తి గలిగి ధర్మాప్రచారమును గావించుచూ లోకకళ్యాణమునకు పాటుపడు చుండుటచే బ్రాహ్మణుడు తక్కిన మూడు సంఘములు వారిచే పవిత్రుడుగా నెంచబడు చుండెను. ఎట్టి వాడైననూ క్షత్రియగనో, వైశ్యుడుగనో చేరుటకు వీలుండెడిది గానీ బ్రాహ్మణుడుగ నెన్నుకోబడుట దుర్లభమైయుండెను. కారణయేమన నియమానుష్టానము సాత్విక గుణము, సర్వభూతదయా పరత్వము, సత్యప్రవర్తనము మున్నగు సద్గుణములను బ్రతియొక్కడు నలవరచుకొనక పోవుటచేతను అటుల నలవరచుకొనిన వారలైనను స్వల్ప సంఖ్యాకులగుటచేతను బ్రాహ్మణ సంఘమే చిన్నదైయుండెను. ఐనమా నడుమ నడుమ గొందరు బ్రాహ్మణ వృత్తినవలంభించి బ్రాహ్మణ సంఘమునందు జేరుచుండిరి బ్రాహ్మణుడెవ్వడైన దన నియమానుష్టానముల ననుష్టింపన శక్తుడగుచో నా సంఘము నుండి తొలగింపబడి వేరొక సంఘమునందు జేర్చుకొనబడుచుండెను. ఈ విధముగా వర్ణ పరివర్తనము జరుగు చుండెను. విశ్వామిత్రుడు, దేవాపి, అరిష్టసేనుడు మున్నగు క్షత్రియులు కర్మాచరణంవలన బ్రాహ్మణసంఘమునందు జేర్చుకొనబడిరి క్షత్రియుడగు నభాగుడు వైశ్యకన్యను బెండ్లియాడి వైశ్యుడయ్యెను శుక్రుని కుమార్తెయగు దేవయానియనెడు బ్రాహ్మణకన్య క్షత్రియుడగు యయాతి మహారాజును బెండ్లియాడెను వశిష్టమహర్షి చండాల స్త్రీని బెండ్లియాడెను, కవషుడను దాశీ కుమారుడు బ్రహ్మర్షి యయ్యెను క్షత్రియుడగు గర్గుని వంశము బ్రాహ్మణ వంశమయ్యెను, నికృష్ట జాతుల యందు జనించిన పెక్కురు తమ కర్మాచరణమువలన మహర్షులుగ బరిగణింప బడిరి ఇవ్విధముగనొక సంఘమునకు చేరినవాడు కర్మనుబట్టి మరియొక సంఘమునకు జేర్చ కొనబడుచుండెను కావుననే బ్రాహ్మణుడు క్షత్రియుడగుటయు, శూద్రుడు బ్రాహ్మణుడగుటయు మొదలుగాగల మార్పులు తటస్థించుచు శాస్త్రాచారములంబట్టి సర్వజనాంగకారములగు చుండెను.

## బ్రాహ్మణ శాఖలు

ఆర్యావర్తద్రావిడ (దక్షిణ హిందూస్థానము) దేశములకు వింధ్య పర్వతము ముఖ్యమైన సరిహద్దుగా యేర్పడెను ఆర్యానార్య యుద్ధములు కూడా క్రమక్రమముగా శాంతించిన పిదప నీ రెండు దేశములకును రాకపోక లారంభమైనవి. ఆర్యులలో నగస్త్యుడు, గౌతముడు మున్నగు వారలు దక్షిణదేశమునకు వలస వచ్చి, యిచ్చటనే

స్థిరనివాసములను కుదుర్చుకొనిరి. ద్రావిడులగు హనుమదాదులార్యభాషభ్యసించి యా స్సాంప్రదాయములలవరుచు కొనిరి, ఈరీతిగా నార్యనాగరికత క్రమక్రమముగా ద్రావిడ దేశమందు వ్యాపించెను. పెక్కురు ద్రావిడు లార్యమతము (వైదికమతము) నవలంబించి నాటిమండి నార్యాచార్యములను స్వీకరించిరి, అట్టివారిలో ప్రథములు ద్రవిడ బ్రాహ్మణులు. ఆర్య బ్రాహ్మణులలో దేశభేదములంబట్టి పంచగౌడులని యెటుల నిర్ణయింపబడినదో యారీతినే ద్రావిడ బ్రాహ్మణులందు గూడా పంచద్రావిడశాఖ లుత్పన్నమైనవి.

పంచగౌడులు :— 1) సారస్వతులు 2) కన్యాకుబ్జులు 3) గౌడులు 4) ఉత్కళులు 5) మైథిలులు.

పంచద్రవిడులు :— 1) మహారాష్ట్రులు 2) ఆంధ్రులు 3) ద్రవిడులు 4) కర్ణాటులు 5) ఘూర్జరులు.

ఇందు పంచగౌడులే యార్యశాఖకు జెందినవారలు, శాఖాభక్షకులగు నీ ద్రవిడు లెప్పుడార్యుల యొద్ద బ్రాహ్మణత్వము స్వీకరించిరో నాటిమండియు వీరార్యులవలే పశుపక్ష్యాది మాంసములను దినుటయు యజ్ఞ యాగాదికర్మలవాచరించుటయు జరుపసాగిరి ఆర్యభాషయగు గీర్వాణవాణి నభ్యసించిరి. వేయేలవీరలు పూర్ణముగ నార్యాచారములను స్వీకరించి తాము కూడా ఆర్యులమే యను నంతటి మహోన్నత స్థితికివచ్చిరి తత్పూర్వం ద్రవిడులయందు జాతినిర్ణయము లేకుండెను. గాని ప్రాచీనము నుండియు క్షత్రియ వృత్తినవలంభించెడి శూరజాతులును వైశ్యవృత్తి నవలంభించెడి కోమటి జాతియును గలవు.

## గోత్రములు

" అపత్యం పౌత్ర ప్రభృతి గోత్ర " మని పాణిని మహర్షి వచించియున్నారు అనగా పౌత్రుని మొదలుకాగల సంతానము గోత్రమనబడు చున్నది లేక " సప్తానాం ఋషీణాం అగస్త్యాష్టమానాం యదపత్యం తద్గోత్రమిత్యుచ్యతే " అనగా నగస్త్యుని నెనిమిదవ ఋషిగాగల సప్తర్షులసంతానము గోత్రమనబడుచున్నది. కాశ్యప గోత్రమనగా కశ్యప మహర్షి సంతతికి చెందినవారని తత్పురుష సమాసార్థము ననులేక గశ్యపుని కూటస్థుడుగా గలవారని బహువ్రీహి సమాసార్థమునను జెప్పవచ్చును. బ్రాహ్మణులెల్లరు

సప్తర్షుల పారంపర్య సంతానమునకు జెందినవారని పెక్కురభిప్రాయ పడుచున్నారు సూర్యుని కూటస్థునిగాగల సూర్యవంశ క్షత్రియులెటుల పెక్కులక్షల పరిమాణమును దుర్నిరీక్ష్యమాన ప్రకాశమునుగల సూర్యుని సంతానమగుదురో యాలాగుననే సప్తర్షులను కూటస్థులనుగాగల ద్విజులుకూడా సప్తర్షుల సంతతికి జెంధినవారలగుదురు. శుద్ధద్విజులగు క్షత్రియ వైశ్యులను స్వీయగోత్రములు లేవు. ఈ రెండు జాతులను దమ పురోహిత గోత్రప్రవరలనే చెప్పుచుండవలెను. అందువలన క్షత్రియ వైశ్యజాతులు సప్తర్షిసంతతుల వారని చెప్పవీలులేదు. ద్విజులలో బహుసంఖ్యాకులగు క్షత్రియ వైశ్యజాతులే సప్తర్షి సంతతివారుకానప్పుడు కేవల యొక్క బ్రాహ్మణ జాతీయ సప్తర్షి సంతానమనుట య పంధర్భమేయగును. కావునా ధర్మశాస్త్రజ్ఞులీ సందేహములను నిర్వర్తించవలసి యున్నది

ద్రవిడులలో నెవ్వరికిని సప్తర్షుల గోత్రములుగాని యార్షేయ ప్రవరలుగాని లేవు. ఆంధ్రబ్రాహ్మణులు, మహారాష్ట్ర బ్రాహ్మణులు మున్నగు పంచద్రవిడులును గౌడ బ్రాహ్మణ శాఖలవనుసరించియే తమ గోత్రప్రవరలను నిర్ణయించుకొనిరి ద్రావిడులలో వైశ్య వృత్తినవలంబించియున్న కోమట్ల గోత్రములు తమ వృత్తికి సంభంధించియున్న వస్తువుల నామములై యున్నది.

## కోమటుల గోత్రములు

1) మునికల గోత్రము — అగిసెచెట్టు
2) వక్కల గోత్రము — పోకచక్క
3) అమలక గోత్రము — ఉసిరిక మొదలగునవి.

క్షత్రియవృత్తి నవలంబించిన శూరజాతుల యొక్క గోత్రములు :-
1) రేచెర్ల 2) పైడిపాలు మున్నగునవి.

ఇందువలన మనము గ్రహించునదేమన ద్రావిడులలో క్షత్రియ వైశ్యజాతుల గోత్రములే పైరీతిని యున్నప్పుడు ద్రవిడ బ్రాహ్మణశాఖల గోత్రములు కూడనట్టివి యేమైయుండెవని నూహింపవలసి యున్నది.

## మాంస భక్షణము

ఆర్యులెల్లరును మత్స్య మాంసభక్షకులు. శ్రాద్ధకర్మలందు మత్స్య మాంసము లనుపయోగించి పితృదేవతలనారాధించుట శాస్త్రసమ్మతాచారమైయున్నది.

శ్లో॥ ద్వౌమాసౌమత్స్య మాంసేన
త్రీన్ మాసాన్ హరిణేవతు
ఔర భ్రేణాథ చతురః శాకునేనాథపంచవై
షణ్మాసాంఛాగ మాంసేన పార్షతీనచసప్తవై
అష్టావేణస్య మాంసేవరౌర వేణనవై వతు

(మనుస్మృతి)

చేపమాంసమునుపయోగించి పితృ తర్పణమొసంగిన యెడల 2 మాసముల వరకు పితరులు తృప్తినొందెదరు. జింకమాంసమువలన 3 మాసములు పొట్టేలు మాంసము వలన 4 మాసములు పక్షిమాంసమువలన 5 మా॥ మేక మాంసమువలన 6 మా॥ చారల జింక మాంసము వలనా 7 మా॥ కృష్ణమృగ మాంసమున 8 మా॥ దుప్పి మాంసమువలన 9 మాసములును తప్తినొందెదరు. ఈ విధముగ ననేకవిధ జంతు మాంసములనుప యోగింపదగునని స్మృతులు వక్కాణించుచున్నవి. నేటికిని పంచగౌడశాఖలు మత్స్య మాంసములను విసర్జించలేదు. వైదికమతమును స్వీకరించిన ద్రవిడ బ్రాహ్మణులుగూడా నార్యులవలె మత్స్య మాంసములను భక్షించుచుండిరి. గానీ అహింసా సిద్ధాంతమే ప్రధానముగాగల బౌద్ధమతము దక్షిణదేశమునందు విశేష ప్రచారమునకు వచ్చినవాటి నుండి ద్రావిడులు మత్స్యమాంసభుక్తిని విసర్జించుకుని యుల్లిపాయయైనను తినకుండు నంతటి కట్టుదిట్టమును నేడార్చుకొని యున్నారు.

## కొన్ని యాచారములు

బ్రాహ్మణశాఖలు దశవిదములేయైననూ వివిధ దేశకాలపాత్రముల ననుసరించి పెక్కునుపశాఖలు జనించినవి. ఒక్క యాంధ్రబ్రాహ్మణశాఖయందే పెక్కు నాడు భేదము లెటులగలవో, అత్తెరంగుననే ప్రతిశాఖయందుననే కోపశాఖలుజనించి భిన్నభిన్నాచార ములకు నిలయములైనవి. గౌడ బ్రాహ్మణులలో నముద్రయానము చేయుటయు విహాయమై కొలువుండుటయు మత్స్యమాంసమును భుజించుటయు నిషేదార్హములు

కావు. ద్రవిడ బ్రాహ్మణులలో తరవానిని త్రాగుటయు, మేనమామ మేనత్త కుమారితలను పెండ్లియాడుటయు, భార్య యుపనయనముకాని కుర్రవాని పొత్తులో నన్నము దినుటయు దప్పులుగా పరిగణింపబడవు. కాశ్మీర దేశమునందు దురుష్కుడు వంట చేసినచో బ్రాహ్మణుడు భుజించును. సింధుదేశమునందు వైశ్యుడువండినచో బ్రాహ్మణక్షత్రియులు భుజింతురు. గౌడబ్రాహ్మణులు శూద్రులు తెచ్చిన నీటినుపయోగింతురు. మహారాష్ట్రులలో రండగోళక బ్రాహ్మణులు కలరు. అనగా తల్లి విధంతువు. ఈ విధముగా భారతదేశమునందు వ్యాపించియున్న పెక్కు బ్రాహ్మణశాఖలు పరస్పర భిన్నాచారముల ననుసరించుచు వేరువేరు తెగలుగా విభజింపబడియున్నారుగాని ప్రతివారును యేదోయొక శాఖకు జెందిన బ్రాహ్మణులనియే చెప్పుకొందురు.

## బ్రాహ్మణుడు

శ్లో॥ జాతికర్మాది భిర్యస్తు సంస్కారై సంస్కృతశ్శుచిః
వేదాధ్యయన సంపన్న షట్కర్మ స్వవస్థితః
శౌచాచార స్థితస్సమ్యగ్విఘసాశీ గురుప్రియః
నిత్యవ్రతీ సత్యపరస్సవై బ్రాహ్మణ ఉచ్యతే॥

తా॥ ఏవడు జాతికర్మ మొదలైన సంస్కారములచే సంస్కరింపబడినవాడో, శుచి గలవాడో, షట్కర్మ నిరతుడో పరిశుద్ధమైన యాచారములు గలవాడో

శ్లో॥ సత్యందాన మథాద్రోహ అనృశంస్యం త్రే పాఘృణా
తపశ్చ దృశ్యతే యత్రసబ్రాహ్మణ ఇతి స్మృతిః

తా॥ సత్యము, దానము, ద్రోహము చేయుకుండుట అపకారము చేయకుండుట.

లజ్జ, దయ, తపస్సు యెవని యందు కనబడుచున్నదో వాడే బ్రాహ్మణుడని చెప్పబడుచున్నాడు.

ఇట్టి మహద్గుణములు కలవాడే బ్రాహ్మణుడని యెన్నబడుటవలన బ్రాహ్మణో స్యముఖమాసీత్ అను సూక్తము సార్ధకమయ్యెను. ఇట్టి గుణములుగల శూద్రుడైననూ బ్రాహ్మణుడే యనియు నిట్టి గుణములులేని బ్రాహ్మణుడైనను శూద్రుడేయనియు

మహాత్ములు వ్రాక్రుచ్చి యున్నారు అందువలననే పంచమ వేదమన బరగు భారతము నరడట్లు వ్రాయబడెను.

శ్లో॥ జాతో వ్యాసస్తు కైవర్త్యాశ్శ్వ పాక్యా స్మపరాశరః
బహవో న్యే పివ ప్రత్వం ప్రాతయే పూర్వమద్విజాః

నీచకుల సంభవుడైన వ్యాస పరాశరాదులు బ్రాహ్మణత్వ మొందుటకు కారణం కర్మాచరణమే. వారి గ్రజాతి, వీరధమజాతియను న్యూనాధిక్యతలెటుల సంభవించినవో పాఠకులకింతటితో బోధపడియుండును. కులతత్వము యొక్క ప్రధానరూపమిట్టిదియే ప్రాకృత స్వరూపమగు నీ ప్రపంచమంతయు బ్రహ్మ స్వరూపమేయని ఆధ్యాత్మిక దృష్టిని దిలకించుచుండు వారలే భారతదేశమందలి నిజమగు బ్రాహ్మణులు.

## చిత్రగుప్త వంశము

మనదేశమునందలి సకల జాతులువారును దయ యౌన్నత్యమును బ్రకటించు కొరకే మహా మహోన్నతమజాతికి మూలపురుషునిగం జెప్పుకొనుటయునటుల వ్రాసి కొనుటయు సర్వసాధారణ విషయమైయున్నది. అటులకాని యెడలదివ్యమూర్తి స్వరూపుడును దుర్నిరీక్ష్యమానుడును భూగోళముకంటె నెన్నిరెయోట్లు పరిమాణముగల సూర్యుడు క్షత్రియవంశమునకు మూలపురుషుడగుట యెట్లు సంభవించును! ఈ విధముగనే ప్రతి జాతివారును, అవాఙ్మానస గోచరమగునే పదార్థమునో లేకయే మహాపురుషునో తమ వంశమునకు మూలకారణముగ వెల్లడించుకొని యానందించుకొనుటకు యౌన్నత్యమును నిరూపించునట. మనమే కావ్యమును బరిశీలించినను ధ్వత్కృతి కర్తయొక్కయొ కృతి భర్తయొక్కయో వంశ కారణమును బరిశీలించితిమేని యిట్టి వాఙ్మనస గోచరులగు మూల పురుషులే గోచరింతురు. ఆ విధముననే లేఖకోపజీవనులగు కొందరు శిష్టకరణములు గూడ దమ వృత్తి కనుకూలించి యుండుటచే జిత్రగుప్తుని దమ జాతికి మూలపురుషునిగ నిర్ణయింపబూనిరి. దేవలోక నివాసియగు చిత్రగుప్తుడు సకల ప్రాణుల యొక్క పాప పుణ్యములను లిఖించు లేఖకవృత్తి గలవాడు. కావుననే చిత్రగుప్తుడు కూడ శిష్టకరణమే యయ్యెను. అంతటితో ముగిసినచో బాగుగనే యుండును! గాని మరియొక చిక్కు తటస్థించినది. లేఖవృత్తిగల (కరణిక వృత్తిగల) ప్రతిజాతివారు కూడ చిత్రగుప్తుని వంశస్తులమనియే చెప్పుకొను చున్నారు. చిత్రగుప్తుడు దేవలోక నివాసియగుటచే

ముసద్దీవృత్తిగల ప్రతి జాతివారుకూడా చిత్రగుప్తుని దమ వంశమునకు మూలపురుషునిగ వర్ణించుకొనుటకు హక్కుకలిగి యుండవచ్చును. అందులకెవ్వరడ్డు పెట్టరుగాని యొక్కొక్క దేశమునందొక్కొక్క జాతి గణకవృత్తి నవలంబించి యుండెను. ఇన్ని జాతులకునుజిత దేవలోక నివాసియగు లిపికరణమగుటయే శిష్టకరణ కులీనులలో కొందరు మాత్రమే దామును జిత్రగుప్తుని వంశస్థులమని పేర్కొనియున్నారు.

చ॥ అటదగు చిత్రగుప్తులని, జాంశముదాలిచి వాటి పాణులన్
పటువహనార్హమైతనుసు। పర్వకిరీట మణిచ్ఛ విచ్ఛటో,
ద్భటరుచివెల్గు బ్రహ్మముఖ। పద్మముసందు విలాసమొప్పన
దటనుదయించె శిష్టకరణంబులు జాతము సొంపుపెంపునన్॥
(విప్రవంశము)

గీ॥ చిత్రగుప్తవంశ। శేఖరుండు .... .... గంగ్రడేటి గురువయకవి
........ .... .... .... .... .... .... ... .... .... .... ....
గౌఢ ద్విజులలో విలసిత చిత్రగుప్తకులజుడు .... .... .... ....

ఇట్టి ప్రమాణములు మిక్కిలి యరుదుగనున్నవి గాని ఈ రీతిగగొందరు మాత్రమైనను చిత్రగుప్తవంశస్థులమని వ్రాసికొనుటకు కారణము చరిత్ర జ్ఞానమంతగా లేకపోవుటయు దాము కూడ గ్రామక్రమముగ లేఖకోపజీవనులగుటయునై యున్నది.

## శిష్టకరణ గోత్రప్రవరలు

**1)** కాస్యప గోత్రము :- ప్రవర:- కాస్యప, అవత్సార, అసిత

ప్రధానఋషి కస్యప, డబీరువారు, త్యేడవారు, లావేటి వారు, రాజుపురమువారు, కోటగండేడువారు, ఖప్పావారు పురుషోత్తమ మహంతివారు, పద్మపురము వారు, అల్లెన వారు, పట్నాయ్కని వారు, ( పార్వతీపురం తాలూకా నిడగల్లు వారు ) పరుశురాంపురం వారు, లావుడి వారు కొట్టువారు, ఉద్దవోలువారు, బుడుమూరువారు, వప్పంగి వారు, కనపాకవారు, జయతివారు, ముక్కువవారు, సాలూరు వారు, నడుకూరువారు, తుంబలి, జన్నుమహంతి

NB " మొదట పెట్టినదే ప్రధాన ఋషి

**2) ఆత్రేయ గోత్రము :-** ప్రవర :- ఆత్రేయ, అర్చనానస, శ్యావాశ్వ
ప్రధాన ఋషి: అత్రి. వాంద్రంగివారు, మునగవలసవారు
కొండవలసవారు, బగ్గాంవారు

**3) శ్రీవత్స గోత్రము :-** ప్రవర:- భార్గవ, చ్యావన, అప్నవాన, ఔర్వ, జామదగ్న్య
ప్రధాన ఋషి: భృగు. రాజమిత్రునివారు, సదాశివునివారు
తంపలాం వారు, నందిగాం వారు, జొద్దుమహంతి వారు
బోలుమహంతి వారు, పోతుమహంతి వారు, పోలాకివారు
జోగిమహంతివారు

**4) భారద్వాజగోత్రము :-** ప్రవర :- అంగీరస, బార్హస్పత్య, భరద్వాజ
ప్రధాన ఋషులు: భరద్వాజ. అంగిరస పక్కివారు, భోగిల
రు, రాయఘడవావారు, కుద్దాంవారు, మద్దారావువారు
రాజేటివారు ( వీరిని పటువర్ధనంవారు అని అంటారు )
డొంకాడవారు, సింహపురివారు, వంతరాంవారు, బెహరా
వారు, తులగాం వారు, వీరఘట్టం వారు, దీథిరావు వారు
రేగిడివారు, మణిపాత్రునివారు, నాగమణివారు, చౌదరివారు
కొట్టిసవారు, కూరాడవారు, కొట్టుగుమ్మడ వారు, శంభు
మహంతివారు, పంచాదివారు, పాత్రోరువారు, మానాపురం
వారు, గొడబ వారు, అరికతోట వారు, మంగరాజు వారు
కోడూరువారు, వాడాడవారు, బానంగివారు, మేడపిల్లివారు
బాసూరువారు, నాగూరువారు

**5) గౌతమ గోత్రము :-** ప్రవర :- గౌతమ, అంగీరస, అయాస్య
ప్రధాన ఋషి : గౌతమ. అంగీరస. కరకవల్సవారు, రొట్ట
వలసవారు, వుద్దవోలువారు, పాత్రునిమహంతివారు మామిడి
పిల్లివారు, గర్భాంవారు, కిమ్మి వారు, రొంపల్లి వారు
బంటుపల్లి వారు, సావాని

6) కౌశిక గోత్రము ;- ప్రవర:- చికిత, గావల, కొల, బవ, మనుతన్యాకుసిక గోత్రముల వారికి, వైశ్యామిత్ర, దైవరాత ఔదుల అను ఋషులుగల ప్రవర చెప్పవలెను. ప్రధానఋషి: అంగీరస ఎల్లుమహంతివారు, కాశిమహంతివారు, రాజమహంతి వారు దుర్గమహంతివారు, బలర్సాం మహంతివారు, సాలెహుండాం వారు, తోనంగివారు, కొర్లాంవారు, గారవారు, చంద్రమహంతి వారు, వెంకుమహంతివారు, అగూరువారు, బెహరావారు పొతుమహంతివారు

7) మౌద్గల్య గోత్రము :- ప్రవర :- అంగీరస, భార్మ్యశ్వ, మౌద్గల్య ముద్గల:- ప్రధాన ఋషి: అంగీరస. (కొందరు అంగీరస ఐదులు తార్క్ష్య చెప్పుదురు) శేఖరమహంతివారు, గురువు గారి పంచాదివారు, మార్కొండవారు, రేగవారు, తామర ఖండివారు

8) కౌండిన్య గోత్రము :- ప్రవర :- వాసిష్ట, మైత్రావరుణ, కౌండిన్య ప్రధావ ఋషులు: శిష్ట, మంత్రి వారు, గజగంట వారు మురహరరావువారు, అమరాంవారు, వెంకుమహంతి వారు చిక్కాలవల్సవారు, చంద్రమహంతివారు

9) ఉలూకేశ్వరగోత్రము:- ( యజ్ఞవల్క ) ప్రవర :- వైశ్యామిత్ర, దైవరాత, ఔదతత్రేశ్రేయ ప్రధాన ఋషి; విశ్వామిత్రుడు. (కొందరు ఉలూక ఋషి గోత్రము చెప్పెదరు) ఔలుక, వాలక, ఉలూక, యజ్ఞవల్క అను పేర్లు ఒకరేగాన యజ్ఞవల్క్య సరైనది. కుప్పిలివారు ప్రతాపరావువారు, వంగడవారు, బొండపల్లివారు, కొట్టక్కి వారు, తట్టికోటవారు, గలావిల్లివారు, లక్షణపురం వారు మధుమంత్రి వారు, బెలగాము వారు, గడగమ్మ వారు కుప్పన్నవారు

**10)** అంగీరస గోత్రము:- (నాగేశ్వర, నాగాంగీరస, ధరాధర, నైధృతి)

ప్రవర :- గౌతమ, అయ్యాస్య అంగిరస
ప్రధాన ఋషి: అంగిరస. నౌపడవారు, కాశిమహంతివారు రఘుమిత్రుని వారు, ఉరిటి వారు. కంఠిమహంతి వారు జగ్గుమహంతివారు, నారాయణ మహంతివారు. పొట్నూరు వారు. పెదపెంకి వారు, సంతపురిటి వారు, మక్కువ వారు అనంత పట్నాయక్కునివారు. పట్నాయక్కునివారు (కోట బొమ్మాళివారు) కల్లేపల్లి వారు, మడపాంవారు. మండకురిటి వారు. ఉదండరావు వారు. పాలకొండలో సబ్నేస్ అనగా కురపాంవారు. చినకురంగి కురుకూరుపాతంవారు, బూరవెల్లి వారు. ఉర్లాంవారు, వెంకుమహంతివారు, అయ్యనమహంతి వారు (వమ్మరవెల్లి ప్రాంతంవారు) యారబాటి వారు పంచాద్రివారు, శేఖరమంత్రివారు, పిట్టాడవారు, కృష్ణమహంతి వారు, కొత్తవలసవారు. బెహరావారు, (పాలకొండ తాలూకా వాటపాం ప్రాంతం) సుందరిగారివారు, కస్పావెదుల్లవల్స వారు, జర్జుమహంతి వారు, టెక్కలి వారు, కండవెల్లి దీప్తిమహంతి – చక్రమహంతి వారు. నాగుమహంతి వారు కనకమహంతివారు

**11)** వశిష్ట గోత్రము :- ప్రవర :- ఉపమన్యు, పరాశర, కుండినవాశిష్ఠ
ప్రధాన ఋషి: వశిష్ట. శింగుమహంతివారు

**12)** ప్రతీశ్వరగోత్రము:- ప్రవర:- మను, మాండవ్య, లోపాత, పురూరవ, పరాశర నైధృవ, ప్రతీశ్వర
ప్రధాన ఋషి: పరాశర. చక్రధరమహంతివారు

**13)** శంఖఋషిగోత్రము:- ప్రవర :- అంగిరస, యౌవనాశ్య
ప్రధాన ఋషి: అంగిరస. బాడంగివారు

**14)** శాండిల్య గోత్రము:- ప్రవర:- శాండిల, అసిత, దైవల
ప్రధాన ఋషి: కస్యప (కొందరు కాశ్యప, దైవల అసిత అని ప్రవర చెప్పెదరు) ఇప్పిలి వారు, బలివాడ వారు

ఆమిటివారు, లోచర్లవారు, కవిటుభద్రివారు, రావిపల్లివారు పాచిపెంటవారు, పాలవల్సవారు, అరికితోటవారు,నందిగాం వారు, కోరాడవారు, సాలూరువారు

**10)** హరితస గోత్రము:- ప్రవర :- అంగీరస, అంబరీష, యౌవనాశ్వ
ప్రధాన ఋషి: అంగీరస (కొందరు అంగిరసకు బదులు మాంధాత్ర, అంబరీష, యౌవనాశ్వ అని చెప్పను )
నరశిపురంవారు, దామోదర పాత్రునివారు, చినగొడబవారు

**16)** పరాశర గోత్రము :- ప్రవర :- వాసిష్ట, శాక్త్య, పరాశర్య
ప్రధాన ఋషి: వసిష్ట నీలాడివారు

**17)** శుంగఋషిగోత్రము- ప్రవర :- అంగిరస, బార్హస్పత్య, భారధ్వజ
ప్రధాన ఋషి: భారద్వజ అంగిరస శతమంతకావువారు

**13)** గరుడాచలగోత్రము: ప్రవర :- గార్గేయ, ఆత్రేయ, గరుడాచల, త్ర్యార్షేయ
దామోదరపాత్రుని ( వేదనారాయణ చరిత్ర ఆధారం )
అల్మిష, వాల్మీకి మాండువ్య గోత్రములకు సరైనఆధారం దొరకలేదు విజ్ఞులు తెలుప గోదుబిల్లిలో మాండువ్య గోత్రం ఉన్నది. మాండవ్య అయివుంటుది. ఈ గోత్రము స్కంద పురాణములో యున్నది. అల్మిష గోత్రమన్నది అలికేశ్వర్షిగోత్రం అయిఉండవచ్చును. పద్మశిరి, కాశీపతి కస్తూరి కాశీశ్వర గోత్రములకు ఆధారము లభించలేదు శృంగ భారద్వజ అను గోత్రం కనిపించలేదు. కొండ తాటివారు గోత్రం శృంగభారద్వజ అని చెప్పుటకు కారణం, శృంగగోత్రం భారద్వాజ ప్రవర ఈ రెండూ కలిపి శృంగభారద్వాజ అని చెప్పుచున్నట్లు తోచుచున్నది

## ఉపసంహారము

శిష్టకరణ సంఘము విద్యనాశ్రయించి జీవితమాయంశము నెరింగియు లభించినయంశములతోనైన చరిత్ర స్వరూపమును నిర్మించినచో భవిష్యత్సంతతులలో

నెవ్వరైననన్వేషించి సంపూర్ణ చరిత్రమును వ్రాయకపోరనుయాశ చెందియున్నాము బహుధన వ్యయమును చిరకాలపరిశోధనయు సమకూర్చి సంపూర్ణ చరిత్రమును నిర్మించుసంతటి యదృష్ట మింక నీ సంఘమునకు కలుగలేదుగాని యెన్నటికైన కలుగకపోవద నెడు పేరాస మాత్రం కలదు; ఈ చరిత్రను విమర్శించుట యందెట్టి దోషములున్నను పాఠకులు క్షమింతురని ప్రార్థించుచున్నాను. ఈ వ్యాసమును నేను వ్రాయుట క్రింద వ్రాయబడిన గ్రంథములు సహాయ మొనర్చినవి. గనుకయే తద్గ్రంథకర్తలకును ప్రకాశకులకును నా దన్యవాదములనర్పించుచు గృతజ్ఞతలను చూపుచున్నాను.

1) ఋగ్వేదము
2) మహాభారతము
3) మనుస్మృతి
4) ఆంధ్రుల చరిత్ర
5) గోత్ర ప్రవర సంగ్రహము
6) శ్రీ బాలగంగాధరతిలక్ రచించిన ఆర్యుల ఉత్తర ధృవనివాసము
7) వైశ్యపత్రికలు
8) విప్రవంశము
9) ఉత్కళ విప్రవంశము
10) దశవిధ బ్రాహ్మణశాఖా వివరము
11) చరణవ్యూహము
12) శిష్టదర్శని
13) నలచరిత్ర
14) రాజరాజనరేంద్ర పట్టాభిషేక సంచిక
15) జయంతి సంచిక
16) ఆంధ్రసర్వస్వము
17) కరణికోద్ధారణి
18) వేదనారాయణ కథాసుధారసము
19) *E India*
20) *Antequary of 1883*
21) *History of Migrations*
22) *Thurs for History* మొదలగునవి

## రచయిత స్వాభిప్రాయము

N.B.– మహారాష్ట్రులార్యులైనను వీరు దక్షిణదేశమునకు వలసవచ్చియుండుటవలననే గాక గౌడులలో పంచశాఖలవలె ద్రావిడులయందు గూడ పంచశాఖా సంఖ్య పూరాణమునకై ద్రవిడులయందు జేర్చబడిరి. గాని వీరు కేవలమార్యులు డబీరవలెగా విదేశీయుల మంత్రియని కొందరి మతము,

కర్మలు:– శిష్టకరణములు గౌడ సాంప్రదాయమును విడువక వేదోక్త ఉపనయన వివాహాది పంచసంస్కారకర్మలను వారి వారి మతానుసారము దేవపూజానుష్ఠాన్నవతములను చేయుచుందురు గాన వీరు బ్రాహ్మణులు. వీరి గోత్రము

ఋషిగోత్రములు ఉపనయనము మాకు లేదనుట శిష్టకరణాలకు తగదు అది శూద్రజాతిమాట ఉపనయనము శిష్టకరణాలు విధిగా చేయవలసి యున్నది. 8సంవత్సరంలో ఉపనయనముకానివారు వివాహమునకుముందు ఉపనయనకర్మ జరిగించి గాయత్రి మంత్రోపదేశముపొంది యజ్ఞోపవీతధారణ చేసుకొనుట శుభప్రదము వివాహకాలమందు వెండి జందెము బంగారు జందెము యజ్ఞోపవీతముతో కలిపి గాయత్రి మంత్రోపదేశము లేకుండా ధరించుట అపసవ్యం.

5 వివాహము : శిష్టకరణములు గౌడబ్రాహ్మణులగుటచే గౌడసాంప్రదాయము ప్రకారం వివాహ కర్మ శార్మంగల అని అరునొక్కదినములు గావించెడివారు ఆ ఆడంబరములు తగ్గించి అదివాహ క్రమమంతయు నేడు ఒక దినంలో పూర్తి చేయుచున్నారు.

N.B. జలుమూరు ప్రాంతమువారికి దిమిలి ప్రాంతమువారికి వివాహది. కర్మలలో కొలది మార్పులు గలవు. వివాహమునకు ముందు సంబంధ బాంధవ్యములలో ఇంటిపేరునుబట్టి కాకుండ వారి గోత్రములననుసరించి సంబంధ బాందవ్యములు జరిగించుట మంచిది. స్వగోత్రియులకు పరస్పర వివాహములు కూడదు ఏ కన్యతల్లికి సపిండరాలు తండ్రికి సమాన గోత్రము కలది కాదో ఆ కన్య వివాహమునకు తగినది. ఒక వరునకు ఇరువురి సహోదరులపిల్లలను ఈయరాదు అన్నదమ్ములకు అక్కచెల్లెండ్రను ఒకే లగ్నమున పెండ్లి చేయరాదు ఒకే లగ్నమున భిన్నోదరులు అనగా సవతితల్లి కుమారులకైనను ఇరువురు కన్యలనీయరాదు. ఒకే లగ్నమున కుమారునకు, కుమార్తెకు వివాహము చేయరాదు అన్నదమ్ములిద్దరికి ఉపనయనము చేయవచ్చునుగాని వివాహము ఒకే లగ్నమున చేయరాదు. ఒకేలగ్నములో అన్నదమ్ములకు ఒకరికి ఉపనయనం ఒకరికి వివాహము చేయరాదు ఆపత్కాలమందు మాసాంతరమున లగ్నానంతరం చేయవచ్చునని చెప్పిరి. కొందరు లగ్నమును ముప్పదివంతులుచేసి ఒక భాగములో ఒకరికి అనగా పెద్దవారికి ఇంకో భాగం చిన్నవానికి చేయవచ్చుననిరి. కవలలకు ఏకకాలమందు వివాహము, పుత్రికా వివాహానంతరము పుత్రి వివాహము చేయవచ్చుననిరి.

పుత్రి వివాహానంతరము పుత్రికా వివాహము, పుత్రోపనయనము

చేయకూడదనిరి. పుత్రికా వివాహమైన తరువాతను పుత్రునకు ఉపనయనము శుభప్రదము పుత్రి వివాహము చేయవచ్చు.

త్రిజేష్ఠలు :- జేష్ఠుడు జేష్ఠమాసం, జేష్ఠనక్షత్రములో ఉపనయనం కాని, పెండ్లికాని చేయరాదు. జేష్టుడు, జేష్ఠురాలు జేష్టమాసం (జేష్ఠ నక్షత్రం) ఈ మూడు త్రిజేష్టలు కూడదు రెండు జేష్టలు మధ్యమము ఒక జేష్ట శుభప్రదము (తొలిచూలు కన్యగాని, వరుడగాని జేష్టులు) జేష్ఠుడు ద్వితీయ గర్భజనిత కన్యను, జేష్ఠురాలు ద్వితీయ గర్భజనిత వరుని పెండ్లాడినపుడు జేష్ట మాసము శుభప్రదమని పరాశరులు చెప్పిరి.

వీరకత్తెలిద్దరు ఒకే గోత్రమునకు చెందినవారై యుండరాదు (కన్నవారి గోత్రములు ఒకటి కారాదు) భార్య యొక్క నామము వరుని తల్లిపేరు ఒకటై యుండరాదు. మేనమామ కుమార్తెను వివాహము మాడకూడదని పూర్వము వివాహము చేసుకొనెడివారు కాదు. యిప్పుడన్ని జాతులలోను మేనరికమని వివాహములు జరుపుచున్నారు. కానీ ప్రస్తుత కాలమందు తిరిగి రక్తసంబంధీకులకు చేసుకోరాదని ప్రచారమున్నది.

N.B. వివాహక్రమములో దిమిలి ప్రాంతపు శిష్టకరణంలకు, జలుమూరు, కోటబొమ్మాలి ప్రాంతపు శిష్టకరణాలకు కొన్ని బేధములున్నవి. దీనికి కారణము దిమిలి ప్రాంతము ఉత్కల ప్రాంతమునకు దూరముగుటచే ఒరియా బ్రాహ్మణులు ఆ ప్రాంతమందు లేకుండుటచే గౌడ సాంప్రదాయమునకు కొంచెం భిన్నంగా తెలుగు బ్రాహ్మణులు జరిగించెడి క్రమములో వివాహకర్మ జరిగించుచున్నారు గాన స్వల్పబేధములున్నవి. ఆ ప్రాంతములోని శిష్టకరణాలు తెనుగుభాషకు ప్రాముఖ్యత నిచ్చుటచే మాతృభాషయైన ఒరియా పూర్తిగా వాడుకలో లేకపోయినది.

గోత్రముల విషయము :- ఒకే గోత్రములో వివిధ ఇంటిపేర్లుగల వారుండుట సహజము గాని ఒకే ఇంటిపేరు గలవారు వివిధ గోత్రములలో నుండుట గమనించదగిన విషయము ఉదా:- బెహరావారు వెంకుమహంతివారు పట్నాయకునివారు నందిగాంవారు మొదలగు ఇంటి పేర్లు వివిధ గోత్రములలోనున్నవి.

బంధు సేవరజితోత్సవ సంచికలో గోత్ర ప్రవరలు గూర్చి వ్రాయలేదు. శ్రీ కుప్పిలి కృష్ణమూర్తిగారు శ్రీ డబీరు సగరకోటేశ్వరరావుగారు వ్రాసిన గోత్ర ప్రవరలలో వరుస క్రమములో బేధమున్నదిగాని విషయమంత ఒకే మాదిరిగానున్నది. ఇటీవల కొన్ని ఇంటిపేర్లు సేకరించి చేర్చడమైనది. మరికొన్ని ఇంటిపేర్లు వారి గోత్రములు తెలియనందువలన వ్రాయలేదు. ఈ గ్రంథమందు ఉదహరించిన గోత్రములు 25 బ్రాహ్మణోత్పత్తి మార్తాండములోని మరి 8 గోత్రములు మొత్తం 33 గోత్రములు ఇవికాక స్కాంధపురాణంలో కొన్ని గోత్రములున్నవి. ఇందు ఉదహరించితిని మిగిలిన గోత్రములు ఎలావచ్చినవో తగు ఆధారములు లభ్యముగానందున నుదహరించలేదు.

ఒకే గోత్రీకులంటే ఒక ఋషి సంతతివారు ( ఒక తండ్రి బిడ్డలు ) అందుచే ఒకరితో ఒకరు వివాహ సంబంధములు చేసుకొనుటకూడదు. ఒకే గోత్రీకులు ఒకరితో ఒకరు వివాహం చేసుకుంటే తప్పా? అని అక్కచెల్లెండ్రను వివాహమాడరాదా? అన్నకు చెల్లి పెండ్లిచేసుకోరాదా? తల్లిని పెండ్లాడితే పిల్లలు పుట్టరా? అంటే అది పశుధర్మం మానవ ధర్మంగాదు. అట్టిపనికి శాస్త్రమంగీకరించదు గోత్రం వేరైనపుడు ఒకే ఇంటిపేరు గలవారు వివాహం చేసికొనుటకు అభ్యంతరముండదు.

వర్ణాంతర వివాహములు గావించుకొన్నవారికి గోత్రములలో ఏమి సంబంధము లేదు అని భావించవచ్చును వర్ణాంతర వివాహంలో తండ్రి యొక్క గోత్రము వారి సంతతికి ఏర్పడు. కాబట్టి వారి సంతతి విషయంలో కూడ గోత్రములు చూచుకొనుట ఆవశ్యకమని నా అభిప్రాయము.

" వర్ణాంతర వివాహములు గావించుకున్నవారు వావివరుసలు
గమనించకుండ ప్రవర్తించరుగదా "

# నరసన్నపేట తాలూకా శిష్టకరణ సంఘం



కూర్చున్నవారు ఎడమనుండి కుడి 1) కొర్లాం నారాయణమూర్తి 2) కొర్లాం చిన సత్యనారాయణ, 3) చంద్రమహంతి భీమారావు (అధ్యక్షులు) 4) రాజమహంతి కుమారస్వామి, 5) కొర్లాం వెంకటరమణయ్య

నిల్చున్నవారు ఎడమనుండి కుడి 1) డబీరు రమేష్. 2) సదాశివుని కృష్ణ 3) డబీరు స్వయంభేశ్వరరావు. 4) కుప్పిలి శ్రీనివాసరావు 5) కొర్లాం త్రినాథరావు. 6) డి జె. దాసుబాబు [కార్యదర్శి] 7) సదాశివుని మోహనరావు 8) కస్పా అచ్యుత రావు 9] అంపలాం వసంతకుమార్. 10] చౌదరి జనార్ధనరావు



కొర్లాం చినసత్యనారాయణ - సుశీలమ్మ



డి. ఎ. జగన్నాధరావు

## కుద్దాము గ్రామంలో......





**శివాలయము పునఃప్రతిష్ట కార్యక్రమం చేపడుతున్న**

**శ్రీ డబీరు నాగభూషణరావు పట్నాయిక్**